ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

18-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 348, పేజీలు : 16 వెల : 6.50

ఆంధ్ర, రాయలసీమ వర్సిటీల విసిల నియామకం 2లో

6 లక్షల లడ్డూల తయారీ దిశగా టిటిడి 3లో

# పామేడులో హోరెత్తిన తుపాకుల మోత



పామేడు ప్రధాన రహదారిపై చెట్లు నరికి సరిహద్దును దిగ్భందం చేసిన దృశ్యం

## మూడు బేస్ క్యాంపులపై మావోయిస్టుల ముప్పేట దాటి

**చర్ల, ప్రభాతవార్త :** తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని సరిహద్దు ప్రాంతమైన పామేడు పోలీసు స్టేషన్ పరిధిలోని ధర్మారంలోని చింతవాగు పక్కన నూతనంగా నిర్మిస్తున్న బేస్ క్యాంపుకు వ్యతిరేకంగా మావోయిస్టులు మంగళవారం రాత్రి రాకెట్ లాంచర్లతో విరుచుకుపడ్డారు. చింతవాగు సమీపంలో ఉన్న బేస్ క్యాంపుపై పామేడు పోలీసు స్టేషన్‌పై (మూడు క్యాంపులపై) మావోయిస్టులు ఏకకాలంలో ముప్పేట దాడికి దిగారు. సాయంత్రం 7 గంటలకు కాల్పులకు తెగబడ్డ మావోయిస్టులు తెల్లవారుజామున ఐదు గంటల వరకు కాల్పులు జరిపారు. ఈ కాల్పులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఎటు నుండి బాంబు వస్తున్నాయో తెలియక పామేడులో పాటు ధర్మారం పరిసర ప్రాంత గ్రామాలు ప్రజలు రాత్రంగా బిక్కుబిక్కుమంటు కాలం గడిపారు.

**దాడి జరిగింది ఇలా ..**

మావోయిస్టులు బేస్‌క్యాంపులే లక్ష్యంగా చేసుకుని దాడికి దిగారు. మొదట పామేడు రహదారిపై చెట్లు నరిక రహదారికి ఆటంకం కలిగించారు. మూడు బేస్ క్యాంపులే లక్ష్యంగా చేసుకుని నాలుగు వైపులా చుట్టుముట్టి కాల్పులకు దిగారు. మావోల ముప్పేట దాడికి అప్రమత్తం అయిన భద్రతా బలగాలు విధిగా వారిపై కాల్పులు జరిపారు. రాత్రి సమయం కావడంతో మావోయిస్టులు మాటు వేసిన ప్రాంతాలను తెలుసుకునేందుకు పారా లైట్‌లను ఉపయోగించి వారిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు.

## సమతకు నిలువెత్తు రూపం
# అంబేద్కర్ మహావిగ్రహం
### సామాజిక న్యాయశిల్పం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీలు

**విజయవాడ జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి :** తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. సామాజిక సమతా సంకల్పం సభ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఈ రోజు ఉదయం 11.30గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయసాయి రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన భావజాలానినన భూజన వేసుకుని పాలన చేస్తున్న ఒకే ఒక వ్యక్తి జగన్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేసూనత చరిత్ర పుటల్లో సిఎం జగన్ తన పేరు లిఖించుకున్నార న్నారు. సిఎం జగన్ భావితరాల భవిషత్తు కోసం పనిచేస్తున్నారని మంత్రి అన్నారు.

అంబేద్కర్ విగ్రహం పెడతానని సిఎం చెప్పారని, చెప్పిన ట్లుగానే రూ.404 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని కాపాడుకుందా మని, జనవరి 19నజరిగే మహాయాజ్ఞాన్ని ≫2



బుధవారం కోచిలో పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ

# మార్పులపై కసరత్తు ముమ్మరం
### నేడో, రేపో నాలుగో జాబితా విడుదల
### ఆయా ప్రాంతాల నేతలతో సిఎం జగన్ విస్తృత చర్చలు
### 25 నుంచి సిఎం రాష్ట్రవ్యాప్త పర్యటన



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ ప్రజాప్రభుత్వాన్ని స్థాపిస్తామని, లక్ష్యాలకు అనుగుణంగా సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో పార్టీ పరిస్దితి,ఆయా నియోజక వర్గాల్లో లక్ష్యాలకు అనుగుణంగా జరిగిన అభివృద్ధిపై సిఎం జగన్ కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే ఆయన 59 నియోజకవర్గాలకు సంబంధించి ఆయన మార్పులు,చేర్పులు చేసారు.ఇందుకు సంబంధించి మూడు జాబితాలు విడుదల చేసారు. జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, విడదల రజని, వేణుగోపాల్ కృష్ణలకు ఆయనస్థానచలనం చేసారు. మంత్రి అమర్నాధ్‌ను అనకాపల్లి నుంచి తప్పిస్తున్నారు. ఆయనకు మరో బెర్తు నిర్ణయించినట్లు సమాచారం.విజయవాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి టిడిపి నుంచి వచ్చిన కేశినేని నాని అభ్యర్థిగా ప్రకటించారు. ఇక ఇంతకు ముందు విడుదల చేసిన జాబితాల్లో మంత్రి జయరామ్‌ను కర్నూలు పార్లమెంటుకు పంపారు. ఈ క్రమంలో కాపు రామచంద్రారెడ్డి,కొలుసుపార్ధసారధి,ఆళ్ళరామకృష్ణారెడ్డి ఎపిలో సార్వత్రిక ఎన్నికలకు అధికార వైకాంగ్రెస్ పార్టీ సర్వసన్నద్ధమగుతుంది.ఇప్పటికే ఆయా స్థానాల్లో అభ్యర్థులకు ఆ పార్టీ ఖరారు చేసింది. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పలువురు సీట్టింగ్‌లకు స్థాన చలనం చేసింది. పలువురు కొత్తవారికి అవకాశం కల్పించింది. పాతవారిని పక్కన బెట్టింది. సీట్ల ≫2

## సిఎం జగన్‌తో బాలినేని భేటీ
### చర్చల అనంతరం మనసు మారిన మాజీ మంత్రి 2లో

## నకిలీ ఓటర్లు, కార్డులపై చర్యలకు ఇసి ఆదేశం 2లో

## బడులకు మరో మూడు రోజులు సంక్రాంతి సెలవులు పొడిగింపు 2లో

పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ, వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తూ..

"నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు
వడ్డీ రీయింబర్స్‌మెంట్
జగనన్న కడుతున్నవి ఇళ్లు కాదు.. అవి ఊళ్లు...



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం కావాలన్న తపనతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల పైచిలుకు ఇంటి స్థలాలను ఉచితంగా అందించడమే గాకుండా ఇంటి నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ. 2.70 లక్షల మేర లబ్ధి చేకూరుస్తూ, ఆపై మరో రూ.లక్షకు పైగానే ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు చేస్తూ... యూనిట్ కు రూ.1.80 లక్షలు చొప్పున లబ్ధిదారులకు అందివ్వడమేకాక, ఉచిత ఇసుక ఇవ్వటం ద్వారా రూ. 15వేలు, సిమెంట్, స్టీలు, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించటంతో ఇంకో రూ. 40వేల మేర లబ్ధి.. మరోవైపు పావలా వడ్డీకే రూ. 35వేల చొప్పున బ్యాంకు రుణం కూడా అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

1. రికార్డు స్థాయిలో ఇళ్ల స్థలాల పంపిణీ, ఇళ్ల మంజూరు.. రాష్ట్రవ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకు పంపిణీ..
2. ఒక్కో ఇంటి స్థలం మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 2.5 లక్షల నుండి రూ. 15 లక్షలు పలుకుతున్న పరిస్థితి ..
3. 22 లక్షల ఇళ్ల నిర్మాణం.. ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిన జగనన్న ప్రభుత్వం.. శరవేగంగా మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.
4. ఇళ్ల పట్టాలు, ఇళ్ల ద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు కనీసం రూ. 5 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు లబ్ధి.. రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల సంపద..





బ్యాంకులు 9 నుండి 11 శాతం వడ్డీతో రుణాలు అందిస్తున్న నేపథ్యంలో అక్కచెల్లెమ్మలపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని తానే భరిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ఇందులో భాగంగా 12.77 లక్షల మందికి రూ. 4,500.19 కోట్ల బ్యాంకు రుణం అందించి అందులో ఈ దఫా అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ క్రింద రూ. 46.90 కోట్లను నేడు బటన్ నొక్కి జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి.. ఇలా సంవత్సరంలో రెండు పర్యాయాలు అందించనున్న జగనన్న ప్రభుత్వం..

లబ్ధిదారులకు ఇప్పటివరకు అందించిన బ్యాంక్ లోన్ మొత్తం రూ. 4,500.19 కోట్లు.. ఈ దఫా వడ్డీ రీయింబర్స్‌మెంట్ కు అర్హులైన లబ్ధిదారుల సంఖ్య 4,07,323, ఈ దఫా అందిస్తున్న వడ్డీ రాయితీ రూ. 46.90 కోట్లు..

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " నవరత్నాలు పేదలందరికి ఇళ్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ " ను 18 జనవరి, 2024 న ఉదయం 10 గంటలకు క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ ఛానెళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



సామాజిక న్యాయశిల్పం పోస్టరు ఆవిష్కరిస్తున్న మంత్రి మెరుగు నాగార్జున, ఎంపీలు విజయసాయి తదితరులు

# అంబేద్కర్ మహావిగ్రహం

>> విజయవంతం చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు అంబేద్కర్ నిలువెత్తు రూపం అని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమసమాజాన్ని నిర్మించిందని, సిఎం జగన్ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్నారన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని రూపొందించారని అన్నారు. భావి తరాలకు అందించేలా నిర్మాణం చేశారని, బడుగు, బలహీన వర్గాలను ఇతర వర్గాల స్థాయికి తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని విజయసాయి పేర్కొన్నారు. సమతా న్యాయ శిల్పాన్ని 19న ఆవిష్కరిస్తున్నామని. ఆయన విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ లక్ష్యాన్ని సాకారం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మదిలోంచి వచ్చిన ఆలోచనలకు ప్రతి రూపంగా అంబేద్కర్ స్మృతివనం రూపుదిద్దుకుందని, బెజవాడ నడిబొడ్డున ఉన్న విశాలమైన స్వరాజ్య మైదానంలో 85 అడుగుల ఎత్తైన పెడస్టల్ పైన 125 అడుగుల అంబేద్కర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఠీవిగా నిలబడిందని చెప్పారు. అంబేద్కర్‌ని కొందరు నేతలు ఓట్ల కోసం వాడుకుంటే జగన్ మాత్రం ఆయన ఆశయాలను నెరవేరుస్తున్నారని ఎంపీ నందిగం సురేషన అన్నారు. ప్రపంచంలోనే ఇది అతి పెద్ద విగ్రహమని తెలిపారు. సీఎం జగన్‌కి మా జాతులన్ని రుణపడి ఉంటాయని చెప్పారు. సిఎం జగన్ అందరికంటే గొప్ప అంబేద్కర్ వాదని ఎస్సీ విభాగం అధ్యక్షుడు, జూపూడి ప్రభాకర్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరపురాని ఘట్టమని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరం కలిసి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్వరాజ్ మైదానాన్ని గత పాలకులు ఇష్టారాజ్యంగా వాడుకున్నారని మంత్రి ఆదిమూపు సురేష్ మండిపడ్డారు. ప్రైవేటు వారికి ఇచ్చి మాల్ కట్టాలని చూశారని గుర్తుచేశారు. కానీ, సిఎం జగన్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడస్థాపించారని, అంబేద్కర్ భావజాలాన్ని జగన్ ముందుకుతీసుకెళ్తున్నారని చెప్పారు. దళితులకు అధిక సీట్లను కేటాయించిన ఘనత సిఎం జగన్‌దే అని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌అన్నారు.

## నేడు మేనల్లుడి పెళ్లి నిశ్చితార్థానికి హైదరాబాద్‌కు సిఎం జగన్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ నేడు సాయంత్రం విజయవాడ నుంచి బయలుదేరి హైదారాబాద్ వెళ్తున్నారు.తన మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్థానికి ఆయన హాజరవుతారు.ఈ కార్యక్రమానికి ఆయన చెల్లెలు పిసిసి అధ్యక్షురాలు షర్మిల వచ్చి స్వయంగా తాడేపల్లిలో ఉన్న సిఎం జగన్ ఇంటికి వచ్చి ఆహ్వానించి వెళ్లారు. ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద కుమారుని పెళ్లి కార్డు ఉంచిన అనంతరం ఆమె కుమారుని తొలిపెళ్లి కార్డును అన్నకే ఇచ్చారు. ఈ క్రమంలో సిఎం జగన్ గురువారం సాయంత్రం 6.15గంటలకు తాడేపల్లి నుంచి బయలు దేరి ప్రత్యేక విమానంలో హైదారాబాద్ చేరుకుంటారు. అక్కడి గోల్కొండ రిసార్ట్స్ మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితర్థానికి హాజరవుతారు.

# మార్పులపై కసరత్తు ముమ్మరం

>>మార్పులు, చేర్పులు విషయంలో సిఎం జగన్ చాలా స్పష్టతతో ఉన్నారు.

నేడో,రేపో నియోజక వర్గాల సమన్వయకర్తల నాలుగవ జాబితాను విడుదల చేసేందుకు సిఎం జగన్ సిద్ధమవు తుంద న్నారు.సంక్రాంతి పండుగ కారణంగా గత నాలుగు రోజుల పాటు అభ్యర్థుల మార్పులు, చేర్పుల కసరత్తు నిలిచిపోయింది. తాజాగా బుధ వారం నుంచి మళ్లీ ఆయా నియోజకవర్గాల స్థితి గతులపై సిఎం జగన్ చర్చలు ప్రారంభించారు.పార్టీ అందరికి ప్రయోజనం కల్పించింది, మన పార్టీ ప్రజల మధ్య పుట్టింది.

వారి ఆలోచనలకు, అవస రాలకు గౌరవం ఇస్తూ మనం వారికి సంక్షేమం అందించా మన్నారు. వీటిని గురించి మరింత అవ గాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులను గడప, గడపకు తదితర కార్యక్రమాలనదుమ ప్రజల్లో వెళ్లామన్నాం, ఇవి ముఖ్యమని స్పష్టం చేసాం.ఈ కార్యక్రమాలను నిర్వహించని వారికి వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వమని తెల్చి చెప్పామన్నారు.

మనం ప్రజలతో ఉండాలను కుంటున్నాం, అలా ఉండలే నప్పుడు టిక్కెట్టు ఎందుకు అని ఈ సందర్భంగా ఆయన పలువురు నాయకులను ప్రశ్నించినట్లు సమాచారం.

నేను నాకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటున్నానను కోవద్దు, అందరిని అభిప్రాయాలు, ముఖ్యంగా ప్రజల నుంచివచ్చిన నివేది కలను అధ్యయనం చేస్తున్నా నన్నారు.

పార్టీ లక్ష్యాలకు,ఆశయాలకు అనుగుణంగా నడుచుకోలేని వారు, ప్రలోభాలకు గురయ్యే వారే బయటకు పోతామంటున్నారు. పోనివ్వండి, మనం మంచి చెద్దామనుకున్న వారు నమ్మకం లేక బయటకు పోయారు.వారి స్థితిని గుర్తు తెచ్చుకోవాలి. సీటు లతో పాటు మంత్రివర్గంలో బెర్తులు నిర్ణయించమని అడుగుతున్నారు.వాళ్లకి వాళ్లమీద నమ్మకం,మనం ప్రజలను నమ్ముకున్నాం, ప్రజలను నేను నమ్ము తున్నాను.

నేను మంచిచేసానను కుంటేనే ఓటు వేయమంటు న్నారు. ఎన్నికలకు క్యాడర్ సన్నద్ధం చేయడానికి ప్రాంతాల వారి పర్యటనకు సిఎం జగన్ సిద్ధమవుతున్నారు.175కు 175కు సీట్లును వైనాట్ 175 అనే నినాదంతో సొంత చేసుకోవాలనే నిర్ణయంతో ఆయన అభ్యర్థులను ఎంపిక చేస్తు న్నారు. అలకలు, బెదిరింపులకు ఆయన స్పందించడం లేదు.

ఈ నేపథ్యంలో సిఎం జగన్ స్వయంగా రాష్ట్ర పర్యటనకు దిగుతున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో క్యాడరును సమాయత్తం చేసేం దుకు ఆయన పర్యటన లక్ష్యంగా నిర్దేశించు కున్నారు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి సిఎం జగన్ పర్యటన ప్రారంభమవుతుంది.

ఈ నెల 25వ తేది నుంచి రీజినల్ క్యాడర్ సమావేశాలు మొదలవు తాయి. తొలి సమావేశానికి విశాఖ భీమిలి వేదిక కానుంది.

పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా ఈ బేటీ జరుగుతుంది.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడరుకు ఈ బేటీలో సిఎం జగన్ దిశానిర్దేశం చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో, నాలుగు నుంచి ఆరు జిల్లాలకు కలిపి ఒకే కేడర్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆంధ్ర, రాయలసీమ వర్సిటీల విసిల నియామకం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం,రాయలసీమ యూనివర్సిటీలకు వైఎస్ చాన్సలర్లను రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమించారు. ప్రస్తుతం వీసీగా ఉన్న పీవీజీడీ ప్రసాదరెడ్డిని ఉపసంచాలకునిగా కొనసాగింపచేస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపసంచాలకునిగా డాక్టర్ సుదీర్ ప్రేమ్‌కుమార్‌ను నియమించారు. ఈయన జెఎన్‌టీయూ హైదారాబాద్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్నారు.ఏపీ విశ్వవిద్యాలయాల చట్టం 1991 కింద గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాయలసీమ విశ్వవిద్యాలయ విసిగా నియమమించారు.ఈ ఇద్దరు విసిలు నియామకపు తేదీ నుంచి మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ పేరట జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసారు.



19న విజయవాడలో ప్రారంభించబోతున్న అంబేద్కర్ విగ్రహం

# దేశానికే తలమానికం అంబేద్కర్ మహావిగ్రహం

## రేపు ఆవిష్కరణ సందర్భంగా సిఎం జగన్ సందేశం

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో దేశానికే తలమానికం కానున్నదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.ఇక్కడ నిర్మాణం చేసిన అంబేద్కర్ మహాశయుని అత్యంత ఎత్తయిన విగ్రహం ఓ చారిత్రక చిహ్నం అన్నారు.వర్గరహిత సామాజిక వ్యవస్థను ఆకాంక్షించిన బాబాసాహెబ్ స్మృతివనం,సుసంపనమైన భారతీయ సంస్కృతికి అద్దంపట్టే అనేక చారిత్రాత్మక నమునాలు,అత్యంత విలువైన వైజ్ఞానికి జ్ఞానసంపదను అందించే పుస్తకాలయాలు, సమావేశ ప్రాంగణాలతో ఉంటుందన్నారు. విజయవాడలో ఈ నెల 19 అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభమవుతున్నాయి.ఈ సందర్భంగా సామాజిక మాధ్యమాలు, సిఎంఒ కార్యాలయం నుంచి విడుదల చేసిన సమాచార పత్రాల్లో ఆయన ప్రజలకు సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ విజయవాడలో మనం ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ మహా శిల్పం మన రాష్ట్రానికే కాదు, దేశనికే తలమానికం ఇది,స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఇది సామాజిక న్యాయ మహాశిల్పం. ఈ నెల 19న చారిత్రక, స్వరాజ్యమైదానంలో ఆవిష్కరించబోతున్న ఈ విగ్రహం, దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం. ఇది 81 అడుగుల వేదిక మీద, ఏర్పాటు చేసిన 125 అడుగుల మహాశిల్పం అంటే 206 అడుగుల ఎత్తైన విగ్రహం. ఆ మహానుభావుడి ఆకాశమంతటి వ్యక్తిత్వం, ఈ దేశ సామాజిక ఆర్థిక రాజకీయ, మహిళా చారిత్రల్ని మార్చేలా, దాదాపు 100 ఏళ్ల క్రితమే ఆయన వ్యక్తం చేసిన భావాలు కలకాలం మన దేశాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటాయి. బాధ్యతతో, ఆయన భావాల మీద అచంచల విశ్వాసంతో వాటిని మన నవరత్నాల్లో అనుసరిస్తున్న ప్రభుత్వంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా, 19వ తేదీన అందరూ స్వచ్ఛందంగా తరలి రావాలని కోరుతున్నాను. ఆయన అణగారిన వర్గాలకు చదువులు, దగ్గరగా తీసుకు వెళ్లిన మహనీయుడు. ఆయన అంటరానితనం మీద, ఆధిపత్య భావజాలం మీద తిరుగుబాటు చేసిన మహానుభావుడు. ఆయన, సమ సమాజ భావాలకు నిలువెత్తు రూపం. ఆయన రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ హక్కుల ద్వారా నిరంతరం మనల్ని కాపాడే ఓ మహాశక్తి. ప్రతి వాడలో ఉన్న ఆయన విగ్రహం అణగారిన వర్గాలకు నిరంతరం ధైర్యాన్ని అండని ప్రసాదించే ఓ మహా స్ఫూర్తి. దళితులతోపాటు కులాలు, మతాలకు అతీతంగా, పేదలందరి జీవితాల్లో ఈ 77 సంవత్సరాల్లో వచ్చిన అనేక మార్పులకు మూలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావాలు. కాబట్టే ఆయన్ను ఇంతగా గౌరవించుకుంటున్నాం. ఇప్పుడు మన విజయవాడలో ఆవిష్కరిస్తున్న ఈ మహా శిల్పం మన రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోవటం మాత్రమే కాకుండా, చరిత్రను తిరగరాసేలా, మరెందరికో వందల సంవత్సరాల పాటు స్ఫూర్తి ఇస్తుంది. ఇది మన సమాజ గతిని, సమతా భావాల వైపు మరల్చటానికి సంఘ సంస్కరణకు పెత్తందరీ భావాల మీద తిరుగుబాటుకు, రాజ్యాధికారంలో పేదల స్థానాన్ని సుస్థిరం చేసేందుకు, నిరంతరం స్ఫూర్తి ఇస్తుందని విశ్వసిస్తున్నాను. జైహింద్ అంటూ సిఎం తన సందేశంలో వ్యాఖ్యానించారు.

# సైబర్‌నెట్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపకుండానే వాయిదా వేసిన సుప్రీం

**విజయవాడ, జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీం కోర్టులో చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో బుధవారం విచారణ జరుకుండానే వాయిదా పడింది. ఈ కేసు తదుపరి విచారణ తేదిని తరువాత ప్రకటిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది.ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్ ఏపీ హైకోర్టు కొట్టివేసింది.దాంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఫైబర్‌నెట్ కేసులోని అంశాలు 17-ఏ సెక్షన్‌తో ముడిపడి ఉన్నందున ధర్మాసనం గతంలో ఈ కేసును వాయిదా వేసింది. అప్పటి వరకు చంద్రబాబుపై తదుపరి చర్యలు తీసుకోవద్దంటూ మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ అనుమతిలేకుండా తనను అరెస్ట్ చేయడం సరికాదని,తన కేసులో 17-ఏ సెక్షన్‌ను పరిగణన లోకి తీసుకుని కేసును క్వాష్ చేయాలని సుప్రీం కోర్టును అభ్యర్థించారు.స్కిల్ స్కామ్ కేసులోను ఆయన ఈ అభ్యర్దన చేసారు.ఈ రెండు రోజులను జతకలిపి సుప్రీం ద్విసభ్య ధర్మాసనం మంగళవారం తీర్పువెల్లడించింది.ఈ తీర్పులో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన న్యాయమూర్తులు సీజె నేతృత్వంలోని విస్తృత ధర్మాసనానికి కేసు బదిలీ చేసారు.ఈ క్రమంలో తీర్పును అనుసరించి సుప్రీం కోర్టు ధర్మాసనం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై స్పందిస్తుందని న్యాయనిపుణులు అభిప్రాయపడ్డారు. ఈరోజు ఫైబర్‌నెట్ కేసులో న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధబోస్,జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం విచారణ చేపట్టాల్సి ఉంది.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనం వద్ద ఈ కేసును ప్రస్తావించారు. అయితే నేడు ఈ కేసు విచారణకు బెంచ్ కూర్చోవడం లేదని తెలిపారు. విచారణ మరోతెదీననిర్వహిస్తామని స్పష్టం చేసారు.

## నకిలీ ఓటర్లు, కార్డులపై చర్యలకు ఇసి ఆదేశం

**కడప బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో నకిలీ ఓటర్లు, కార్డులపై చర్యలు చేపట్టాలని ఇసి ఆదేశించింది. అప్పటి తిరుపతి ఆర్‌ఓ, ఇప్పటి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాపై విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 18-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి రా.8.45, అశ్వని రా.2.57
వ.రా.11.03-12.37
దు.ఉ.10.33-11.18, 2) మ.3.02-3.47
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకుంటారు. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంది

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. చికాకులు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** జీవితభాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు

**కర్కాటకం:** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు వెనకడుగు వేస్తాయి. చేబదుళ్ళు సమయానికి అందవు.

**సింహం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వాహన యోగం.

**కన్య:** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. శుభవార్తల వింటారు.

**తుల:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతాన విద్యాపకాశాలు పొందుతారు.

**మీనం:** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బడులకు మరో మూడు రోజులు సంక్రాంతి సెలవులు పొడిగింపు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థులకు ప్రభుత్వం ఉత్సాహన్నిచ్చే కబురు చెప్పింది.అప్పుడే సెలవులయి పోతున్నాయా ! అనుకుంటున్న పిల్లలకు సంక్రాంతి సెలవులను మూడు రోజులు పొడించి,హుషారు కలిగించింది. ఏపీలో సంక్రాంతి సెలవులు నిజానికి ఈ నెల 18న అంటే గురువారంతో ముగుస్తాయి. ప్రభుత్వం ఈ సెలవులను మూడు రోజులు పొడిగించింది. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. పాఠశాలలు జనవరి 22న అంటే వచ్చే సోమవారం తిరిగి తెరుచుకుంటాయి. నిజానికి ఈ ఏడాది సంక్రాంతి సెలవులు తక్కువగా ఇచ్చారనే విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.

ఈ మూడు రోజులు పాఠశాలలు నిర్వహించే విద్యా సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని విద్యాశాఖ హెచ్చరించింది.10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వాహణకు అనుమతి లేదని విద్యాశాఖ స్పష్టం చేసింది.కళాశాలలకు ఈ సెలవులు వర్తిస్తాయి.

# సిఎం జగన్‌తో బాలినేని భేటీ

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి బుధవారం సిఎం జగన్ పిలుపు అందుకున్నారు. ఆయనతో సిఎం జగన్ సుదీర్ఘ సమయం చర్చించారు.పలు విషయాలు తెలుసుకున్నారు.బాలినేని చెప్పిన పలు అంశాలపై ఆయన సానుకూలరీతిలో స్పందించారు. ఒక దశలో సిఎం జగన్ దగ్గర కొన్ని అంశాలపై అసహనం వ్యక్తం చేస్తే,పార్టీ వ్యవహారం,తిరిగి ప్రభుత్వం అధికారంలోకి రావడం అనే విషయంలో మీకు బాధ్యత లేదా? అని ప్రశ్నించినట్లు సమాచారం. మీలో మీరు ఎందుకు బేదాభిప్రాయాలు పెట్టుకుంటారో నాకు తెలియదు. మీరు చెప్పింది జరగాలంటారు. మీరు నన్ను గౌరవిస్తున్నారా? పంతాలు, పట్టింపులతో నన్ను ఇబ్బంది పెడుతున్నారా? అని సిఎం జగన్ బాలినేని శ్రీనివాస్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం. నా అభిప్రాయం చెప్పాను. కొన్ని విషయాల్లో అసంతృప్తికి వచ్చాను. మీకుగాని పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని బాలినేని సిఎం జగన్‌తో వ్యాఖ్యానించారంటున్నారు. ఆ తరువాత పరిణామాల్లో వ్యవహారం ఒక కొలిక్కి వచ్చినట్లు కీలకసమాచారం. గిద్దలూరు,దర్శి, కొండెపి అసెంబ్లీ ఇన్‌చార్జీల నియామకంలో తన మాట వినలేదనే అంశాన్ని ఆయన నేరుగా సిఎం జగన్‌కు తెలిపారు.కొండెపిలో దాను లేదా కొత్తగా పార్టీలో సీటు ఆశిస్తున్న స్థానికడైన హైదారాబాద్‌కు వాణిజ్యవేత్త అల్లు రామనర్సయ్య(రాము),ఇతర జౌత్సాహికులకు టిక్కెట్లు ఇవ్వాలనే ఆలోచనను గతంలో పార్టీ ముందు ఉంచామని బాలినేని సిఎం జగన్ తెలిపారంటున్నారు.అస్సలు కొండేపి విషయంలో ఏమీ జరిగిందనే అంశాన్ని,అనంతర పరిస్థితులను మీ దృష్టికి తెచ్చారా? లేదా అని ఆయన సిఎం జగన్‌ను అడిగినట్లు బాలినేని సన్నిహితులు చెబుతున్నారు. మాగుంట శ్రీనివాసులరెడ్డికి ఎంపీ సీటు కేటాయింపు,తన నియోజకవర్గంలో ఇళ్ల స్థలాల పంపిణీ ఇళ్ల స్థలాలు కేటాయించాలనే తాను అడుగుతున్నట్లు బాలినేని సిఎం జగన్‌కు వివరించారు.ఈ సందర్భంలో జగన్ ఇచ్చిన వివరణలో భవిష్యత్తులో ఆయన విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు వివరించారంటున్నారు.దీంతో బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మెత్తపడినట్లు సమాచారం. బాలినేనితో మాట్లాడిన తరువాత సిఎం జగన్ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారో అనే సందిగ్ధత ప్రకాశం జిల్లా క్యాడర్‌లో ఉంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 517144
2nd Prize Rs.7000/- 45935
3rd Prize Rs.3500/-
16182 17267 29390 56798 63346
69360 69443 75305 87557 94798
4th Prize Rs.200/-
0436 0747 1509 3984 5822 7684 8282
8486 8530 9840
5th Prize Rs.100/-
0249 1160 1846 2755 2936 3523 4943
6285 8000 8124
6th Prize Rs.50/-
0083 1275 3323 5014 6540 7619 9326
0205 1316 3387 5023 6549 7787 9461
0303 1702 3811 5140 6599 8034 9594
0336 1778 3899 5154 6632 8073 9637
0350 1905 3999 5361 6740 8213 9658
0377 1955 4219 5824 6749 8264 9702
0457 1993 4280 5875 6751 8274 9771
0461 2078 4304 5885 6847 8322 9845
0499 2556 4398 5937 6876 8393 9921
0504 2586 4410 5986 7107 8406 9987
0782 2814 4460 6063 7114 8567
0800 2857 4482 6114 7177 8723
0808 3023 4532 6226 7204 8800
1099 3088 4610 6402 7266 9029
1192 3285 4852 6453 7579 9220

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 955871
2nd Prize Rs.7000/- 69974
3rd Prize Rs.3500/-
18367 32866 33939 35170 42803
55517 62150 63362 70868 85599
4th Prize Rs.200/-
0161 2471 5422 5648 5839 7357 7825
9276 9298 9854
5th Prize Rs.100/-
0412 1211 3643 4791 5762 6163 6193
6955 8187 8485
6th Prize Rs.50/-
0087 1162 2746 4851 6538 7610 9307
0159 1189 2860 5315 6562 7628 9418
0258 1382 3344 5382 6629 7671 9424
0288 1469 3413 5470 6655 7761 9540
0303 1656 3625 5616 6724 7941 9605
0368 1855 3729 5636 6924 7965 9624
0370 1909 3937 5649 7040 7974 9841
0371 1959 4304 5783 7181 8007 9918
0606 2002 4376 5820 7323 8044 9944
0646 2094 4459 5890 7350 8063 9955
0659 2228 4483 5939 7394 8074
0738 2231 4485 6372 7567 8269
0747 2313 4664 6373 7573 8400
0867 2345 4685 6387 7586 8669
0904 2535 4752 6436 7588 9146

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 493783
2nd Prize Rs.7000/- 22914
3rd Prize Rs.3500/-
12028 13552 14541 23596 31668
36856 38184 46687 65144 81951
4th Prize Rs.200/-
2256 5719 6959 7417 7616 7823 8519
8986 9557 9817
5th Prize Rs.100/-
0556 0768 1602 4776 6714 7144 7314
8131 9709 9715
6th Prize Rs.50/-
0046 1471 2819 4748 6231 7226 8774
0101 1493 2825 4813 6251 7322 9333
0259 1592 2868 4886 6339 7515 9392
0485 1655 2923 4905 6344 7518 9511
0498 1797 3239 4950 6389 7926 9580
0508 1825 3259 5108 6495 8022 9640
0653 1904 3609 5142 6515 8082 9673
0688 2025 3681 5271 6529 8127 9790
0723 2026 3770 5362 6534 8235 9955
0728 2130 3812 5418 6611 8304 9989
0741 2207 3847 5459 6705 8418
1083 2242 3934 5562 6737 8621
1271 2410 4146 5770 7039 8678
1310 2542 4213 6066 7177 8688
1372 2751 4592 6125 7190 8690

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 729908
2nd Prize Rs.7000/- 71937
3rd Prize Rs.3500/-
00192 02474 13335 17546 37676
50966 69644 87149 89668 93253
4th Prize Rs.200/-
0088 1031 1686 2000 4086 4863 6466
7617 8514 9063
5th Prize Rs.100/-
0746 1941 5548 6177 6723 6980 7370
7844 9759 9937
6th Prize Rs.50/-
0023 1350 2789 4437 6010 7189 8758
0063 1460 2792 4465 6011 7199 8922
0241 1477 2796 4702 6036 7322 9007
0342 1587 3011 4790 6133 7359 9175
0363 1651 3115 4846 6183 7612 9238
0371 1704 3381 4854 6261 7656 9285
0453 1779 3407 4925 6285 7713 9290
0608 1892 3535 5135 6288 7897 9414
1100 2066 3574 5256 6374 7980 9894
1105 2129 3798 5351 6468 8059 9901
1170 2248 3933 5479 6484 8110
1183 2384 3991 5757 6659 8192
1194 2446 4093 5903 6713 8423
1303 2633 4193 5950 6806 8728
1334 2747 4348 5966 6884 8738

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 213587
2nd Prize Rs.7000/- 36257
3rd Prize Rs.3500/-
22935 41482 46903 47991 55424
58058 61187 89167 93252 99388
4th Prize Rs.200/-
0575 1445 1531 2678 3577 4078 4659
7027 7331 7706
5th Prize Rs.100/-
1200 1948 2140 5303 6457 7026 7350
8488 8596 8999
6th Prize Rs.50/-
0010 1410 3249 4740 5996 7582 8812
0018 1428 3251 4749 6249 7869 9286
0116 1536 3481 4978 6551 8116 9392
0481 1545 3560 5096 6818 8131 9419
0505 1866 3692 5150 6821 8211 9511
0690 2380 3890 5170 6859 8231 9592
0692 2398 3975 5259 6994 8325 9638
0724 2457 4057 5281 6996 8356 9689
0728 2520 4100 5351 7061 8536 9696
0820 2620 4121 5356 7361 8639 9883
0861 2701 4133 5383 7405 8647
1164 2836 4299 5388 7450 8662
1195 2929 4429 5696 7543 8663
1212 2973 4688 5777 7558 8747
1292 3208 4727 5908 7576 8800

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 681852
2nd Prize Rs.7000/- 79134
3rd Prize Rs.3500/-
02055 04870 07197 10163 12985
42750 42948 49503 84393 94846
4th Prize Rs.200/-
0020 1843 3187 4423 4671 5705 6215
7699 8492 9010
5th Prize Rs.100/-
0326 3233 5641 6501 6578 6611 7415
7729 8170 8413
6th Prize Rs.50/-
0196 2007 2989 4347 5904 7612 9005
0238 2017 3048 4505 5975 7724 9220
0405 2060 3061 4615 6010 7812 9453
0443 2248 3078 4843 6227 7975 9462
0667 2257 3082 5027 6441 8211 9647
0747 2353 3084 5203 6493 8286 9724
0799 2428 3481 5205 6653 8333 9824
0918 2610 3571 5337 6669 8352 9851
1060 2646 3590 5493 6715 8562 9861
1256 2704 3610 5494 6837 8591 9882
1277 2758 3716 5595 7149 8645
1607 2783 3734 5656 7187 8647
1719 2892 3746 5689 7361 8723
1831 2958 3853 5753 7524 8850
1871 2984 3854 5802 7597 8917

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 875725
2nd Prize Rs.7000/- 29531
3rd Prize Rs.3500/-
02918 32728 35900 41135 48798
64743 78502 87884 99126 99941
4th Prize Rs.200/-
2137 4150 4324 5285 5440 6595 8014
8090 9091 9883
5th Prize Rs.100/-
0936 1895 2287 2681 2831 5633 5876
7158 7575 9301
6th Prize Rs.50/-
0004 0996 2575 4368 5710 7076 8765
0050 1126 2649 4377 5778 7116 8816
0106 1336 2763 4404 5972 7161 8880
0126 1402 3010 4446 5989 7316 9133
0247 1425 3058 4487 6147 7462 9298
0337 1540 3125 4639 6287 7637 9330
0338 1602 3364 4763 6303 7745 9428
0428 1697 3450 4934 6325 7979 9760
0459 1809 3692 4965 6424 8002 9765
0473 1865 3796 5096 6457 8011 9842
0612 2072 3995 5302 6458 8164
0765 2259 4139 5494 6558 8619
0776 2319 4219 5512 6644 8628
0975 2436 4350 5513 6942 8719
0977 2547 4361 5683 6960 8755

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 321439
2nd Prize Rs.7000/- 80053
3rd Prize Rs.3500/-
21351 23583 27001 30961 35125
41062 48179 60043 62924 88885
4th Prize Rs.200/-
1853 2114 2136 4590 5104 5748 8097
8247 9953 9979
5th Prize Rs.100/-
2030 2755 3405 3462 3557 3590 5805
5893 6126 8543
6th Prize Rs.50/-
0233 1818 3057 4705 6364 7909 8913
0380 1955 3074 4747 6453 7918 8937
0460 2004 3090 4770 6460 7964 9006
0490 2154 3149 4815 6477 7977 9057
0620 2175 3413 4973 6914 8040 9089
0693 2269 3576 5076 6925 8093 9327
0703 2356 3708 5239 6976 8338 9338
0834 2379 3917 5295 6998 8372 9466
0963 2489 3994 5297 7272 8375 9856
1009 2559 4028 5387 7364 8415 9937
1069 2595 4194 5415 7432 8441
1174 2638 4234 5683 7442 8492
1310 2957 4428 5725 7518 8550
1482 2968 4485 5798 7651 8588
1780 2970 4540 5898 7803 8800

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 125336
2nd Prize Rs.7000/- 64318
3rd Prize Rs.3500/-
00931 01445 09069 15394 34638
35895 37822 44736 54139 88390
4th Prize Rs.200/-
3166 3765 3919 4352 5839 5855 6149
6584 8819 9940
5th Prize Rs.100/-
0315 0973 1384 1415 2669 3471 3524
5681 5764 8363
6th Prize Rs.50/-
0152 1894 3318 4658 6420 7366 9451
0318 1915 3613 4898 6446 7638 9543
0518 1965 3634 4989 6541 7667 9547
0631 1984 3636 5013 6578 7758 9616
0679 2001 3646 5093 6581 7851 9685
0690 2301 3759 5114 6646 8580 9699
0742 2351 4251 5175 6851 8602 9742
0801 2462 4323 5268 6856 8662 9792
1044 2563 4421 5293 6905 8696 9918
1204 2618 4459 5733 6920 8786 9954
1401 2635 4502 5816 6968 8829
1561 2774 4532 5911 7001 8932
1819 2847 4593 6080 7044 9137
1884 2976 4606 6092 7155 9277
1887 3087 4630 6236 7204 9331

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 145736
2nd Prize Rs.7000/- 62441
3rd Prize Rs.3500/-
01064 08517 14104 32410 45699
65789 67954 82360 97096 98106
4th Prize Rs.200/-
0787 1315 3585 4428 6524 8072 8188
8405 8751 9172
5th Prize Rs.100/-
0808 3550 3999 5425 5602 5610 5724
6790 8939 9762
6th Prize Rs.50/-
0026 1367 2627 4006 5620 7106 9195
0067 1368 2685 4009 5711 7302 9263
0182 1372 2765 4033 5898 7427 9323
0255 1591 2862 4317 5952 7559 9348
0412 1593 2909 4407 6029 7643 9367
0494 1720 2984 4429 6193 7694 9576
0611 1887 3043 4678 6204 7708 9777
0676 1901 3145 4772 6274 7809 9882
0682 1985 3461 5034 6323 8282 9919
0806 1988 3536 5086 6376 8397 9926
0807 2056 3571 5103 6401 8533
0872 2176 3607 5248 6633 8650
0891 2249 3688 5368 6731 8798
0906 2361 3703 5459 6832 8982
1357 2590 3985 5546 6983 9063

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 347822
2nd Prize Rs.7000/- 58831
3rd Prize Rs.3500/-
14686 25334 36238 36638 47269
58567 69473 71475 82748 93199
4th Prize Rs.200/-
0045 0309 0603 0856 1118 1446 1733
5175 5950 8667
5th Prize Rs.100/-
0135 0666 1946 2080 6178 6461 6547
9240 9674 9909
6th Prize Rs.50/-
0005 1704 3639 5522 6687 8202 8950
0062 2139 3703 5595 6714 8277 9082
0191 2174 3745 5605 6767 8287 9121
0252 2179 3861 5688 7174 8318 9183
0522 2310 3940 5714 7224 8380 9602
0700 2490 4063 5745 7259 8412 9616
0865 2678 4069 5801 7382 8485 9690
0976 2874 4291 5825 7398 8606 9814
0993 2876 4336 5868 7759 8638 9936
1336 2967 4484 5970 7848 8689 9979
1353 3149 4557 5975 7942 8830
1365 3163 4986 6250 8069 8837
1426 3481 5124 6482 8130 8848
1496 3495 5256 6656 8193 8925
1615 3620 5267 6676 8195 8947

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 946953
2nd Prize Rs.7000/- 81185
3rd Prize Rs.3500/-
13752 24726 35320 46680 57359
68367 79543 81462 92110 92385
4th Prize Rs.200/-
0688 3344 4727 5177 6541 6717 7146
7775 8151 9308
5th Prize Rs.100/-
0886 1463 3232 4170 5057 6714 6978
9184 9515 9722
6th Prize Rs.50/-
0117 2595 4121 5361 6167 7571 9186
0314 2663 4186 5372 6240 7651 9189
0637 2967 4223 5459 6243 7732 9262
0668 2983 4245 5473 6382 7821 9357
0854 3026 4288 5501 6452 7829 9399
0903 3035 4500 5505 6570 8138 9455
0936 3158 4509 5525 6713 8142 9496
0962 3187 4510 5669 6844 8159 9684
1028 3242 4992 5703 6874 8269 9699
1142 3601 5010 5908 6936 8373 9789
1451 3745 5025 5948 7054 8523
1470 3803 5093 6023 7369 8595
1581 3874 5173 6083 7474 8733
2408 3990 5196 6099 7477 8796
2427 4052 5199 6141 7541 8846

# కుటుంబ వ్యవస్థపై ఆధారపడిన దేశం 'భారత్'

## సంక్రాంతి సంబరాలకు కోనసీమ ప్రసిద్ధి

## జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జెడి.లక్ష్మీనారాయణ



ప్రభలతీర్థంలో ఏకాదశరుద్రులను దర్శించుకుంటున్న జెడీ.లక్ష్మీనారాయణ

**అంబాజీపేట, జనవరి17, ప్రభాతవార్త** కుటుంబ సంబంధాలు, బాంధవ్యాలు చాలా ముఖ్యమని, భారతదేశం కుటుంబ వ్యవస్థపై ఆధారపడి ఉందని, కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే దేశం బలోపేతం అవుతుందని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జెడీ.లక్ష్మీనారాయణ అన్నారు. తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని సంక్రాంతి మరునాడు కనుమ రోజున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో జరిగే ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవంలో ఆయన మంగళవారం పాల్గొన్నారు. మండలంలోని ఇరుసుమండ గ్రామానికి చెందిన కోనసీమ ఆహారనిధి అధ్యక్షులు వీరంశెట్టి సతీష్ ఆహ్వానం మేరకు ముందుగా ఇరుసుమండకు చేరుకున్నారు. తెలుగువారి సంప్రదాయ దుస్తులు ధరించిన ఆయన అక్కడనుండి బయలుదేరి జగ్గన్నతోటలో కొలువైన ఏకాదశరుద్రులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి రైతుల పండుగని, వ్యవసాయంలో రైతులకు సహకారమందించిన పశువులకు కృతజ్ఞతలు తెలిపే పండుగన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవంలో ప్రభుత్వ వ్యవస్థల లోపం కొట్టొచ్చినట్లు కనబడుతోందన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ వ్యవస్థలను క్రమబద్ధీకరించడంతో పాటు, ఏకాదశరుద్రులను భక్తులు నేరుగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ టూరిజం డవలప్‌మెంట్‌ను కూడా ఉపయోగించుకోవాలన్నారు. జనరద్దీని క్రమబద్ధీకరించేందుకు తగినంత మంది పోలీసులను వినియోగించుకోవాలని, ఆ లోపంకూడా కనిపిస్తోందని, జామ్ అయిన ట్రాఫిక్‌ను మేమే క్లియర్ చేసుకున్నామని లక్ష్మీనారాయణ తెలిపారు. ఏకాదశరుద్రుల ప్రభ రిపబ్లిక్ డే వేడుకల్లో ఏపీ శకటంగా ప్రదర్శన కావడంతో జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందన్నారు. దీంతో రాబోయే రోజుల్లో మరింత మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందన్నారు.

# 6లక్షల లడ్డూల తయారీ దిశగా టిటిడి అడుగులు!



## ప్రసాదం తయారీకి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనం కోసం దేశవిదేశాల నుండి ప్రతినిత్యం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవు తుండటంతో, అందుకు తగ్గట్లు అవసరమైన లడ్డూప్రసాదాల తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. ఇందుకు లడ్డూతయారీలో కీలకమైన బూంది తయారు పోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ దాదాపు 4 లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే ఆ మేరకు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్ష మంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80 వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామి వారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తుంటారు. లడ్డూప్రసాదాల కోసం భక్తులు లడ్డూవితరణ శాల వద్ద క్యూలలో నిలబడి తంటాలు పడుతున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత, పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ప్రస్తుతం టిటిడి అమలు చేస్తున్న విధా నంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తు నికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజు కు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతు న్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది. ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నా యంపై టిటిడి అధికారులు ఆలోచన చేశారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగు తున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధా న్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ఏడాది 12కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుండటం విశేషం. ప్రతినెలా కూడా 20లక్షల మంది నుంచి 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటుండగా లడ్డూల అమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.

**- డిమాండ్ మేరకే 6లక్షలు లడ్డూలు తయారీ!:** గోవిందుని దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూంది తయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోంది. భక్తుల సంఖ్య లక్షమందికి పైగా పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూంది పోటులో సామర్థ్యం పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నారు. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.

దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూంది తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు. భక్తుల రద్దీ పెరిగే ప్రత్యేక రోజుల్లో, వారాంతపుసెలవు రోజుల్లో లడ్డూలు భక్తులకు కోరినన్ని విక్రయించడంలో టిటిడి కొంత ఇబ్బందులు ఎదుర్కొంటోంది.

# అంగన్వాడీల సమస్యలపై తప్పుడు ఆరోపణలు

## ఇక ఉద్యమం ఉధృతం చేస్తాం

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రామారావు



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న లోతా రామారావు

**రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త** అంగన్వాడీలు తమ న్యాయమైన 11 సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన దీక్షలపై ప్రభుత్వం ఆరోసారి జరిపిన చర్చల్లో 10 సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించిన ప్రకటనలో వాస్తవం లేదని, ఐదు సమస్యల పరిష్కారానికి మాత్రమే సానుకూలంగా స్పందించిన తీరుపై గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆగ్రహం వ్యక్తం చేసారు. తప్పుడు ప్రకటనలు సరికాదని, సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రామారావు ఆరోపించారు. బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో మండల యూనియన్అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో అంగన్ వాడీలు చేపట్టిన దీక్షలు 37 రోజుకు చేరాయి. గిరిజన సంఘ మండల అద్యక్ష, ఉపాద్యక్షులు, కార్యదర్శులు కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, పాండవుల సత్యనారాయణలు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు పుట్టా రామరాజు, అంగన్వాడీల యూని యన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, నర్సివేణి, రమణి, మంగ, చిన్నమ్ములు, సుందరమ్మ, రత్నం, నాగమణి, రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మి, ఎర్రయ్యమ్మ, వీరలక్ష్మి, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

## అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రానికే గర్వకారణం

### మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈ నెల 19వ తేదిన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయన్మార్ నుంచి బౌద్ధబిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలిగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన భావజాలాన్ని భుజాన వేసుకుని పాలన చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అని మంత్రి కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అనిమంత్రి కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేస్తూ చరిత్ర పుటల్లో సీఎం జగన్ తన పేరు లిఖంచుకున్నారు. సీఎం జగన్ భవిష్యత్తు తరాల కోసం పనిచేస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. గత పాలనలో అవమానాలు, ఆవహేళనలు, దాడులు, చూసామన్నారు. పీఎం జగన్ వలన రాజ్యాధికారం పొందగలిగామన్నారు. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం జగన్ చెప్పారు. చెప్పినట్లుగానే రూ.425 కోట్లుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసారన్నారు. పేదరికం విద్యకు అడ్డు కాకూడదని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు. బడుగు, బలహీన, అణగారిన, దళిత వర్గాలకు సీఎం జగన్ పెద్దపీట వేసారన్నారు. చిట్టచివరికి వారికి సైతం సంక్షేమం అందాలనే లక్ష్యంతో ఆయన సనిచేసారన్నారు. అవినీతి లేని పాలన,. పారదర్శకత, జవాబు దారీతనం మా ప్రభుత్వం ఎంచుకున్న ప్రధాన లక్ష్యాలు,నేను ఉన్నాను.

# జైలులో శ్రీను, విజయవాడలో అతని కుటుంబం నిరాహారదీక్ష

## ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్న కొడుకు: కోడికత్తికేసులో తల్లి సావిత్రి



కోడి కత్తి శ్రీను తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయనపై కోడికత్తితో హత్యాయత్నం జరిగింది. ఈ కేసులో నిందితునిగా ఉన్న శ్రీనివాసరావు అలియాస్ కోడికత్తి శ్రీను తల్లి సావిత్రి బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. శ్రీను అయిదేళ్ళగా జైలులో మగ్గుతున్నాడన్నారు. అతడికి ఏమవుతుందోనని భయంగా ఉందని కన్నీరు పెట్టుకున్నారు. తన కొడుకు ఈ నెల 18 నుంచి విశాఖ జైలులోనే నిరసన దీక్ష చేపడుతున్నాడన్నారు, తాము అతనికి మద్దతుగా విజయవాడలో దీక్ష చేస్తామన్నారు. కోడి కత్తి శ్రీను నేరం జరిగినప్పడే పోలీసులకు పట్టుపడ్డాడు. అయిదేళ్ళగా జెలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో రాజకీయం లేదని, దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ ప్రకటించింది. ఈ కేసులో సీఎం జగన్ ఘటనపై లోతైన విచారణ జరపాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇక అయిదేళ్ళ కోడి కత్తి శ్రీను బెయిల్ కోసం అనేక పర్యాయాలు ఎన్ఐఎ కోర్టులో అభ్యర్థనలు దాఖలు చేపారు. దాంతో కోడికత్తి శ్రీను బెయిల్ రాలేద.ఎఈ క్రమంలో కొడికత్తి శ్రీను బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం అది విచారణ పరిధిలో ఉంది. ఈ నేపథ్యంలో అయిదేళ్ళ పాటు తన కొడుకుపై నేర విచారణ జరుగకుండా జైలు ఉంచడం ఎక్కడి న్యాయంకోడికత్తి శ్రీను తల్లి సావిత్రి అన్నారు. దర్యాప్తు సంస్థ శ్రీను దాడి వెనుక ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవని చెబుతున్నా, ఎందుకు బెయిల్ ఇవ్వరని వాపోయారు. ఈ విషయంలో సీఎం జగన్‌ను ప్రాదేయపడ్డామన్నారు.

నిందితుడి తమ్ముడు సుబ్బరాజు మీడియాతో మాట్లాడుతూ నిందితుడు దళితుడైనందునే ఇప్పటి వరకు న్యాయం జరుగలేదన్నారు. సాక్ష్యం చెప్పేందుకు సీఎం జగన్ కోర్టుకు రావడం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ తమ జిల్లాకు వస్తే ఒక రోజు ముందే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారన్నారు. శ్రీను ఫోన్ చేసి జైలులో నిరాహార దీక్ష చేపడుతున్నాడన్నారు. శ్రీదుర్గమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబం విజయవాడలో నిరాహారదీక్ష చేస్తోందన్నారు.

# ఇంకెన్నాళ్లు ఈ డోలీ మోత! నాడు బిడ్డ - నేడు తల్లి మృతి

## గ్రామాల్లో పక్కా రోడ్లు లేక గిరిజనుల పాట్లు

**శృంగవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త :** ఇంకెన్నాళ్ళు ఈ డోలీ మోత స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు గడుస్తున్నా ఇదే పరిస్థితి. దేవుడు కరుణిస్తే జీవిస్తాడు. లేకపోతే మరణిస్తాడు. గిరిజనుల జీవం ఇంతేనా.. మరణాలు తప్పవా... మండలంలోని దారపర్తి గిరిజన పంచాయతీలో దారపర్తి, గూనపాడు, దుంగాడ, పోర్లు, రాయపాలెం, చిలకపాడు గ్రామాలు అలాగే మూలబొడ్డవర పంచాయతీలో చిట్టంపాడు గ్రామాలు పక్కా కొండ ప్రాంతాల్లో ఉన్నాయి. అయితే ఆయా గ్రామాలకు వెళ్ళాలంటే రోడ్డు సదుపాయం లేదు పెద్ద పెద్ద రాళ్లపై నడుస్తూ గిరిజనులు నరకయాతన పడుతూ ఎస్.కోట తదితర మైదాన ప్రాంతాలకు వెళ్ళాల్సిందే. ఆయా గ్రామాలు నంఢచి ఎస్.కోట ప్రాంతానికి చేరుకోవాలంటే సుమారు 15 కిలోమీటర్ల దూరం నడక ప్రయాణం చేయాల్సిందే మరి. ఇక ఆయా గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు అత్యవసరమైన వైద్య సేవలు అందించాలన్నా డోలీ మోత సహయంతో ఎస్.కోట చేరుకోవాలి. ఇక రోడ్డు విషయానికొస్తే ఎన్నికలు సమయంలో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి చేస్తామని నాయకులు లేనిపోని హామీలు గుప్పించి ఓట్లు దండుకుంటారు. గెలిచిన తరువాత హామీలు గాలిలో కలిసి పోతాయి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇదే పరిస్_్థఇ దారపర్తి, మూలబొడ్డవర గిరిజన పంచాయతీలలోని గ్రామాల్లో పక్కా రోడ్డు లేకపోవడం వల్ల గిరిజనులకు అత్యవసర సేవలు అందకపోవడంతో గతంలో ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసి పోయిన సంఘటనలు కూడా జరిగాయి. అనారోగ్యంతో బారిన పడిన గిరిజనులను కొండ ప్రాంతం నుంచి డోలీ మోతతో కాలినడకన తీసుకొస్తున్న సమయంలో సరైన వైద్యం అందకపోవడంతో మార్గ మధ్యంలోనే మృతి చెందిన సంఘటన ఉన్నాయి. అదేవిధంగా మూలబొడ్డర గిరిజన పంచాయతీలోని చిట్టం పాడు గ్రామంలో గ వారం రోజుల పరిధిలో తల్లి బిడ్డ మృతి చెందాడు.

గ్రామానికి చెందిన గంగమ్మకు ఏడు నెలల బాలుడు ఉన్నాడు. అయితే తల్లి బిడ్డ ఇద్దరు ఆనారోగ్యానికి గురవ్వడంతో ఈ నెల ఏడో తేదీన డోలీ మోతతో ఎస్.కోట ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అయితే సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో బాలుడు ఆసుపత్రిలోనే మృతి చెందాడు. అదేవిధంగా బాలుడు తల్లి గంగమ్మ కూడా చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మంగళవారం మృతి చెందింది.

# సిఎం చొరవతో కుప్పానికి కృష్ణాజలాలు:ఎంపి రెడ్డెప్ప

## వర్దికుప్పం వద్ద కాలువల్లో విశేష పూజలు!



కృష్ణాజలాలకు హారతులు పడుతున్న ఎమ్మెల్సీ భరత్

**రామకుప్పం, జనవరి 17 ప్రభాతవార్త** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో కుప్పానికి కృష్ణాజలాలు వస్తున్నాయని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వర్తికుప్పం వద్ద హంద్రీ-నీవా కాలువల్లో చేరిన కృష్ణాజలాలకు వారు మంగళహారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపి రెడ్డెప్ప మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం కుప్పానికి సిఎం జగన్ నీళ్లు తెస్తున్నారన్నారు. ప్రజలు, రైతులకు మేలు చేస్తున్న సిఎం జగన్‌ను ప్రజలు ఆదరించాలని కోరారు. ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ కుప్పంకు కృష్ణాజలాలు వస్తున్న విషయం తట్టుకోలేక కొంతమంది దేశం నేతలు సిగ్గు,శరం లేకుండా విమర్శలు చేయడం దారుణమన్నారు. రైతులు, ప్రజలకు సాగు, తాగునీరు అందించే తాము ఓట్లు అడుగుతామన్నారు. నీళ్లు అందుబాటులో ఉంటే పరిశ్రమలు సైతం వస్తాయన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రజలు కూడా ఎవరు మేలు చేస్తున్నారో గమనించాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, రెస్కోచైర్మన్ సెంధిల్‌కుమార్, కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మండల కన్వీనర్లు బాబురెడ్డి, హెచ్ఎం మురుగేష్, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసిలు నితిన్‌రెడ్డి, ఎడిఎస్ శరవణ, కో కన్వీనర్ చంద్రారెడ్డి ఉన్నారు.

# శ్రీకాళహస్తిలో 80 చెరువులు నిర్మించిన కృష్ణదేవరాయలు

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 17 ప్రభాతవార్త** రాలయసీమను రతనాల సీమగా పరిపాలించి శ్రీకృష్ణదేవ రాయలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 80 చెరువులను తవ్వించి ఈ ప్రాంత రైతులకు శాశ్వత సాగునీటి వసతి కల్పించిన రైతు బాధవుడు అన్నారు. బుధవారం ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలతో నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీకృష్ణదేవరాయల పాలన ఎంతో ప్రభావాన్ని చేపట్టిందన్నారు. దేశ భాషలందు తెలుగులెస్స అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయాలన్నారు. సాహిత్యానికి, శిల్పకళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తన పరిపాలనా శక్తితో సుపరిపాలన అందిం చటమే కాకుండా అన్ని వర్గాలను అన్ని మతా లను ఆకట్టుకుంటూ రాయలసీమను రతనాల సీమగా పరిపాలించారని వివరించారు. ఆయన పరిపాలనను ఆదర్శంగా తీసుకొని నేడు రాయలసీమ బిడ్డ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'నవరత్నాలను' రూపకల్పన చేసి అమలు చేస్తూ 'రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి' సాధిస్తూ అందరి చేత మన్ననలను అందుకుంటున్నారన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని నిర్వహించటం తన అదృష్టమన్నారు.

# కుప్పం వైపు కృష్ణా జలాలు - హంద్రీ - నీవా కాలువల ద్వారా తరలింపు

## ఫిబ్రవరి నెలాఖరులోగా సిఎం జగన్‌చే ప్రారంభం !

**కుప్పం, జనవరి 17 ప్రభాతవార్త** కుప్పం ప్రాంత రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు తీర్చాలనే లక్ష్యంతో ప్రారంభించిన హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు వడివడిగా కుప్పం వైపు పరుగులు తీస్తున్నాయి. బుధవారం కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం వర్దికుప్పం గ్రామ సమీపంలోని హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల్లోకి కృష్ణాజలాలు చేరాయి. ఈ నేపథ్యంలో చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప, ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్, చిత్తూరు జడ్పీచైర్మన్ శ్రీనివాసులు తదితరులు కృష్ణమ్మకు జలహారతులు పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2011సెప్టెంబర్‌లో కుప్పంలో ప్రకటించిన విధంగానే కుప్పంకు హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు రైతులకు, ప్రజలకు అందుబాటులో తెస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా రామకుప్పం మండలంలో ప్రవేశించిన కృష్ణా జలాలు శాంతిపురం, గుడుపల్లె మీదుగా కుప్పం మున్సిపల్ పరిధిలోని చివరి పాయింట్ పరమసముద్రంకు చేరుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మరో నెలలోపే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పంకు విచ్చేసి కృష్ణాజలాలను రైతులు, ప్రజలకు అంకితం చేయనున్నారని సమాచారం. ఇందుకోసం అధికార వైఎస్సార్సీ నేతలు తగు ఏర్పాట్లకు సిద్ధమయ్యారు. కాగా ఇప్పటికే సింహభాగం పనులు పూర్తి అయ్యాయని మిగతా ప్యాచ్ వర్కులు కూడా పలుచోట్ల చేపట్టాల్సి ఉందని ఈ పనులను సైతం త్వరగా పూర్తి చేస్తామని మదనపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ ఇఇ రమేష్ ప్రభాతవార్తకు తెలిపారు. మూడు చోట్ల లిఫ్టులు సైతం ఏరా ్పటుచేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా కృష్ణానదిలో బ్యాక్ వాటర్ నిల్వలు తగ్గిన నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోను చివరి పాయింట్ కుప్పం వరకు కృష్ణా జలాలు తరలించేందుకు హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు శాయశక్తులా కృషి చేస్తున్నారు. కాగా హంద్రీ-నీవా జలాలు కుప్పంకు పూర్తిస్థాయిలో చేరితే ఈ ప్రాంత రైతులు, ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దివంగత సిఎం ఎన్టీఆర్ హయాంలోనే కుప్పంకు హంద్రీ- నీవా జలాలు తేవాలని నిర్ణయించి కాలువల కోసం స్థలాలను సైతం ప్రతిపాదించారు. అనంతరం కొన్నాళ్లు ఎటువంటి పురోగతి కన్పించలేదు. 2004లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక మరలా హంద్రీ-నీవా కాలువ తెరపై వచ్చింది. సుమారు 463కోట్ల ప్రాథమిక అంచనాతో పెద్దపంజాణి మండలం అప్పినపల్లి నుంచి 143కి.మీ.ల దూరం మేర కుప్పం వరకు హంద్రీ-నీవా కాలువల నిర్మాణ పనులను అప్పటిసిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. కాగా ఈ కాలువ పనుల్లో భాగంగా కాలువల నిర్మాణంతో పాటు సొరంగం నిర్మాణ పనులు సైతం శాంతిపురం - గుడుపల్లె మండలాల మధ్య చేపట్టారు. కాగా కాలువల నిర్మాణ వ్యయ పరిమితి పెరగడంతో 2019జనవరిలో అదనంగా మరో వంద కోట్ల నిధులు సైతం ప్రభుత్వం అప్పట్లో విడుదల చేసింది. ఈ కాలువల నిర్మాణాలకు సంబంధించి పలుచోట్ల రైతులు కూడా కోర్టును ఆశ్రయించడంతో పనులు కొంత మందగించాయి. అయితే అదే ఏడాది ఎన్నికల నాటికి దాదాపు సింహభాగం పనులు పూర్తయ్యాయి. తదనంతరం వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పడింది. కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చే తాము ఓట్లు అడుగుతామని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.



ఈ నేపథ్యంలో 2011లో కుప్పం పర్యటనకు విచ్చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హంద్రీ-నీవా కాలువలు పూర్తి చేసి నీళ్లందిస్తామని ప్రకటించారు. అనంతరం కోర్టును ఆశ్రయించిన రైతులను ఒప్పించి పరిహారం అందించారు. పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న కాలువల పనులను అదనపు నిధులతో మొదలు పెట్టారు. అన్నీ కుదిరితే ఫిబ్రవరి నెలాఖరులోగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం ప్రజలకు కృష్ణమ్మ జలాలను అంకితం చేయనున్నారు.

# రాష్ట్రానికి అన్ని విధాలా కేంద్రం అండ

## - కేంద్రమంత్రి దేవుసిన్హ్ చౌహాన్

**కోట, జనవరి 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని కేంద్ర సమాచారశాఖ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. బుధవారం కోట మండలం జరుగుమల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభి వృద్ధి చెందడానికి కేంద్రం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కోసం నాలుగు వందేభారత్ రైళ్లనిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. 96 కోట్లతో విశాఖ పట్నం అంతర్జాతీయ విహారనౌక టర్మినల్ నిర్మాణం, జాతీయ రహదారులు వంటి అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రైతు సంక్షేమానికి పీఎం కిసాన్, ఆహార భద్రతకు భరోసానిస్తూ పీఎం గరీబ్ కల్యాణ్ అన్నయోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు 5.12 కోట్ల ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్లు, పిఎం ముద్ర యోజన కింద 80 లక్షలకు పైగా రుణాలు, పీఎం అవాస్ యోజన కింద 48 వేల గృహాలు, సుకన్య సమృద్ధియోజన కింద బాలికల పేరిట 16.35 లక్షల ఖాతాలు ప్రారంభించామన్నారు. 28 ఏకలవ్యఆదర్శ ఆశ్రమ పాఠశాలలు నిర్మించి 8,8 00 మందికి పైగా విద్యార్థులకు ప్రవేశం కల్పించినట్లు తెలిపారు. ఆంధ్రప్ర దేశ్‌లో ఆరోగ్యశ్రీని ఏర్పాటు చేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుతో భారతదేశంలోని ఏ ఆసుపత్రిలోఅయినా ఉచిత వైద్యం పొందవచ్చని చెప్పారు. మళ్లీ మూడోసారి కూడా నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. పేదల సంక్షేమమే దేశ సంక్షేమంగా 80 కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత హామీ ఇస్తున్నామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 13 వేల కోట్లతో కేంద్రప్రభుత్వమే అమలు చేస్తుందన్నారు. దేశంలో 50 కోట్లకు పైగా జన్‌ధన్ ఖాతాలు ప్రారంభించినట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అనంతరంమాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయ ణరెడ్డి కేంద్రప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు పనబాక కోటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రప్ప, గూడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పురుషోత్తమరెడ్డి, సీనియర్ నాయకులు కోటారెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు డాక్టర్ సారంగం రమేష్‌బాబు, దువ్వూరు గిరిధర్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శుభాష్, పోస్టల్ బ్యాంకు మేనేజర్‌మూర్తి, ఎంపిడిఓ భవాని, అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నిట్ నెం. 161-164/EE, PRI,NRPM/2023-24 తేది: 09.01.2024
GGMP Grant క్రింద అంచనా ధర : రూ. 30.00 లక్షలతో అనకాపల్లి జిల్లా గోలుగొండ మండలంలో CC రోడ్డు మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణం యొక్క 4 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ డౌన్‌లోడ్ 22.01.2024 తర్వాత. తదుపరి వివరాలకు http://www.apeprocurement.gov.in దర్శించండి. ఫోన్ నెం: 9492341751, 8639240377.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్ నర్సీపట్నం.
DIPR.No. 12452/CL/Advt/1/1/2022-23 తేది: 17.01.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం. 77/2023-24, తేది: 10.01.2024
(R&B) డివిజన్‌లో 1 పని కొరకు రూ.16.00 లక్షల మొత్తంతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేది: 17.01.2024 మ.3.00గం. నుండి 19.01.2024 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం, అనకాపల్లి.
DIPR.No. 12463/CL/Advt/1/1/2022-23 తేది: 17.01.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 45/SEPRVSP/2023-24 తేది: 11.01.2024
PRR (ప్లాన్) గ్రాంట్ క్రింద రూ.5.00 లక్షల అంచనాతో ASR జిల్లా జి.మాడుగుల (మం.)లో ఆకుతోట నుండి మగతపాలెం (వెదురుపల్లి) వరకు రోడ్డు పై సిహెచ్. 1/80 వద్ద బ్రిడ్జి నిర్మాణం ప్రాజెక్టు రిపోర్టు వివరాల తయారీ. బిడ్ డౌన్‌లోడ్ 17.01.2024 తర్వాత. తదుపరి వివరాలను https://www.apeprocurement.gov.in లో దర్శించండి.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, PR సర్కిల్, విశాఖపట్నం.
DIPR.No. 12460/CL/Advt/1/1/2022-23 తేది: 17.01.2024

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి!

***కొత్త ప్రభుత్వం ప్రజాసమస్యల సేకరణ కోసం టోల్‌ఫ్రీ నెంబర్,వెబ్‌సైట్‌ను తక్షణమే ప్రారంభించాలి. 365 రోజులు నిరంతరాయంగా సమస్యలను సేకరించాలి. ప్రతినెల వచ్చిన సమస్యలను క్రోడీకరించి పత్రికాముఖంగా ప్రకటించాలి. తీసుకున్న చర్యల నివేదిక బహిర్గత పరచాలి. ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచే ఏర్పాటు చేయాలి. రహస్యాలు వెల్లడించే 'విజిల్ బ్లోయర్స్'కు ప్రాణహాని లేకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచాలి. ముఖ్యమంత్రి మంత్రులు తరచుగా గ్రామాలు, బస్తీలను నేరుగా సందర్శించి స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా అభివృద్ధి తీరు, సమస్యలు, అవినీతి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలి.***


తండ ప్రభాకర్ గౌడ్

రాష్ట్రంలో కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర, సుస్థిర అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రజలందరూ అభిలాషిస్తున్నారు. టిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి ఉపయుక్తమైన వాటిని కొనసాగించాలి. అదే సమయంలో వారు ఉపేక్షించిన, నిరాదరించిన శాఖలు రంగాలను తిరిగి పట్టాలెక్కించాలి. నిత్య రాజకీయాలు మాట్లాడకుండా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించాలి. ప్రజలు నిత్య విమర్శలను కోరుకోవడం లేదు. సోషల్ మీడియాలో పత్రికలు, ఛానళ్లు, ప్రజావాణి తదితర మార్గాల ద్వారా వెల్లడవుతున్న ప్రజా సమస్యలను ఏరోజుకారోజు గుర్తించి, క్రోడీకరించి మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో పరిష్కరించగల అధికారులు,కాలవ్యవధి, పర్యవేక్షణ, పరిష్కారం, ఫీడ్‌బ్యాక్ తదితరాల కోసం రాష్ట్రస్థాయిలోనే పటిష్ట ప్రణాళిక రూపొందించాలి. ఒక గ్రామం పట్టణంలో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువ కోసం ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి రావడం, చిన్న సమస్యల కోసం సిఎంను కలవాల్సి రావటం మన వ్యవస్థ వైఫల్యాన్ని తెలియచేస్తుంది. కొత్త ప్రభుత్వం ప్రజాసమస్యల సేకరణ కోసం టోల్‌ఫ్రీ నెంబర్,వెబ్‌సైట్‌ను తక్షణమే ప్రారంభించాలి. 365 రోజులు నిరంతరాయంగా సమస్యలను సేకరించాలి. ప్రతినెల వచ్చిన సమస్యలను క్రోడీకరించి పత్రికాముఖంగా ప్రకటించాలి. తీసుకున్న చర్యల నివేదిక బహిర్గత పరచాలి. ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచే ఏర్పాటు చేయాలి. రహస్యాలు వెల్లడించే 'విజిల్ బ్లోయర్స్'కు ప్రాణహాని లేకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచాలి. ముఖ్యమంత్రి మంత్రులు తరచుగా గ్రామాలు, బస్తీలను నేరుగా సందర్శించి స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా అభివృద్ధి తీరు, సమస్యలు, అవినీతి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలి.మంత్రులు 33 జిల్లాలు తిరుగుతూ రాష్ట్రమంతటికి మంత్రులుగా పని చేయాలి. మంత్రివర్గంలోని ఖాళీ శాఖలను తక్షణమే భర్తీ చేయాలి. ఆఫీసు సబార్డినేట్ నుంచి ఐఎఎస్‌ల వరకు 'ఇన్చార్జి' వ్యవస్థలను తొలగించి 'శాశ్వత ఉద్యోగులను' నియమించాలి. కారుణ్య నియామకాల కోసం ఎళ్లతరబడి వేచి చూడకుండా దరఖాస్తు చేసిన నెలలోగా నియామకం చేయాలి. అన్ని శాఖల్లో శాఖపరమైన పదోన్నతుల కమిటీలను నియమించి ఏళ్లుగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న బదలీలు పదోన్నతులు కల్పించాలి. గతంలో వైఎస్సార్ అమలు చేసిన నెలవారి పదోన్నతుల జీవోలను అమలులోకి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వాలి.ఇతర బిల్లులు నెలలోగా చెల్లించాలి. పాఠశాలలు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, రవాణా భత్యాలు,పరీక్షలు నిర్వహణ మూల్యాంకన ఛార్జీలు, గౌరవభృతి తదితరాలు ఆలస్యం లేకుండా నిర్ణీతకాలంలో చెల్లించాలి. దశాబ్ది కాలంగా ఖాళీగా ఉం



టున్న విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపవిద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, బిఈడి, డిఈడి, లెక్చరర్లు, జూనియర్ లెక్చకరర్లు, తదితర ఖాళీలను పాఠశాల విద్యలోని స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు, పిఎస్‌హెచ్‌ఎంలు తదితర ఖాళీలను పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలి. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘాలను సమావేశపరిచి ఒప్పందం ద్వారా పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. జిల్లా విద్యాశాఖ కార్యాలయాలలో సెక్టార్ ఆఫీసర్లను శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలను గురుకుల పాఠశాలలో ప్రతిమండలంలో రెండు జెడ్పిరెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి.రహదారుల నాణ్యతలో సమూల మార్పులు తేవాలి. ఆధునిక రోడ్లను ప్రవేశపెట్టాలి. ప్రతి ఇంటి ముందు సిసిరోడ్డు, డ్రైనేజీ అనేనినాదంతో అభివృద్ధి చేయాలి. దోమల బెడద నివారించడానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త జిల్లాలు మండలాలలో ఎమ్మార్వో, ఎండిఓ, ఎంఈఓ, ఎస్‌టిఓ తదితర కార్యాలయాలను నిర్మించడంతోపాటు పాత ఆఫీసులను కూడా కార్పొరేట్ కంపెనీల ఆఫీసుల తరహాలో ఆధునీకరించాలి. గ్రామీణ పట్టణ నగరాలలో వీధుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అన్ని గ్రామాలలో ఆధునిక గ్రంథాలయాలను నెలకొల్పాలి. కలుషిత ఆహారం తిని ప్రజలు రోగాలబారిన పడకుండా కాపాడటానికి అధికారుల నియామకం, పటిష్ట నిబంధన రూపొందించి అమలు చేయాలి.మీసేవ కార్యాలయాలను మరింత అభివృద్ధి పరిచి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే అవసరమైన పత్రాలుఅందేలా చేయాలి. సున్నాశాతం అవినీతి దిశగా రాష్ట్రాన్ని నడపడానికి స్కాండినేవియన్ దేశాల విధానాలను అధ్యయనంచేసి అమలుపరచాలి. సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయాలు,పోలీసు కార్యాలయాలు,ఆర్డీవో కార్యాలయాలు,ఎమ్మార్వో, ఎస్‌టిఓ, న్యాయస్థానాలు, సివిల్ కాంట్రాక్టు పనులు తదితర కార్యాలయాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్న అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలించడానికి మార్గాలు అన్వేషించాలి. సాధ్యమైనంత మేరకు వారి విచక్షణ అధికారాలను తగ్గించాలి.మద్యపానం,సిగరెట్, గుట్కా, పొగాకు, డ్రగ్స్, వినియోగం తదితర అనర్థాలపై విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత విద్యలాగా ప్రతి తరగతిలో ఒక చాప్టర్ ఉండేలా చేయాలి. మద్యనిషేధం కంటే ప్రజల్లో వచ్చే ఆరోగ్య స్పృహ వారిని దూరంగా ఉంచేలా చేస్తుంది.స్త్రీలు, వృద్ధులు, పిల్లలపై నిశ్శబ్దంగా జరుగుతున్న హింస అత్యాచారాల నిరోధానికి ప్రతినెల ప్రతి ఇంటిని సందర్శించి గుర్తించే పోలీసు అధికారులను ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒకరు చొప్పున నియమించాలి. ఎవరు కంప్లైంట్ చేయకుండానే వేధింపులు, హింస ఆనవాళ్లను గుర్తించి ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం ఈ పోలీసు అధికారులకు ఇవ్వాలి. బస్టాండ్లను ఆధునీకరించాలి. సోలార్ పవర్ ఉత్పత్తి నిచ్చే ఐదు సంవత్సరాలలో 20వేల మెగావాట్లకు పెంచేలా రంగాన్ని ప్రోత్సహించి అనుమతించాలి. తద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుంది. రాష్ట్రంలో పురాతన ఆలయాలు పర్యాటక ప్రాంతాలు, చెరువులు మొదలైన వాటిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. సంక్షేమ రాజకీయాలు అధికారానికి ఆలంబనగా మారిన నేటి పరిస్థితుల్లో ప్రజలను కూడా చైతన్యపరిచి సామాజిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కొంత త్యాగం చేయాలి. కృషి చేయాలి అనే చైతన్యం కల్పించాలి. •

# కాటేస్తున్న కల్తీ మందులు

జనారోగ్యమే జాతి మహాభాగ్యమంటారు. ఆ లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెబుతున్నా, స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశ ప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందనే చెప్పొచ్చు. అందరికి కనీస వైద్యం అనేది ఇన్నిదశాబ్దాలు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు సగం మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో నిరుపేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చుల్లో దాదాపు డెబ్భైశాతం పైగా మందుల కొనుగోళ్లకై వెచ్చిస్తున్నారు. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు ఉంటే అదే స్థాయిలోనో,అంతకు రెట్టింపులోనో అనధికారికంగా రకరకాల నాసిరకం,నకిలీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి.ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం పక్కా ప్రణాళికతో మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు.గతంలో ఇలా నకిలీమందులు వాడడంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబాయిలో నాసిరకంమందులు వాడడంతో డజన్‌మందికిపైగా మరణించినట్లు ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవకతవకలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంచేశారు.ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందులు రానురాను పెరిగిపోతున్నాయి. జబ్బులు నయం కాకపోగా రకరకాల సమస్యలతో కొత్త రోగాలను తీసుకువస్తున్నారు. నకిలీ, నాసిరకం మందులు భారత్‌లో పదిశాతానికిపైగా ఉండవచ్చునని ఐదారేళ్ల క్రితమే ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. ప్రాణాలు హరిస్తున్న ఈ నకిలీ నాసిరకం మందుల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని హెచ్చరించింది. అయినా ఇలాంటివి ఏమీ తగ్గడం లేదు. ఆ మధ్య ఉత్తరాఖండ్ నుంచి హైద రాబాద్‌కు వచ్చిన దాదాపు ఇరవై లక్షలకుపైగా నిల్వచేసే ఔషధాలు అధికారులకు పట్టుబడ్డాయి.గత నెలలోఖమ్మం జిల్లాలోదాదాపు ఐదున్నర కోట్ల విలువైన దొంగ మందులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో తరచుగా పట్టుబడుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ మందుల అమ్మకాలుయథేచ్ఛగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి.కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అవుతున్న మందుల్లో కూడా నాసిరకం,నకిలీ జాడలు ఉన్నట్లు బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోనే ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయిన మందులునాసిరకం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తుకు సిఫారసు చేశారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న కాటేస్తున్న ఈ నకిలీ మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. సిబ్బంది కొరత, మందుల నాణ్యతను పరిశీలించే కేంద్రాలు తగిన సంఖ్యలో లేకపోవడంలాంటి కారణాలు ఎన్నోఇందుకు ఉదహరించవచ్చు.ఫలితంగా దేశంలో నకిలీ నాసిరకం మందుల సరఫరా అంతకంతకు పెరిగిపోతున్నది.భారత్ నుంచి విదేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ, నాసిరకం ఉండడంతో దేశప్రతిష్టను కూడా ప్రశ్నార్థకంగా మారుస్తున్నది.నకిలీ మందులవల్ల కలిగే దుష్పరిణామాలు అటుంచి జబ్బులు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు.దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు.అసలు వైద్యం,ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళికలు ముందుచూపులేకపోవడం వల్లనే ఈపరిస్థితి దాపురిస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈవ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటాదాదాపు ప్రపంచవ్యాప్తంగా నలభై కోట్ల మంది ఈ వ్యాధినబారిన పడుతున్నారని అందులోనలభై వేల మందికిపైగా అసు వులు బాస్తున్నట్లు అంచనా. ఇది ఆసియా ఖండంలోనే అధికంగా విస్తరిస్తున్నది. దేశంలో చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆతర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధినిసకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఈ నకిలీ,నాసిరకం మందులు వాడడంతో వ్యాధి ముదిరిప్రాణాలకు ముప్పుతెస్తున్నది. పెరుగుతున్న వ్యాధులకు అనుగుణంగా సిబ్బందిలేరు, ఆస్పత్రులు లేవు.దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు ప్రభుత్వవైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. దీంతోగ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచినమందులు ఇచ్చేవారు ఎక్కువైపోతున్నారు. అర్హతలేనివైద్యులు చేసే చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.రాబోయేరోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కొబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

> కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.


జార్జి బెర్నార్డ్ షా

> ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.


ఛార్లెస్ కాథరింగ్

# తగ్గుతున్న పేదరికం దేనికి సంకేతం?


డాక్టర్ తిరునహరి శేషు

పేదరికం ఒక సామాజిక ఆర్థిక సమస్య. అన్ని సమస్యలలో కెల్లా పేదరికం ఒక తీవ్రమైన సమస్య. కాబట్టి ప్రతి కాలంలోనూ వ్యవస్థలోనూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే అంతిమ లక్ష్యంగా ఉంటుంది. దశాబ్దాలుగా ప్రపంచంలోని అనేక దేశాలతోపాటు భారతదేశం కూడా పేదరికం చేత పీడించబడుతుందనేది వాస్తవం. అయితే గత కొంతకాలంగా భారతదేశంలో పేదరికం తగ్గుముఖం పడుతుందని ముఖ్యంగా దేశంలో బహుముఖీయ (మల్టీ డైమెన్షనల్) పేదరికం తగ్గుతుందని నీతి ఆయోగ్ తన నివేదికలో స్పష్టంచేస్తుంది. నీతిఆయోగ్ సభ్యుడైన రమేష్ చాంద్ విడుదల చేసిన రిపోర్టు ప్రకారంగా గడచిన తొమ్మిది సంవత్సరాలలో పేదరికం 17.89శాతం తగ్గటం వలన భారతదేశంలో 24.82కోట్లమంది పేదరికం నుండి బయటపడినారని రమేష్ చాంద్ రిపోర్టు వెల్లడి చేస్తుంది. రిపోర్టులో మరొక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే దేశంలో పేదరికంలో ఉన్న పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్‌లో 5.94బీహార్‌లో 3.77 మధ్యప్రదేశ్‌లో 2.30, రాజస్థాన్‌లో 1.87 కోట్ల మంది పేదరికం నుండి బయటపడినారు. ఈ ఐదురాష్ట్రాల్లో దరిదాపు 14కోట్ల మంది పేదరికం నుండి బయటపడటం శుభపరిణామంగానే చెప్పాలి. భారతదేశంలో పేదరికం ఈ విధంగానే తగ్గుతుంటే సుస్థిరాభివృద్ధి లక్ష్యమైన 10 శాతం కంటే తక్కువ పేదరికాన్ని భారత్ తొందరగానే అధిగమించే అవకాశం కనిపిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగాను భారతదేశంలోనూ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్‌లోని ఆరోగ్యం విద్య జీవన ప్రమాణం లాంటి మూడు ముఖ్య అంశాలకు సంబంధించి 12 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ఆధారంగా పేదరికాన్ని అంచనా వేస్తున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన పౌష్టికాహారం శిశు మరణాలు, బాలింతల ఆరోగ్యం పాఠశాలలో హాజరుశాతం, వంటచెరుకు పరిశుభ్రత సురక్షిత తాగునీరు విద్యుత్ శక్తి వినియోగం, గృహసౌకర్యం బ్యాంకు ఖాతాలు లాంటి అంశాలను ఆధారంగా చేసుకుని పేదరికాన్ని లెక్కిస్తున్నారు. అయితే ఈ 12అంశాలకు సంబంధించి కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు అనేకకార్యక్రమాలు చేపట్టడంవలన దేశంలో పేదరికం నుండి బయటపడేవారి శాతం గణనీయంగా పెరుగుతుందనే భావన వ్యక్తంఅవుతుంది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన ద్వారా ఉచిత బియ్యం పంపిణీ,ఉజ్వలయోజన, స్వచ్ఛభారత్ జల్ జీవన్ మిషన్ సౌభాగ్య ప్రధానమంత్రి ఆవాస్‌యోజన,ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి ఆత్మనిర్భర స్వస్తి భారత్‌యోజన ప్రధానమంత్రి మాతృవందనంయోజన, మధ్యాహ్న భోజనపథకాలతోపాటు వివిధరాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వటం వలన దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందనే చెప్పాలి.తెలుగు రాష్ట్రాలైన తెలంగాణలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికాన్ని తగ్గించడంలో రెండు రాష్ట్రాలు ముందు వరుసలో నిలబడినాయనే చెప్పాలి.2023 నీతిఆయోగ్‌రిపోర్టు ప్రకారంగా తెలంగాణలో పేదరికం13.18శాతం నుండి 5.88 శాతానికి ఆంధ్రప్రదేశ్‌లో 11.27 శాతం నుండి 6.06శాతానికి తగ్గటమే ఇందుకు ఉదాహరణ. 1975 నుండి 1990వరకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించొచ్చని ప్రభుత్వాలు భావించాయి.కానీ 1990 తర్వాత సరళీకరణ అభివృద్ధిలో భాగంగా అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాల ద్విముఖ వ్యూహంతోపేదరికం నిర్మూలించవచ్చనే ప్రభుత్వాల వ్యూహాలు సత్ఫలితాలు ఇస్తున్నట్లుగానే కనపడుతుంది. ప్రపంచంలోనే భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగి నాలుగు ట్రిలియన్ డాలర్ల ఏకానమీగా ఆవి ర్భవించబోతున్న తరుణంలో పేదరికం తగ్గటం సంతోషించాల్సిన విషయమేకానీ, నిరుద్యోగం ధరలపెరుగుదల ఆందోళనకర స్థాయిలోఉండటం, రూపాయి విలువ పతనంకావడం అసమానతలు ముఖ్యంగా ఆదాయ అసమానతలు పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయాలే. భారతదేశంలో ఆదాయ అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఆక్స్‌ఫామ్ నివేదిక ఆందోళనవ్యక్తం చేసిందనే విషయాన్ని గమనించాలి. దేశంలో పెరుగుతున్న సంపద అభివృద్ధి సంక్షేమఫలాల కింది వర్గాలకు చేరువకావడమే నిజమైన అభివృద్ధి. అప్పుడే భారత దేశం విశ్వగురువుగా వికసిత్ భారత్‌గాఎదుగుతుంది. అమృత్ కాల్‌లోకి ప్రవేశించిన భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగానే కాదు అతి తక్కువ పేదరికం ఉన్న దేశంగా ఎదగాలి. •

# అన్ని పార్టీలపై ప్రభావం చూపుతున్న జోడోయాత్ర


డాక్టర్ సంగని మల్లేశ్వర్

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఫ్రీ ఫైనల్‌గా భావించిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో కేంద్రంలో ఉన్న అధికార భారతీయ జనతాపార్టీ విజయదుందుభి మ్రోగించింది.కేంద్రంలో2014, 2019లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపేందుకు గాంధీ ఇతర కుటుంబానికి పార్టీ పగ్గాలు అప్పజెప్పిన రాహుల్ గాంధీ ప్రజల కష్ట,సుఖాలను తెల్సుకునేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పాలిట 'సంజీవిని' అయ్యింది. 12 రాష్ట్రాల్లో 75 జిల్లాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 136 రోజుల పాటు కన్యాకుమారి నుండి జమ్మూ,కశ్మీర్ వరకు పాల్గొని గళాన్ని వినిపించారు. దాని ప్రభావం కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భారత్ జోడో యాత్ర కొనసాగిన జిల్లాల్లో వచ్చిన ఫలితాలు రుజువు చేసాయి. యాత్ర సందర్భంగా రాహుల్ కేంద్రంపై సంధించిన ప్రశ్నలు, ఉక్కిరి బిక్కిరి చేసాయి. ఆయా రాష్ట్రాల అస్తిత్వ సమస్యలు, ప్రతిపాదించిన గుణాత్మక పరిపాలన విధానాలను పూసగుచ్చినట్టు చెప్పడం వల్ల కర్ణాటకలో అధికారంలో ఉన్న బిజెపి తమ అభ్యర్థులను గెలిపించుకోలేని దుస్థితి వచ్చింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ముక్త భారత్ పేరుతో హిందుత్వం ఎజెండా 282స్థానాల్లో గెలిచి బొటాబొటి మెజార్టీ సాధించిన భారతీయ జనతా పార్టీ 2019లో తిరిగి గతంలో కంటే ఎక్కువ 303 సీట్లతో అజేయంగా నిలవడానికి విపక్షాల ద్వంద వైఖరనే ప్రచారం ఉంది. కేంద్రంలోనూ అధికారం మార్పుకోరుకుంటున్నా దాన్ని అందిపుచ్చుకోవడానికి విపక్షాలు కనుచూపు మేరకు సిద్ధంగా ఉన్నట్లు కన్పించడం లేదు. సొంత ఎజెండాతో ముందుకు సాగడం వల్ల, ప్రజల్లో నమ్మకం సన్నగిల్లి అపశకునాలు ఎదురవుతున్నాయనే విమర్శ ఉంది. దేశంలో బిజెపి అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి. నాడు ఎన్నికల ప్రచారంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, సంకీర్ణ ప్రభుత్వాలతో అభివృద్ధి జరగదని,రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో నమ్మించి అధికారం చేపట్టి రైతులను, యువత గొంతు కోసింది. ఇక కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు తెచ్చిన నల్లచట్టాలతో వ్యవసాయరంగం ప్రమాదంలో పడనున్నదని నిపుణులు చెప్పినా వెనకకు తీసుకోలేదు. విపక్షాల అనైక్యత కారణంగా ఎండగట్టలేకపోయారనే భావన అందిరిలో దాపురించింది. ఇలా చెప్పుకుంటూవెళ్తే కేంద్ర ప్రభుత్వ వైఫ



ల్యాలు కూడా అనేకం. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై విపక్షాలు పార్లమెంటులో, వెలుపల గొంతెత్తుతే నిమ్మకు నీరెత్తినట్టు అధికారపార్టీ వ్యవహరించింది. భారత దేశం ప్రజాస్వామ్య దేశం అంటూ ప్రపంచదేశాలు చెప్పుకుంటాయి కానీ, దేశ పార్లమెంటరీ చరిత్రలో ఎమర్జెన్సీని తలపించే విధంగా 146మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి ప్రజావ్యతిరేక బిల్లులను ఆమోదించడం బిజెపి అప్రజాస్వామిక పాలనకు నిలువెత్తు నిదర్శనం. నియంతృత్వం వల్ల సుదీర్ఘకాలంగా మిత్రులుగా కొనసాగిన ఉద్ధవ్ శివసేన, అకాలీదళ్ దూరమైనాయి. దక్షిణాదిన పాగా వేయాలని కలలు కన్న బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ ఫలితాలు అసెంబ్లీకి ఇస్తూ పార్లమెంట్‌కు అవకాశం ఇవ్వరనేది గత అనేక ఫలితాలు సాక్షాత్కరిస్తున్నాయి. భారత్ జోడో యాత్రకు వచ్చిన ఆదరణ చూసి రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కావాలనే సంకల్పంతో మరోమారు భారత్‌జోడో న్యాయయాత్ర పేరుతో ఈ నెల 14 మణిపూర్ నుండి మార్చి, ముంబయి వరకు దేశంలో జీఎస్టీ పేరుతో చేస్తున్న దోపిడిని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ అధిక ధరల భారాన్ని, సామాన్యులకు జరుగుతున్న అన్యాయాలను చాటి చెప్పేందుకు, దేశ వ్యాప్తంగా, మహిళలపై, దళితులపై, గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, న్యాయం కోసం 66 రోజుల పాటు 15రాష్ట్రాల్లోని 110జిల్లాల్లో 6,717 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. యాత్ర కొనసాగితే పుట్టగతులు ఉండవని, హాట్రిక్ కొట్టడం మిస్ అవుతామనే భావంతో అడుగడునా బిజెపి ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తున్నది. మణిపూర్ ప్రభుత్వం కోర్టు మెట్లు ఎక్కితే కానీ షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం నలుచెరుగుల ఉంటేందనే భయం మోడీని వెంటాడుతున్నది. ఎక్కితే కానీ షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం నలుచెరుగుల ఉంటుందనే భయం మోడీని వెంటాడుతున్నది. ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసి, కేంద్ర, రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి భంగం కల్గిస్తూ పాసిస్టు పాలన కొనసాగిస్తున్నా బిజెపిని గద్దె దించడానికి భారత్ జోడో న్యాయ యాత్ర దోహద పడుతుందనే నమ్మకం కాంగ్రెస్ క్యాడర్‌లోనే కాదు, ప్రజాస్వామ్యవాదులకు ఏర్పడింది. మూడు రాష్ట్రాల్లో గెలుపొందిన బిజెపి 2024లో 400 సీట్లు కైవసం చేసుకుంటామని చెప్తుతుంది. అయితే ఓటు షేరింగ్ బిజెపి కంటే కూడా కాంగ్రెస్‌కూ పెరిగిదంటే అతిశయోక్తి కాదు. ఇండియా కూటమిలో తృణమూల్, డీఎంకే, సిపిఐ,సిపిఎం, జనతా దళ్ (యు),ఎప్, ఆర్జేడీ లాంటి తదితర 26 పార్టీలు బిజెపిని ఓడించే క్రమంలో ఒక్కతాటిమీదికి వచ్చాయి. ఇదే అదనుగా దేశంలో ప్రధానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. కట్ చేస్తే భారత్ జోడో న్యాయయాత్ర చేపట్టాలన్న ప్రతిపాదన ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెట్టలేదని నితీష్ తీకునాలు తీయడం వెనుక బిజెపి పాత్ర ఉన్నదనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. •

# ప్రజావాక్కు



## గీతకార్మికుల ఆవేదన ఎవరికీ పట్టదా?

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి.దీనినే నమ్ముకుని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెలలో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. ఈవృత్తిని నమ్ముకూని జీవనం కొనసాగించే గీతకార్మికుల కుటుంబాలు పూర్వం చాలా వైభవంగా ఉన్నతంగా ఉండేవి.నాటి గౌడకులవృత్తి వ్యవస్థలోగీతకార్మికులే మూలస్తంభాలుగాఉండేవారు. పూర్వం ఈ వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమేకాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. పాలకులకు చిత్తశుద్ధి లేకుండాపోయింది. గీత కార్మికులకు టూవీలర్ వెహికల్స్ ఇచ్చి ఆదుకోవాలి. నీరాస్టాల్ ఏర్పాటు చేసి వాటికి గౌడ కులస్తులను భాగస్వాములను చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## బిజెపి పాలిట రాష్ట్రాల్లో హింస

**మేం** అధికారంలో ఉండిఉంటే నక్సలిజం అంతమైఉండేదనిహింస అమాయకుల ప్రాణాలు పోవడం వంటి ఘటనలు జరిగి ఉండేవి కావని ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా జరిగిన సభల్లో ప్రసంగిస్తూ చెప్పారు బిజెపి పెద్దలు. అయితే వారు చెప్పినవేమీ జరగలేదు. బిజెపి అధికారంలోకి వచ్చాక కూడా ఛత్తీస్‌గఢ్‌లో హింస ఆగలేదు. పోలీసులు గాయపడడం, మరణించడం జరుగుతోంది.ఇటీవలే నక్సలైట్లకి పోలీసులకి మధ్య జరిగిన కాల్పుల్లో అభంశుభం తెలియని చిన్నారి మరణించడం తల్లి గాయపడడం వంటి హృదయ విదారక ఘటన జరిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంత తొందరెందుకు?

**తెలంగాణలో** ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు బురద జల్లే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేశారు. మూడు నెలల తరువాత ఆరునెలల తరువాత చేయవలసిన పనులను ఇప్పుడే చేస్తున్నారు.అయితే జరగవలసినదంతా జరిగిపోయింది. నవంబర్ 30న ప్రజలు ఏం చేయాలో అదే చేశారు. ఇప్పుడు ఆ పార్టీల వారు ఎంత గింజుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి జరిగే నష్టమేమి ఉండదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## రీ కాల్ హక్కు కల్పించాలి

రాజకీయవ్యవస్థలో ధనబలం,కండబలం మాత్రమే ఆధిపత్యం వహిస్తున్న విషయం కఠోరసత్యం.ధనికులు, బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్‌రంగం వారు తాము విరాళాలు ఇచ్చిన రాజకీయపార్టీలకు ప్రచార నిమిత్తంధనం కుమ్మరిస్తున్నారు. 2018 లో అధికారంలో బిజెపి ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్ల పథకం ప్రవేశపెట్టడం ద్వారా దేశ రాజకీయ ఎన్నికల నిధులను క్లిన్ అప్‌చేస్తుందని పేర్కొంది.2019లోక్‌సభ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుదాదాపు60వేలకోట్ల రూపాయలని'సెంటర్ ఫర్ మీడియా' వారి అంచనా.అంటే దాదాపు ఒక్కొక్క నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కోటీశ్వర్లు ఉన్న పార్టీలు ప్రతి నియోజకవర్గానికి కనీసం 10 కోట్లు ఖర్చు చేసినను పేదలు లబ్ధిపొందుతారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఎవరు ఏ పార్టీకి ఎంత పెట్టుబడి పెట్టారో ప్రజలకు తెలపకుండా దాచి పెట్టడంపై ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తపరుస్తున్నాయి. ఎన్నికైన ప్రతినిధి ప్రజల ప్రయోజనాలను అనుగుణంగా వ్యవహరించకపోతే ఏ సమయంలోనైనా తిరిగి పిలిపించుకునే 'రీకాల్' హక్కు ప్రజలకు కల్పించాలి.

-ఆళవాందర్ వేణుమాధవ్, హైదరాబాద్

## పరిశోధకుల గ్యాలరీ

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సభలు, సమావేశాలు జరిగేటప్పుడు ప్రోటోకాల్ పాటించేవిధంగా యూనివర్సిటీల నుండి పిహెచ్‌డి పట్టా పొందిన పరిశోధకులకు మేధావులకు ఉన్నత విద్యావంతులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలి. వారి సలహాలను సూచనలను ప్రభుత్వం పాటించాలి. రాష్ట్ర అభివృద్ధిలో పరిశోధకుల పాత్ర భాగస్వామ్యం ఉండే విధంగా కృషి చేయాలి. వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులను మంజూరు చేయాలి. తగిన ప్రాధాన్యత కల్పించాలి. మండలస్థాయిలోనూ, జిల్లాస్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలి.

–రాపాక రవీందర్, జనగామ

## మానవసేవే మాధవసేవ

**దేవుడు గుళ్లోనే** ఉండడు సృష్టిలోని అణువణువునా ఉన్నాడు. ఎక్కడో గుడికట్టి ఆడంబరంగా, ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేయడం అందుకోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం ఎందుకు?ఆడబ్బుల్ని పేదవారికి అన్నంపెట్టడం కోసం యువతకు ఉపాధి కల్పించడం కోసం నిలువనీడలేని వారికి ఆశ్రయం కల్పించడం కోసం వినియోగిస్తే ఎంత బావుంటుంది.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కుంభకోణాల యుడిఎఫ్, అవినీతి ఎల్డీఎఫ్




## కేరళలో ప్రధాని మోడీ ధ్వజం

**కోచి,జనవరి 17:** కేరళలో పాలన కొనసాగించిన కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుడిఎఫ్, ప్రస్తుత సిపిఎం ఆధ్వర్యంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వాలు కుంభకోణాలు అవినీతిలో కూరుకుపోయాయని బిజెపి అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తోందని, అందువల్లనే కేరళలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా బిజెపిని గెలిపించగలరని ప్రధానిమోడీ విశ్వాసం వ్యక్తంచేసారు. కోచిలోశక్తికేంద్ర ఇన్‌ఛార్జిల సమ్మేళన్‌లో పాల్గొని వారినుద్దేశించి ప్రసంగించిన మోడీ బిజెపి అనుసరిస్తున్న పారదర్శక విధానాలవల్ల పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని అన్నారు. అంతేకాకుండా పార్టీ నిరంతరం నిరుపేదలు, మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందన్నారు. గడచిన తొమ్మిదేళ్లలోనే 25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందినట్లు సర్వేలే చెపుతున్నాయని మోడీ గుర్తుచేసారు. కాంగ్రెస్ కేవలం గరీబీ హటావో నినాదం మాత్రమే ఇచ్చిందని, అదే బిజెపి మాత్రం వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు పోతున్నదన్నారు. లోక్‌సభ ఎన్నికలతోనే దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు అవకాశం ఉంటుందని, పదేళ్లక్రితమే మనం ఓటర్లకు విజ్ఞప్తిచేసామని, ఉగ్రవాదుల దాడులు, ఉగ్రచర్యల కారణంగా మనదేశానికి విదేశీ పెట్టుబడులు కూడా రాకుండా వెనక్కివెళ్లాయన్నారు. ప్రజలు భద్రత కరువయి విదేశాలకే ఎక్కువ మొగ్గు చూపించారని గుర్తుచేసారు. ఎల్డీఎఫ్, యుడిఎఫ్ రెండిటికీ కుంభకోణాలు, అవినీతి చరిత్ర ఉందని మోడీ దుయ్యబట్టారు. ప్రజల ఆదాయవనరులను మెరుగుపరచడమే బిజెపి లక్ష్యమని, ఆయుష్మాన్‌భారత్‌యోజన కింద కోటిమందికిపైగా ఆరోగ్యప్రయోజనాలు చేకూరాయన్నారు. ఇప్పటివరకూ ప్రజలు జనఔషధి కేంద్రాల ఏర్పాటువల్ల ప్రజలు మందుల కొనుగోలులో 25 వేల కోట్లు ఆదాచేసుకోగలిగారని మోడీ చెప్పారు. కార్యకర్తలు చేసే క్షేత్రస్థాయి కృషినుంచే బిజెపి శక్తివంతం అవుతుందని బిజెపి కార్యకర్తలు నారిశక్తి సమ్మేళన్‌నుంచి కూడా మంచి సానుకూల స్పందన వస్తోందని కేవలం పటిష్టమైన పార్టీకి మాత్రమే ఇలాంటి భారీ సదస్సులు నిర్వహించేవీలు ఉంటుందని తనకు ఎంతో నమ్మకమని అన్నారు. శరవేగంగా అభివృద్ధి ట్రాక్‌లో నడిపించే ట్రాక్‌రికార్డు బిజెపికి ఉందన్నారు. పార్టీకార్యకర్తలు బూత్‌స్థాయినుంచి విజయం నమోదుచేయాలని సూచించారు. కేరళలో ఈసారి బిజెపికి మంచి అవకాశాలున్నాయని కార్యకర్తలకృషిని బట్టి తెలుస్తోందని మోడీ కేడర్‌కు ఉత్తేజం కల్పించారు. మన మొదటి తీర్మానం మనం మనబూత్‌స్థాయిలో గెలుస్తున్నాం అన్న తీర్మానం ఉండాలని, ఒక బూత్ స్థాయి పోలింగ్‌కేంద్రంలో బిజెపి విజయం సాధిస్తే కేరళలో మొత్తం బిజెపి గెలుస్తుందని చెప్పారు. ఇందుకోసం మరింత కఠినంగా పనిచేయాలని ప్రతి ఓటరుపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపించాలని అన్నారు. వికసిత్ భారత్‌సంకల్ప యాత్రను ప్రతి ఒక్కరికీ చేరువచేయాలని, మోడీకీ గ్యారంటీని ఒక ప్రత్యేక కార్యాచరణగా కొనసాగించాలని ప్రధానిపేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలవల్లనే భారతీయుల్లో మోడీ ప్రభుత్వం పట్ల మరింత విశ్వాసం పెరుగుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచదేశాలన్నీ ఇపుడు భారత్‌వైపే చూస్తున్నాయని, భారత్ ఒక విశ్వామిత్రగా కనిపిస్తోందని గల్ఫ్‌దేశాలతో మన సంబంధాలు గతం కంటే ఎంతో మెరుగుపడ్డాయన్నారు. ఈకారణంతోనే గల్ఫ్ ప్రాంతంలో భారతీయులపట్ల మరింత ఆదరణ పెరుగుతోందన్నారు. ఆయుష్మాన్‌భారత్ వల్ల ప్రజల వ్యయం లక్షకోట్లు ఆదా అయిందని, జనౌషధికేంద్రాలద్వారా అందిస్తున్న డిస్కౌంట్‌తో 25 వేల కోట్లుప్రజలు ఆదా చేసుకోగలిగారన్నారు.

శరవేగంగా అభివృద్ధిచేపడుతున్నదన్న ట్రాక్ రికార్డు ఒక్క బిజెపికే ఉందని మోడీ చెప్పారు. భవిష్యత్తుపై ఎంతో స్పష్టత ఉందని, నిరుపేదలు, మహిళలు, యువత, రైతులే బిజెపికి నాలుగు కేటగిరీలని వీరిలో సాధికారత వస్తే వికసిత్‌భారత్ సాకారం అవుతుందన్నారు. ఈనాలుగు కేటగిరీల ప్రజల సంక్షేమానికి బిజెపి ఎంతోప్రాధాన్యతనిస్తున్నదన్నారు. కేరళ గురువాయూర్ దేవుడి ఆశీస్సులు తీసుకునేందుకు ఈ మందిరానికి వస్తే ఆలయం బయట వేలాదిమందిప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు.



## ఉపాధ్యక్ష అభ్యర్థి అతడేనా?

### ఒకే వేదికపై ట్రంప్, వివేక్

**వాషింగ్టన్, జనవరి 17:** అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి వైదొలిగిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వేదిక పంచుకున్నారు. ఆ సందర్భంగా విపి (ఉపాధ్యక్షుడు) అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా కేకలు వేశారు. అయోవాలో తొలి ప్రైమరీ పోరులో విజయం సాధించిన ట్రంప్ న్యూహాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్నారు. ఆ ప్రచారం మొత్తం ఇద్దరు నేతలు ఒకరినొకరు ప్రశంసించుకున్నారు.

ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ 'అధ్యక్ష రేసులో ఈ వ్యక్తి కంటే మెరుగైన ఎంపిక ఇంకోటి లేదు. అందుకే తర్వాతి అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్‌నకు ఓటు వేయాలని మిమ్మల్ని కోరుతున్నాను' అంటూ ప్రసంగించారు. దీనిపై ఆయనకు ట్రంప్ కృతజ్ఞతలు తెలియచేశారు. 'ఆయన ఆమోదం లభించడం గర్వంగా ఉంది. ఆయన మాతో కలిసి పనిచేస్తారు. చాలాకాలం పాటు మాతో కలిసి ముందుకుసాగుతారు' అని వెల్లడించారు. అలాగే రామస్వామి ప్రచారం తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా 'ఉపాధ్యక్షుడు' అంటూ మద్దతుదారులు పలుమార్లు నినాదాలు చేస్తుంటే, వారిద్దరూ చిరునవ్వులు చిందించారు. ఆయన తన ఉపాధ్యక్ష సహచరుడిగా ఉంటారని ట్రంప్ సూచనప్రాయంగా వెల్లడించారు.

రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన వివేక్, తొలి ప్రైమరీ పోరులో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆ ఎన్నికల్లో ఆయనకు కేవలం 7.7శాతం ఓట్లు వచ్చాయి. 51 శాతం ఓటింగ్‌తో అయోవా చరిత్రలో ట్రంప్ ఎన్నడూ లేనంత మెజారిటీని దక్కించుకున్నారు. ఇతర అభ్యర్థులు ఆయన దరిదాపుల్లో కూడా లేరు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు

### 18 మంది కార్మికులు మృతి

**బ్యాంకాక్, జనవరి 17:** సెంట్రల్ థాయ్‌లాండ్‌లోని సుపాన్ బూరిరి ప్రావిన్సులో ఓ బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో బుధవారం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు 18 మంది కార్మికులు మృతిచెందినట్లు రెస్క్యు పనులు చేపడుతున్న సిబ్బంది తెలిపారు. ఈ పేలుడు దాటికి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో ఎవరూ ప్రాణాలతో మిగల్లేదని తెలుస్తోంది. ఈప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.ఘటనాస్థలికి చేరుకున్న డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ సహాయక టీమ్ చర్యలు చేపడుతోంది.

## నాలుగువేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధానిమోడీ

**కొచ్చి, జనవరి 17:** కేరళలోని కొచ్చిలో సుమారు నాలుగువేల కోట్లు విలువైన అభివృద్ధిప్రాజెక్టులను ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ మూడు మైలికవనరుల ప్రాజెక్టుల్లో కొచ్చిన్ షిప్‌యార్‌నడ లిమిటెడ్‌న్యూడ్రైడాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ, కోచ్చిలోని పుదువానయపీన్‌వద్ద ఐఒసి ఎల్పీజీ దిగుమతి టెర్మినల్‌ప్రాజెక్టులను ప్రారంభించారు. కొచ్చిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోప్రధాని మాట్లాడుతూ తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేకప్రార్థనలుచేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజులక్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిపుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్నట్లు ప్రస్తావించానని, అయోధ్యలో ప్రాణప్రతిష్టకు ముందు కేరళ వచ్చి శ్రీరామస్వామి ఆలయంలో ప్రార్థనలుచేసే అవకాశం నాకు దక్కిందన్నారు. కోచి వంటి కోస్తా నగరాలసామర్థ్యం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. షిప్‌బిల్డింగ్ హబ్‌గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యం పెంచడం మౌలిక వసతులను మరింత పటిష్టంచేయడం పోర్టుల అనుసంధాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారత్ అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగామారుతున్న తరుణంలో మన జలవనరులశక్తిని కూడాపెంచుతున్నామని, ఇందుకు కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామన్నారు. కొత్త మౌలికవసతుల కల్పనద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. నౌకా నిర్మాణం మరమ్మతులు ఎల్పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్దడ్రైడాక్‌గా కొచ్చి నిలుస్తున్నదన్నారు. ఉదయం గురువాయూర్ శ్రీకృష్ణస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేకప్రార్థనలుచేసారు. దేవస్థానం ఆఫీస్ బ్యారర్లు ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నటుడు బిజెపినేత సురేష్‌గోపి కుమార్తె వివాహ వేడుకలోల కూడా మోడీ పాల్గొన్నారు.

## జల్లికట్టులో తొక్కిసలాట

### - ఇద్దరు మృతి

**మదురై, జనవరి 17:** తమిళనాడులోని శివగంగ జిల్లాలో జరిగిన జల్లికట్టు కార్యక్రమంలో ఒక మైనర్‌తో సహా ఇద్దరుచనిపోయారు. మరో 40 మందికి తొక్కిసలాటలో తీవ్ర గాయాలయ్యాయి. మృతులు ఇద్దరూ జల్లికట్టులో పాల్గొన్నవారు కాదని తేలింది. జల్లికట్టు చూసేందుకు వచ్చిన వారేనని పోలీసులు తెలిపారు. తమిళనాడులో సాంప్రదాయంగా వస్తున్న వివాదాస్పద జల్లికట్టు ప్రతి ఏటా సంక్రాంతిరోజుల్లో నిర్వహిస్తారు. అనేక న్యాయ పోరాటాలు, అనేక రాజకీయ పోరాటాలు కూడా ఈ జల్లికట్టు నిషేధంపై కొనసాగినా ఇప్పటికీ రాష్ట్రంలో ప్రముఖంగా నిర్వహిస్తున్నారు. ఎద్దుకొమ్ములు పట్టుకుని ఆ వృషభరాజాన్ని లొంగదీసిన వ్యక్తిని విజేతగా నిర్ణయిస్తారు. మదురైకి సమీపంలోని సిరవాయల్‌వద్ద ఈ సంఘటన జరిగింది. అయితే ఎద్దుల పరుగులు తర్వాత వాటియజమానులు వాటిని తరలించుకుపోయారు. మొత్తం 186 ఎద్దులు ఈజల్లికట్టులో పాల్గొన్నాయి.

## అయోధ్యకు తొలి ఎయిరిండియా విమానం ప్రారంభం



**లక్నో, జనవరి 17:** అయోధ్య రామమందిర ప్రతిష్టాపన కార్యక్రమం దగ్గర పడుతున్న తరుణంలో అయోధ్య నుంచి కోల్‌కతా, బెంగుళూరును కలుపుతూ ప్రయాణించే తొలి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్‌ను కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారం జెండా ఊపీ ప్రారంభించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని ఈసందర్భంగా సింధియా ప్రశంసించారు. గతేడాది అందరు దీపావళి జరుపుకున్నారని, తమరాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల తర్వాత దీపావళి జరుపుకున్నారని, ఇప్పుడు మరో దీపావళి జనవరి 22న వస్తోందని అన్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కోల్‌కతా-అయోధ్యమధ్య తొలిఫ్లయిట్‌కు బోర్డింగ్ పాస్‌ను యోగి అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠకార్యక్రమం జరగనుందని, యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుందని, నాలుగెళ్ల క్రితం ఎవరూ ఊహించలేదని అయతే, అది ఈ రోజు సాకారమైందని చెప్పారు. తొమ్మిదేళ్లలో కొత్త విమానాశ్రయాలతోపాటు నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. దీంతో ఉత్తరప్రదేశ్ కీలకంగా మారిందన్నారు.డిసెంబర్ 30న మహర్షి వాల్మీకి విమానాశ్రయం ప్రధాని ప్రారంభించారిన తర్వాత, అయోధ్య-కొల్‌కత్తాను కలుపుతూ విమానసర్వీసు ఈ రోజు నుంచి ప్రారంభమైందని చెప్పారు.

## ప్రాణ ప్రతిష్ఠకు ఇప్పుడు రాను..

### -శరద్ పవార్



**ముంబై, జనవరి 17:** అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ హాజరుకావడం లేదు. తనకు అందిన ఆహ్వానంపై రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌కు బదులిస్తూ లేఖ రాశారు. తర్వాత దర్శనానికి వస్తానని పేర్కొన్నారు. 'జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయిన తర్వాత దర్శనానికి వస్తాను. అప్పుడు దర్శనం సులభంగా ఉంటుంది. అంతేకాకుండా అప్పటికి రామ మందిరం నిర్మాణ పనులు కూడా పూర్తవుతాయి' అని ట్రస్టుకు పవార్ వెల్లడించారు. ఇంతకుముందు కాంగ్రెస్ కూడా ఇదవిధంగా స్పందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన విషయం విదితమే. ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న వారు, దానిని బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించిన విషయం విదితమే. 2024 జనవరి 22న జరిగే ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాముడి విగ్రహాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్వయంగా గర్భగుడిలోకి తీసుకురానున్నార డు. కాశీకి చెందిన పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది.

## అయోధ్య ప్రాణప్రతిష్ఠను నిషేధించాలంటూ హైకోర్టులో పిల్!

**ప్రయాగరాజ్(యుపి), జనవరి 17:** అయోధ్యలో ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టపై నిషేధం విధించాలని కోరుతూ అలహాబాద్‌హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలయింది. అయోధ్యలోని రామమందరింలో బాలరాముని విగ్రప్రతిష్ఠను నిలిపివేయాలని ఈ పిటిషనర్ డిమాండ్‌చేసారు. ఘజియాబాద్‌కు చెందిన భోలాదాస్ అనే వ్యక్తి ఈపిటిషన్ దాఖలుచేసారు. జగద్గురు శంకరాచార్య అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకుని ఈ పిటిషన్ దాఖలుచేసిన కక్షిదారుడు వెంటనే బ్యాన్‌చేయాలని కోరారు. ఈనెల 22వతేదీ అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట నిర్మాణంలో ఉన్న మందిరంలో ప్రతిష్టచేయనున్నారు. ప్రధానిమోడీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ల ఆధ్వర్యంలో ఈప్రాణప్రతిష్ట జరుగుతున్నది. వాస్తవానికి పుష్యమాసంలో ఎలాంటి శుభకార్యక్రమాలు, విగ్రహప్రతిష్ట వంటివిచేయరని, దేవాలయం ఇప్పటికీ అసంపూర్తిగానే నిర్మాణంలో ఉందని, అసంపూర్తి దేవాలయంలో ఎలాంటి విగ్రహాలను ప్రతిష్టచేయకూడదని పిటిషనర్ వాదించారు. ప్రాణప్రతిష్ట కార్యక్రమం సనాతన ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. బిజెపి ఈకార్యక్రమాన్ని ఎన్నికల ప్రయోజనాలకోసం వచ్చే లోక్‌సభ ఎన్నికలకోసం మాత్రమే బిజెపి కార్యక్రమంగా నిర్వహిస్తోందని పిటిషనర్ స్పష్టంచేసారు. అలాగే జగద్గురువులయిన శంకరాచార్యలు వంటివారే ఈ కార్యక్రమానికి హాజరుకాబోమని స్పష్టంచేసారంటే ఈ ఘుడియలను పరిశీలించాలని కోరారు. అందువల్లనే ఇపువు విపక్షాలు హాజరుకాకపోయినా ఆశ్చర్యం లేదన్నారు. సనాతనధర్మ మార్గదర్శకులు శంకరాచార్యులే అభ్యంతరాలు చెపితే పట్టించుకోలేదని రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లోత్ అన్నారు. శంకరాచార్య హాజరు కాకుంటే ఆకార్యక్రమానికి ప్రాధాన్యతే ఉండదని అన్నారు. పూరికి చెందిన శంకరాచార్య స్వామి నిశ్చలానంద్ సరస్వతి మహరాజ్ మాట్లాడుతూ మందిరంలో కీలకమైన విగ్రహప్రాణప్రతిష్ట సనాతన ధర్మానికి అనుగుణంగా లేదన్నారు. ప్రతిష్టలకు పోయే సమయం కాదని, సనాతన ధర్మాన్ని పాటించాలని అన్నారు.

మరోపక్క అయోధ్యలో ప్రాణప్రతిష్టకు సంబంధించిన వేదక్రతువులు మంగళవారంనుంచే ప్రారంభం అయ్యాయి. ట్రస్టు కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ ఈనెల 23నుంచే రామ్ మందిరంలో ప్రజలందరికీ దర్శనం ప్రారంభిస్తామన్నారు. ప్రాణప్రతిష్టను మధ్యాహ్నం ఒంటిగంటకల్లా పూర్తిచేస్తారు. నేపాల్‌లోని జనక్‌పురి నుంచి వెయ్యి గంపల్లో బహుమతులు అందాయి. మిథిలా నగరంనుంచి కూడా అదేస్థాయిలో వచ్చాయి. ఇక 20,21 తేదీల్లో ఎలాంటి దర్శనాలుండవని చంపత్‌రాయ్‌చెప్పారు.

## బంగళా ఖాళీ చేస్తారా? చేయించమంటారా?



### టిఎంసి నేత మొయిత్రాకు కేంద్రం నోటీసులు

**కోల్‌కతా, జనవరి 17:** తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రాపై కేంద్రం సీరియస్ అయింది. ఆమె పార్లమెంట్ సభ్యత్వంపై వేటు పడడంతో ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలంటూ పలుమార్లు నోటీసులు పంపినా ఎంపి పట్టించుకోకపోవడంతో మరో నోటీసు పంపింది. ప్రభుత్వం ఇచ్చిన బంగళాను మీ అంతట మీరు ఖాళీ చేస్తే మంచిది. లేదంటే బలవంతంగా ఖాళీ చేయించాల్సి ఉంటుందంటూ తాజా నోటీసుల్లో పేర్కొంది. వెంటనే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేసి అప్పగించాలంటూ డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ అధికారులు ఈ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై మహువా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించగా ప్రస్తుతానికి అదే బంగళాలో ఉండేందుకు అనుమతించాలంటూ అధికారులను రిక్వెస్ట్ చేసుకోవాలంటూ కోర్టు సూచించింది. తాజా నోటీసులపై మొయిత్రా మరోమారు హైకోర్టుకు వెళ్లింది. బెంగాల్‌కు చెందిన మహువా మొయిత్రా టిఎంసి టికెట్‌పై పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. అయితే పార్లమెంట్ సభ్యులకు ఇచ్చే లాగిన్ వివరాలను తన స్నేహితుడితో పంచుకుందని, లోక్‌సభలో పలుప్రశ్నలు అడిగేందుకుఆమె డబ్బులు తీసుకుందని ఆరోపణలు వచ్చాయి. ప్రాథమిక ఆధారాలు పరిశీలించిన పార్లమెంట్ ఈ విషయంపై విచారణకు ఓ కమిటీని నియ మించింది.

కమిటీ అందించిన రిపోర్టు ఆధారంగా మొయిత్రా కూడా ప్రస్తుతం ప్రభుత్వ బంగళాలోనే ఉంటున్నారు. అయితే ఆమె సభ్యత్వంపై వేటు పడటంతో వెంటనే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలని డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్లమెంట్ సభ్యత్వంపై విధించిన సస్పెన్షన్ వేటుపై మొయిత్రా న్యాయ పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో తాను అదే బంగళాలో ఉండేందుకు అనుమతించేలా ఆదేశించాలని తాజాగా మొయిత్రా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

## కేరళలో నటుడు సురేష్‌గోపి కుమార్తె వివాహానికి హాజరైన ప్రధాని



బుధవారం గురవాయూర్ ఆలయంలో సురేష్‌గోపీ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రధాని మోడీ

**తిరువనంతపురం, జనవరి 17:** మలయాళ నటుడు, బిజెపి నేత సురేశ్‌గోపి కుమార్తె వివాహానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన కొచ్చిలో రోడ్ షో చేపట్టిన అనంతరం త్రిసూర్ వచ్చారు. గురువాయూర్ ఆలయంలో కొత్త జంటను ఆశీర్వదించి వారిద్దరికీ వరమాలలు అందించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మీడియాలో దర్శనమిచ్చాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మాట్లాడిన మోడీ. వారితో ఫొటోలు తీసుకున్నారు. ఈ వేడుకలో మోహన్‌లాల్, మమ్ముట్టి తదితర మలయాళ నటులు సందడిచేశారు. వారితోనూ ప్రధాని ముచ్చటించారు. అలాగే మరో 30 జంటలను ఆశీర్వదించారు. వధువు భాగ్య సురేష్, సురేష్ గోపి పెద్ద కుమార్తె. ఇదిలా ఉండగా బుధవారం ప్రధాని గురువాయూర్ ఆలయంలో పూజలు చేశారు. ప్రతి భారతీయుడి సుఖ సంతోషాల కోసం పూజలు చేసినట్లు వెల్లడించారు.



కేరళ సూపర్‌స్టార్స్ మమ్ముట్టి, మోహన్‌లాల్‌తో ప్రధాని మోడీ

## ఇజ్రాయెల్‌లో ఉద్యోగాలకోసం రిక్రూట్‌మెంట్ డ్రైవ్

**జలంధర్,జనవరి 17:** ఇజ్రాయెల్‌లో ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. దేశంలో నిరుద్యోగ సమస్యపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పాలిత హర్యానాలో ఈ సంఘటన జరిగింది పాలస్తీనాకు చెందిన గాజాలోని హమాస్‌తో యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో కార్మికుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారతీయులను కార్మికులుగా నియమించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం,ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం జరిగింది.

కాగా, ఇజ్రాయెల్‌కు చెందిన అధికారులు హర్యానాలోని రోహతక్‌లో రిక్రూట్ మెంట్‌డ్రైవ్ నిర్వహిస్తున్నారు. నిర్మాణం, పెయిం టింగ్, వ్యవసాయం తదితర రంగాల్లో ఉద్యోగాల కోసం ఆరు రోజుల పాటు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కొనసాగనుంది. సుమారు పదివేలనుంచి 30వేల మంది కార్మికుల నియామకం జరగనున్నట్లు తెలు స్తుంది. ఇజ్రాయెల్‌లో పనికోసం ఎంపికైనవారికి రూ.1,34,000వరకు చెల్లించనున్నారు.

## ఫెడరల్ హౌసింగ్ స్కీం కొనసాగింపు!

### గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మానసపుత్రిక పథకమైన ఫెడరల్ హౌసింగ్ స్కీంను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకోసం వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో దీనిని పొడిగించడంతో పాటు లోకాస్ట్ హౌసింగ్ లోన్స్‌కు అందుబాటులో ఉన్న సబ్సిడీలను పెంచాలని భావిస్తోంది. సార్వత్రికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంత బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇందులో తక్కువ ధర గృహాలకు కేటాయింపులను 15 శాతాకిని పైగా పెంచి ట్రిలియన్ రూపాయలకు పెంచనున్నట్లు దీనితో సంబంధం ఉన్న ముగ్గురు విశ్వసనీయ వ్యక్తుల ద్వారా తెలిసింది. 2023-24లో ఈ కేటాయింపులు 790 బిలియన్ రూపాయలుగా ఉండగా ఈ బడ్జెట్‌లో అవి ట్రిలియన్ రూపాయలకు చేరుకోనున్నాయి.

140కోట్లకు పైగా జనాబా ఉన్న భారత్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్ల గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 15 లక్షల గృహాలకు పైగా తక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం అంచనావేస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్య రెండింతలు అవుతుందని అంచనా. ఈ యేడాది మే చివర్లో ఎన్నికలు ఎదుర్కోబోతున్న ప్రధాని మోడీ 2015లో అందరికి ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు.



## గంగులు కుటుంబానికి జరిగిన దారుణం విని చలించిపోయా: చంద్రబాబు

**అమరావతి, జనవరి 17,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా , చిట్టంపాడుకు చెందిన గంగులు కుటుంబానికి జరిగిన దారుణం విని చలించిపోయానని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. తీవ్ర అనారోగ్యం పాలైన బాలింతను, ఆరునెలల చిన్నారిని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు 5 కి.మీ. డోలీపై మోసుకురావాల్సి రావటం దురదృష్ట కరమని పేర్కొన్నారు. ఇలాంటి దుస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో గతంలోఫీడర్ అంబులెన్స్‌లు తెచ్చామని తెలిపారు.. ఇపుడు వాటిని పక్కన పడేసి గిరిజనుల ప్రాణాలతో చెలగాట మాడు తున్నారని అన్నారు. తల్లీ,బిడ్డ చనిపోవ టానికి ప్రభుత్వ అలసత్వం కాదా? అని ప్రశ్నించారు. కనీసం మనిషి చనిపోయాక కూడ ప్రభుత్వం కని కరించకపోతే ఎలా? అని అన్నారు.. మృతదేహాన్ని తీసుకువెళ్లటానికి ఒక అంబులెన్స్ కూడ ఏర్పాటు చేయలేరా? అని నిలదీశారు.. ఏమై పోయాయి అంబులెన్సులు? పుట్టెడు దు:ఖంలో భార్య మృతదేహాన్నిబైక్ మీద తీసుకువెళ్లాల్సి రావటం ఎంత దయనీయం? అని పేర్కొన్నారు.. ఎంత బాధాకరం? అని అన్నారు. గిరిజనులకు ఎందుకీ దుస్థితి అని పేర్కొన్నారు.. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, ఘటనపై విచారణ జరిపించాలన్నారు. ఆ గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. చిట్టంపాడుకు రోడ్డు నిర్మాణాన్ని సత్వరం చేపట్టాలన్నారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# అంబేద్కర్ పేరును అడ్డుపెట్టుకుని వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.వందల కోట్ల దోపిడీ

## హైదరాబాద్‌లో విగ్రహానికి రూ.150కోట్ల ఖర్చయితే విజయవాడలో విగ్రహానికి రూ.400 కోట్లు లెక్కచూపడం దోపిడీ కాదా?

### - శాఖమూరులో అంబేద్కర్ స్మృతివనాన్ని పరిశీలించిన టిడిపి నేతలు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య

**అమరావతి, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** తుళ్లూరు మండలం శాఖమూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనం రాజధాని ప్రాంతంలో ఏర్పాటుచేయటం కోసం నారా చంద్రబాబు నాయుడు కేటాయించిన ప్రాంతాన్ని పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా దొంగిలించబడిన విగ్రహాలు, స్మృతివనం ప్రాజెక్ట నిర్వీర్యం ప్రాంతాలను పరిశీలించారు.మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడారు.. అంబేద్కర్ పేరును అడ్డుపెట్టుకుని వందల కోట్ల రూపాయల దోపిడీకి వైకాపా ప్రభుత్వం తెరలేపిందన్నారు. హైదరాబాద్‌లో రూ.150కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటైతే, అలాంటి విగ్రహానికి ఏపిలో రూ.400 కోట్లు ఖర్చుచూపటం దోపిడీ కాక మరేంటి? అని ప్రశ్నించారు.. తెలుగుదేశం ప్రభుత్వం రూ.137 కోట్లతో 125 అడుగుల ఎత్తు విగ్రహంతో నిర్మించ తలపెట్టిన స్మృతివనాన్ని నాశనంచేశారన్నారు.. రూ.,36కోట్లతో 26శాతం పనులుకూడా తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు కంటే చిన్నది వైకాపా ప్రభుత్వం చేపట్టి రూ.400కోట్లు ఖర్చు చూపడమేంటని ప్రశ్నించారు.. ప్రభుత్వ కనుసన్నల్లోనే అంబేద్కర్ విగ్రహాలు దోపిడీకి గురయ్యాయని అన్నారు. నాడు అంబేద్కర్ స్మృతివనం కోసం రూ.36కోట్లు ఖర్చుపెట్టామని, 26శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు.. ఫౌండేషన్ పనులు మొత్తం అయి పోయిందన్నారు... దానికి సంబంధించిన అంబేద్కర్ నమూనా విగ్రహాలు 7 పెట్టటం జరిగిందన్నారు. అందులో ఆరు విగ్రహాలు దొంగిలించుకు పోయారన్నారు. ఒక విగ్రహం మాత్రమే మిగిలిఉందన్నారు.. తాజాగా విజయవాడలో అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించబోతున్నారని చాలా గొప్పగా చెబుతున్నారని అన్నారు.. నాడుఅంబేద్కర్ 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా చంద్రబాబునాయుడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ గొప్పతనాన్ని శ్లాఘిస్తూ ప్రతిఒక్కరూ కొనియాడారని అన్నారు. ఆరోజు జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించి బయటకు వెళ్లిపోయారన్నారు. నాడు తీసుకునే నిర్ణయం రాజధానులు 125 అడుగులు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ఇండోర్, అవుట్‌డోర్ బుద్ధిష్ట కేంద్రం పదివేల పుస్తకాలతో ఒక లైబ్రరీ అదేవిధంగా మ్యూజియం ఏర్పాటుచేయాలని 20 ఎకరాలను చంద్రబాబునాయుడు కేటాయించారని గుర్తుచేశారు. ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అమరావతిని ఏ విధంగా నిర్లక్ష్యంగా చంపేశారో,,అదేవిధంగా అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టునుకూడ చంపేసి విజయవాడలో విగ్రహం పెడుతున్నారని చెబుతూ వస్తున్నారని అన్నారు. నాడు అంబేద్కర్ పేరుమీద ఆయనకు ఎంత ప్రేమ ఉంటే ..చంద్రబాబు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్య పేర్లు జగన్ విదేశీ విద్యగా ఏరు మార్చారన్నారు. ఇంతకంటే సిగ్గుమాలిన చర్య ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. వర్ల రామయ్య మాట్లాడుతూ, అమరావతిని చంపేసినట్టే అంబేద్కర్ స్మృతివనాన్ని జగన్‌రెడ్డి చంపేశారన్నారు. గత 5ఏళ్లలో దళితులపట్ల జగన్‌రెడ్డి చేసిన పాపాలు ఎప్పటికీ పోవని అన్నారు. జగన్‌రెడ్డికి అంబేద్కర్, రాజ్యాంగం పైనా ఏమాత్రం చిత్తశుద్ధి గౌరవం లేదన్నారు. కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గం ఇన్‌చార్జి సేవల దేవాదత్తు, పార్టీ నాయకులు పిల్లి మద్దిరాల మ్యాని, పిల్లి మాణిక్యరావు, దేవతోటి నాగరాజు, సుశీలరావు, కోడూరి అల్, మైనర్‌బాబు, బత్తుల హరిదాసు, పులి చిన్నా, కారంగి అనిల్, సొపాటి సత్యం, ఆదాము, బలరామ్, మాణిక్యం పార్టీ నాయకులు, దళిత నేతలు పాల్గొన్నారు.



శాఖమూరులో అంబేద్కర్ స్మృతివనం ప్రాంతాన్ని పరిశీలించిన టిడిపి నేతలు



సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మకు అమ్మవారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

## దుర్గమ్మ సేవలో తరిస్తున్న ప్రముఖులు

**ఇంద్రకీలాద్రి, జనవరి 16, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మను బుధవారం మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి వెంకట రమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలుపలికారు. అలాగే ద్విసహస్ర అవధాని (సంస్కృతం, తెలుగు) బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ దుర్గమ్మను దర్శించు కున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి వేదాశీర్వచనాలను వేదపండితులు అందించారు. శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందజేశారు.

**- నిత్యాన్నప్రసాదానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి చెన్నైకు చెందిన కెవి ప్రసాద్‌రెడ్డి రు.1లక్ష ను విరాళంగా బుధవారం అందజేశారు. అలాగే విజయవాడకు చెందిన డి శోభన్‌బాబు మరియు కుటుంబసభ్యులు రు.1,01,116లను విరాంగా అధికారులకు అందజేశారు.

దాతలకు దుర్గమ్మ దర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమెం టోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.

## పవన్ కల్యాణ్‌ను కొడుకు పెళ్లికి స్వయంగా ఆహ్వానించిన పిసిసి చీఫ్ షర్మిల



**విజయవాడ,జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల హైదారాబాద్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను స్వయంగా ఆయన ఇంటికి వెళ్ళి తన కుమారుని పెళ్ళికి ఆహ్వానించారు.తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి హాజరు కావాలంటూ శుభలేఖను అందించారు.ఈ సందర్భంగా కాబోయే నూతన జంట వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారు.ఏపీ పీసీసీ చీఫ్ నియమితురాలైన షర్మిలకు ఈ సందర్భంగా పవన్ పుష్ప గుచ్ఛం అందించారు.అయితే వీరిద్దరి మధ్య కేవలం వ్యక్తిగత అంశాలు తప్పించి, రాజకీయాల ప్రస్తావన రాలేదంటున్నారు.షర్మిల తన కుమారుని వివాహానికి స్వయంగా ఇంటికి వచ్చి ఆహ్వానించడం పట్ల పవన్ ఆమెకు ధన్యవాదాలు తెలిపినట్లు సమాచారం,.తప్పకుండా వివాహానికి హాజరవు తానని ఆయన ఆమె తెలిపినట్లు సమాచారం.

## గ్రామ పశుసంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీ - ఫలితాలు విడుదల

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పశుసంవర్ధకశాఖలో సహాయకుల పోస్టుల రాత పరీక్ష ఫలితాలు బుధవారం అందుబాటులోకి వచ్చాయి,సీఎం జగన్ ఈ ఫలితాలను లాంఛనంగా విడుదల చేసారు.ఈ ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని శ్రీఆప్వా రిక్రూట్‌మెంట్ ఆప్లైన్ అనే వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు,గ్రామ సచివాలయాలకు అనుబంధంగా ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 1896 గ్రామ పశుసంవర్ధక సహాయకులు(వీఏహెచ్ఏ) పోస్టుల భర్తీకి పశుపంవర్ధక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.గత ఏడాది డిసెంబర్ 31 కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించింది.ఈ పోటీలకు ఎంపికైన వారి ఫలితాలు ఇప్పుడు విడుదల చేసింది.ఎంపికైన వారికి రెండేళ్ళ పాటు ప్రొబేషన్ పిరియడ్ ఉంటుంది.ఈ కాలంలో రూ.15వేలు కన్సాలిడేషన్ పే ఇస్తారు.అటుతరువాత వారికి రూ.22,460 వేతనాన్ని అందజేస్తారు.

జిల్లాల వారిగా అనంతపురం 473,చిత్తూరు 100,కర్నూలు 252,వైఎస్సార్ 210, నెల్లూరు 143, ప్రకాశం 177,గుంటూరు 229, కృష్ణా 120, పశ్చిమగోదావరి 102, తూర్పుగోదావరి 15, విశాఖపట్టణం 28, విజయనగరం 13, శ్రీకాకుళం 34 పోస్టులకు గ్రామ పశుసంవర్ధక సహాయకులు (వీఏహెచ్ఏ) పోస్టులను భర్తీ చేస్తోంది.

## పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి సిఎం కార్యాలయం నుంచి పిలుపు?



**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయిజిల్లా పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి తాడేపల్లిలోని సీఎం కార్యాలయం నుంచి బుదవారం పిలుపు వచ్చినట్లు తెలియవచ్చింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి పిలుపు రావడంతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ విషయం మార్పులు చేర్పులు చేసేందుకే చేశారా.. లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది తె లియాల్సి ఉంది. ఇటీవల పుట్టపర్తి వైసీపీ నాయకుడు లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాఉడతూ. ఎమ్మెల్యే శ్రీదర్‌రెడ్డిపైన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎమ్మెల్యేను మార్చకపోతే వచ్చే ఎన్నికల్లో గెలుపు కష్టమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా అసమ్మతి నాయకులు లోచర్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి తదితరులు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డితో సమావేశం కావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చి రెండు మూడు రోజులు కాకముందే పుట్టపర్తి ఎమ్మెల్యేకు సీఎం కార్యాలయం నుంచి పిలుపురావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగామారింది.

## తెలుగుదేశంలో టికెట్ల విషయాన్ని చంద్రబాబు త్వరగా తేల్చాలి

### - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ శాసనసభ్యులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం పెద్దవడుగూరు మండలంలో బస్సు యాత్ర ప్రారంభించారు. తాడిపత్రి పట్టణంలోని జెసి కార్యాలయం నుంచి కాన్వాయ్‌తో పెద్దవడుగూరు మండలానికి చేరుకున్నారు. కిష్టిపాడు, లక్ష్మంపల్లి, పెద్దవడుగూరులో ప్రదర్శన నిర్వహించారు. పెద్దవడుగూరు మండలంలోని మిడుతూరు వద్ద డాబా వద్దకు చేరుకుని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడి, బస్సు యాత్రను ప్రారంభించారు. 18వ తేదిన కొండూరు, వీరనపల్లి, నాగలాపల్లి, కొట్టాలపల్లి, 19న గోపురాజుపల్లి, మురికితాళ్ల, చిత్రచేడు గ్రామాల్లో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ విధంగా వివిధ గ్రామాల్లో బస్సు యాత్రను చేపట్టనున్నారు. మొదటి రోజు జరిగిన కార్యక్రమంలో జెసి ప్రభాకర్‌రెడ్డితోపాటు మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, తాడిపత్రినియోజకవర్గ ఇన్‌చార్జ జెసి అస్మిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు., ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేజెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరుపున రాబోయే ఎన్నికల్లో ఎవరిని బరిలో దింపుతారో అన్నది అభ్యర్థులు ఎవరన్నది తమ నేత చంద్రబాబునాయుడు త్వరగా తేల్చాలని అభిప్రాయ పడ్డారు. అభ్యర్థులు ఎవరన్నది త్వరగా తేల్చితే.. జనంలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. చివరి నిమిషంలో టికెట్టు వచ్చినా చంద్రబాబును చూసి ఓట్లు వేస్తారు. తాము గెలిచిపోతామన్న ఊహాల్లో చాలా మంది టిడిపి నేతలు ఉన్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎంత మంది జనాల్లో తిరుగుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి కొన్ని స్థానాల్లో మార్పులు చేయడం, కొత్తవారికి అవకాశం ఇవ్వడం, ఏదో విధంగా అభ్యర్థులను ప్రకటిస్తూ జనాల్లోకి పంపుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా త్వరగా టికెట్లను ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పులుల మృతి కేసులో నలుగురు అధికారుల సస్పెన్షన్

### మరికొందరిపైనా వేటు పడే అవకాశం

### నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న అధికారులు



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రెండు పెద్ద పులుల మృతి ఘటనలో నలుగురు అటవీ శాఖ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పులులు మృతి చెందిన సమాచా రాన్ని సకాలంలో ఉన్నతాధికారులకు చేర్చడంలో నిర్లక్ష్యంతో పాటు ఘటనను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించారన్న ఆరోపణలతో వీరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈనెల 6, 8వ తేదీల్లో రెండు పులులు కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో మృతిచెందిన తరువాత అటవీ శాఖ చీఫ్ డోబ్రియాల్ రంగంలో దిగి పరిస్థితిని సమీక్షించారు. పులుల మృతికి ప్రధానంగా సిబ్బం ది నిర్లక్ష్యం ఉందని గమనించారు. ఈ ఘటనలో బాధ్యులుగా గుర్తించిన అటవీ శాఖ డివిజనల్ అధి కారి వేణుబాబు, ఎఫ్ఆర్వో వేణుగోపాల్, కాగజ్ నగర్ సెక్షన్ ఆఫీసర్ పోశెట్టి, బీట్ ఆఫీసర్ శ్రీకాంత్‌లను సస్పెండ్ చేశారు. మరికొందరి నిర్లక్ష్యం కూడా ఉందని గుర్తించిన అధికారులు మరిన్ని వివరాలు సేకరించే యత్నంలో ఉన్నారు. పులులు మృతి చెందిన వెంటనే వీరిని సస్పెండ్ చేయడానికి నిర్ణయించినప్పటికీ పులుల గాలింపు, కేసు దర్యాప్తులో సమస్యలు తలెత్తకుండా ఆగి నట్లు సమాచారం. ఉన్నతాధికారులు సంఘటనా స్థలికి వెళ్లే వరకు కూడా పులులు స్థానికత కోసం జరిగిన పోరాటంలో మృతి చెందినట్లు ప్రచారం జరిగింది. అయితే అధికారులు స్వయంగా జరిపిన దర్యాప్తులో 8వ తేదీన మృతి చెందిన పులి మెడకు ఇనుప ఉచ్చును గుర్తించడమే కాకుండా సమీపంలో పడి ఉన్నపశువు కళేబరం వద్ద కొన్ని ఈగలు మృతి చెంది ఉండటాన్ని గమనించారు. దీనితో పులులకు విషప్రయోగం జరిగిందని నిర్ధా రించారు. మృతి చెందిన పశువు యజమాని కోవ గంగుతో పాటు, ఆత్రం జలపతిలను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. అనంతరం కోర్టు అనుమతితో తమ కస్టడీలో తీసుకుని విచా రణ కొనసాగించారు. 11యేళ్ల బాలుడి ప్రమేయం కూడా ఉందని గుర్తించినప్పటికీ మైనర్ కావడంతో తల్లిదండ్రుల బైండోవర్‌తో వదిలిపెట్టారు. నింది తులు వాంకిడి మండలం వెళ్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రెంరేట్ గ్రామానికి చెందిన వారు. అనంతరం జరిపిన దర్యాప్తులో ఆరుగురు వ్యక్తు లకు ఈ ఘటనతో ప్రమేయం ఉందని గుర్తిం చారు. అనుమానితులను అదుపులో తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగుచూశాయి. విషం పూసిన పశుమాంసాన్ని మూడు పులులు తిన్నట్లు వీడియోలు లభించాయి. అప్పటి నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చివరకు శనివారం 73వ క్యాంపు సిబ్బందికి కే14 పులి పాదము ద్రలు, 51 క్యాంపు సిబ్బందికి కే16, 17పులులు ట్రాప్ కెమెరాలో తారసపడ్డాయి. ఆసీఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామం లోని ఒక రైతుకు పత్తి చేనులో పులి కనిపించింది. అయితే పులుల వ్యవహారం అటు అటవీ శాఖ లోను ఇటు గిరిజనల్లోను చిచ్చు రేపింది. ఇద్దరు గిరిజనులను అరెస్ట్ చేయడంపై మానవహక్కుల వేదిక నిరసన వ్యక్తం చేసింది. గంగుకు చెందిన ఆవు నెల రోజుల క్రితమే ఆటవీ ప్రాంతంలో తప్పిపోయిందని, అప్పటి నుంచి దాని కోసం గాలిస్తూనే ఉన్నారని వేదిక ప్రతినిధులు చెప్పారు. అయితే అనూహ్యంగా పశువు చనిపోవడం, దాని మాంసం తిన్న పులులు కూడా మృత్యువాత పడ టం జరిగిందని, ఈ ఘటనలో అమాయకులైన గిరిజనులను బాధ్యులు చేసి జైలుకు పంపడం సరికాదని వారు ఆరోపిస్తున్నారు. కాగా పెద్దపు లుల మృతిపై అటవీ శాఖ, వైల్డ్‌లైఫ్ సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో పెద్దపులుల సంచారం కనిపిస్తోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి పులులు 12 మార్గాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. కొన్ని ప్రాణహిత నదిని దాటి ఇంద్రావతి, తడోబా అభయారణ్యాలలోకి వెళుతు న్నాయి. కాగజ్‌నగర్ కారిడార్‌లో 400 వరకు గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం పులుల సంచారం పెరగడంతో ఈ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అటవీ ప్రాంతాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులకు పెద్దపులుల వల్ల సమస్యలు పెరిగాయి. ఒకపక్క పులులు గిరిజనులపైనా, పశువులపైనా దాడులు చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తమ సమస్యలను పట్టించుకోకుండా పులుల పరిరక్షణ మాత్రమే తమ బాధ్యత అన్నట్లు వ్యవహరించి గిరిజనులపై కేసులు పెట్టడం సరికాదని మానవ హక్కుల వేదిక విచారం వ్యక్తం చేస్తోంది. పులు లను రక్షించడంతో పాటు గిరిజనుల సమస్యను కూడా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## తెలంగాణకు మరో ఆరుగురు ఐపిఎస్‌లు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ తెలంగాణకు ఆరుగురు ఐపిఎస్ అధికా రులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఎపికి ముగ్గురు ఐపిఎస్‌లను కేటా యించింది. తెలంగాణకు పదిమంది ఐపిఎస్‌లను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీ వల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కోరడం తెలిసిందే. జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న వారిలో పదిమంది ఐపిఎస్ అధికారులను ఈ ఏడాది తెలంగాణకు కేటాయిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ప్రస్తుతం కేంద్రం ఆరుగురు యువ ఐపిఎస్‌లను రాష్ట్రానికి కేటాయించింది. తెలంగా ణకు కేటాయించబడిన వారిలో ఆయేషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహు ల్ కాంత్, రుత్విక్ సాయిని వున్నారు. ఎపికి కేటాయించిన వారి పేర్లు వెల్లడి కాలేదు. వీరంతా ప్రస్తుతం పోలీసు అకాడమిలో శిక్షణలో ఉన్నారు. ఈ ఏడాది అక్టోబర్ చివరన జరిగే దీక్షాంత్ పరేడ్ తరువాత విధుల్లో చేరనున్నారు.

## లక్షల మంది రైతుల భూ హక్కుల సమస్య

### అన్ని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం

### సిసిఎల్‌ఏలో మరో సమావేశం నిర్వహిస్తాం

### గత యుపిఎ ప్రభుత్వ ప్రతిపాదనలపై పరిశీలిస్తాం

### ధరణి సమస్యలపై సచివాలయంలో కమిటీ రెండో సమావేశం: కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** ధరణి కీలక అంశమనీ, ఇది లక్షల మంది రైతుల భూమి హక్కుల సమస్య అని ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సమావేశం అభిప్రాయపడింది. ఈ పోర్టల్ అనేక సమస్యలను తెచ్చి పెట్టిందనీ, వీటిన్నంటిని పరిష్కరించాల్సిన పెద్ద బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు... పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటి రెండో సమావేశం బుధవారం తెలంగాణ సచివాలయంలో జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోదండరెడ్డి మాట్లాడుతూ 2023 డిసెంబర్ నాటికి ధరణి తీసుకువచ్చి ఆరు సంవ త్సరాలు పూర్తి అయ్యిందనీ, ఈ పోర్టల్‌లో లోపా లపై ప్రధానంగా చర్చించామన్నారు. ఒక్కొక్క సమస్యపై చర్చించుకుంటూ వస్తా మన్నారు. వచ్చే సోమవారం సిసిఎల్‌ఏ భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ లోపాల కారణం గా రైతులకు అనేక సమస్యలను తెచ్చిపెట్టిందని స్పష్టం చేశారు. సిసిఎల్‌ఏ కమి షనర్ కమిటీకి పూర్తిసమాచారం అందజేశారనీ, ఈరోజు కీలక అంశాలపైచర్చించామన్నారు. ధరణ కమిటి రెండో సమావేశంలో కీలక అంశాలపై చర్చలు జరిపిం దన్నారు. అసలైన పని ఇప్పటి నుంచే ప్రారంభం కాబోతున్నదనీ, తొందరపాటు వల్ల ఏదైనా తప్పు జరిగితే ఇబ్బందేనని వ్యాఖ్యానించారు. అందుకే అన్ని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరి స్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా తమ కమిటీ పని చేస్తుం దనీ, ఆనాటి యూపీఏ ప్రభుత్వం పెట్టిన ప్రపో జల్స్‌ను అమలు చేసే అంశంపై దృష్టి సారిం చాల్సిన అవసరం ఉందన్నారు. ధరణి కమిటీ సభ్యుడు సునీల్ మాట్లాడుతూ సోమవారం పూర్తి స్థాయి సమావేశం సిసిఎల్‌ఏలో జరుగుతుందనీ, ఆ సమావేశంలో చాలా వరకు సమస్యలను పరి ష్కారం కనుక్కుంటామని చెప్పారు ధరణి కమిటీ సభ్యులు అధికారులను సమాచారం కోరగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

## తెలంగాణ సాంస్కృతిక శాఖపై సర్కార్ నజర్

### సుదీర్ఘకాలంగా ఒకే పదవిలో కొనసాగుతున్న అధికారి

### తెలంగాణ కళాకారులకు మొండి చేయి,

### అవినీతి ఆరోపణలతో బదలీకి రంగం సిద్ధం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** సుదీర్ఘ కాలంగా ఒకే పదవిలో కొనసాగుతున్న ఉద్యో గులకు స్థాన చలనం కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖపై దృష్టి సారించినట్లు సమా చారం. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ పెద్దల అండదండలతో బదిలీ లేకుండా ఒకే స్థానంలో ఉన్న అధికారుల బదిలీకి రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌గా కొనసాగుతున్న అధికారి బదిలీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. సాంస్కృతిక శాఖకు కేంద్రమైన రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలను తెలంగాణకు చెందిన కళాకారులకు కాకుండా కేవలం ఆంధ్ర ప్రాంత కళాకారులకే కార్యక్రమాలు చేసుకోవడానికి అనుమతిస్తున్నాడని సదరు అధికారిపై గతంలో పలుమార్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు కళా ప్రదర్శనలకు తనకు తెలిసిన వారికైతే రవీంద్రభారతి వేదికను వెంటనే అనుమతి మంజూరు చేస్తాడనీ, తనకు తెలియని వారైతే నెలలతరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రవీంద్రభారతితో ఎలాంటి సంబంధం లేనప్పటికీ సినీవారం పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాడని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. భాషా సాంస్కృతిక శాఖ పదవిని అడ్డు పెట్టుకుని అనేక మంది సినీ ప్రముఖులతో పరిచయాలు ఏర్పరచుకుని ప్రభుత్వ సొమ్ముతో ముద్రించిన పుస్తకాలను నచ్చిన వారికి ఉచితంగా పంపిణీ చేసి వారి మన్ననలు పొందుతాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రశ్నించిన తమను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ అధికారి అవినీతి ఆరోపణలపై ఎన్నోమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గత ప్రభుత్వంలోని పెద్దలతో ఉన్న సాన్నిహి త్యంతో ఎలాంటి చర్యలు లేకుండా బయటపడ్డా రని సమాచారం. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొందరు ఆయన వ్యవహారంపై మరోమారు ఫిర్యాదు చేయగా సదరు అధికారి బదిలీకి రంగం సిద్ధమైనట్లు తెలిసింది.

## ప్రజాభవన్ వద్ద కారు ప్రమాదం

### మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కేసు, లుకవుట్ నోటీసులు జారీ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రజా భవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ పై పంజాగుట్ట పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. గత నెల 23వ తేదీన ప్రజా భవన్ వద్ద అర్థరాత్రి సమయంలో సాహిల్ కారులో వేగంగా వస్తూ అక్కడి బారికేడ్లను ఢీకొట్టి వాటిని ధ్వంసం చేయడం సంచలనం రేపడం తెలిసిందే. ప్రమా దం జరిగిన వెంటనే పంజాగుట్ట పోలీసులు ఘట నా స్థలికి చేరుకుని సాహిల్‌తో పాటు కారులో వున్న వారిని స్టేషన్‌కు తరలించిన తరువాత కారును నడిపిన సాహిల్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు పంపగా అక్కడి నుంచి సాహిల్ పారి పోయి తనకు బదులు తన డ్రైవర్‌ను పంపి తానే కారును నడిపినట్లు అబద్ధం ఆడించడం విదితమే. ఈ కేసులో సాహిల్‌కు బదులు అతని డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ వ్యవహా రం అంతా అక్కడి సిసి టివిల్లో నమోదవడంతో ఇదికాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఈ ఘటనను కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా పరిగణించి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ దుర్గా రావును సస్పెండ్ చేసి ఎస్ఐ, హెడ్ కానిస్టేబు ల్‌కు తాఖీదులు జారీ చేశారు. దీని తరువాత ఈ కేసులో సాహిల్‌ను ఎ1గా చేర్చగా ఈలోపే సాహిల్ దుబాయ్‌కు పారిపోయాడు. అయితే గత నెల 24వ తేదీన దుబాయ్ పారిపోయిన సాహిల్ తిరిగి రాకపోవడంతో అతనిపై లుకవుట్ నోటీసులు జారీ చేశారు. దీని తరువాత సాహిల్ పై నమోదైన కేసులో పోలీసులు అరెస్టు చేయ కుండా చూడాలని షకీల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తన కుమారుడికి ముందస్తు బెయిల్ పొందారు. దీనిపై కోర్టు లో ఓవైపు విచారణ సాగుతుండగానే షకీల్‌పై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులను మభ్య పెట్టినందుకు షకీల్‌పై కేసు నమోదయ్యింది.

అయితే షకీల్ ఆచూకీ తెలియక పోవడంతో ఆయనపైనా లుకవుట్ నోటీసులు జారీ చేశారు. కాగా ఇదేకేసులో 10 మంది నిందితులు వుం డగా ఇద్దరి ఆచూకీ లేకపోవడంతో వారిపైనా లుకవుట్ నోటీసులు జారీ చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 18 జనవరి, 2024




# అక్క చెల్లెమ్మల చిరకాల వాంఛను తీర్చిన సమన్వయ కర్త ఆడారి ఆనంద్





8లో

### అంబేద్కర్ విగ్రహం దేశంలోనే

## గొప్పచరిత్రగా నిలిచిపోతుంది : విజయసాయిరెడ్డి

**19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ -రాష్ట్ర వ్యాప్తంగా తరలిరానున్న దళిత, బడుగు వర్గాలు**



విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి

విజయవాడలో ఏర్పాటు చేసిన దేశంలోనే అతి ఎత్తైన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం చరిత్రలో ఎప్పటికీ గొప్పగా నిలిచిపోతుందని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అన్నారు. సీఎం జగన్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ ఈనెల 19న జరుగుతుందన్నారు. ఇందిరా గాంధీ స్టేడియంలో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని ఆయన తెలిపారు. 81 అడుగుల వేదిక, 125 అడుగుల మహా శిల్పం ఎమొత్తం 206 అడుగులు ఎత్తులో ఏర్పాటు చేశారన్నారు. 400 కోట్ల వ్యయంతో తయారు చేసిన ఈ పెద్ద విగ్రహం మిగతా 11లో

### టెస్టు మ్యాచ్ కోసం జోరుగా

# ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు

**26వ తేదీ నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయం -ఆందోళన వద్దు**

**అందుబాటులో అన్ని రకాల టికెట్లు : ఏపీఏ కార్యదర్శి ఎస్.ఆర్ గోపినాధ్‌రెడ్డి**



11లో

# మిలాన్ 2024 వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**ఫిబ్రవరి 19 నుంచి 27వరకు రెండు పేజ్‌లుగా మిలాన్ కార్యక్రమాలు -నేవీ అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష -హాజరుకానున్న ఉప రాష్ట్రపతి కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి : జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున**





11లో

## జనసేనలోకి కొణతాల !?

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో భేటీ.. అనకాపల్లి ఎంపీగా పోటీ?**



విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి

జనసేన పార్టీలోకి త్వరలోనే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ చేరను న్నారు. కొద్ది రోజులుగా కొణతాల జన సేనలో చేరనున్నట్లు ప్రచారం జరుగు తోంది. కొణతాల రామకృష్ణ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో హైదరా బాద్‌లో భేటీ అయ్యారు. ఉత్తరాంధ్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ భేటీలో ఈనెలలోనే పార్టీలోకి చేర నున్నారని కొణతాల, పవన్ కళ్యాణ్‌తో చెప్పినట్టు తెలుస్తోంది. తాను అనకాపల్లి ఎంపీగా పోటీ మిగతా 11లో

## మళ్లీ వీసీగా ప్రసాద్ రెడ్డి

**రెండోసారి నియామకం.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



11లో

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

**జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి**



11లో

## శ్రీకృష్ణదేవరాయల సేవలు చిరస్మరణీయం

**డాక్‌యార్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**



11లో

## జగన్ దళిత ద్రోహి

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**




11లో

# గాజువాకలో వైసీపీకి భారీ షాక్

**వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి భారీ చేరికలు**





8లో

## ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి

**రోజులు తరబడి పేరుకుపోయిన చెత్త -సీతమ్మపేటలో ఇబ్బందులు పడుతున్న జనం**



9లో

## అనారోగ్య సమస్యలకు దారితీస్తున్న మద్యం నాణ్యతపై హోంమంత్రికి విజ్ఞప్తి

జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యత లేని మద్యం కారణంగా రాష్ట్ర పౌరులు తీవ్రమైన అనారోగ్య సమస్యలను పరిష్కరించడానికి అత్యవసర శ్రద్ధ అవసరం అని....క్లిష్టమైన ఆరోగ్యాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల్లో ఆందోళనలు ప్రామాణికం కాని మద్య, మరణాల ఖ్య ఆందోళనకరంగా పెరగడానికి దారితీస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సాగివిశ్వనాధరాజు పేర్కొ న్నారు. ఇప్పటికే మా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మిగతా 11లో

### వాసుపల్లి, ఆయన విద్యాసంస్థలపై

## ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి

**బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతమరాజు సుధాకర్**



11లో

## రాష్ట్రంలో మద్యం నాణ్యతల కుంభకోణంపై సిబిఐ, ఈడి విచారణ జరిపించాలి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**



11లో

## 20న జరిగే రా కదలి రా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### అరకు అసెంబ్లీ పరిశీలకులు దువ్వారపు రామారావు



అరకులోయ జనవరి 17, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలం జైపూర్ జంక్షన్ వద్ద ఈనెల 20న జరగనున్న రా కదలి రా కార్యక్రమాన్ని పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు, ప్రతి ఒక్కరు విజయవంతం చేయడానికి కృషి చేయాలని టిడిపి అరకు అసెంబ్లీ పరిశీలకులు దువ్వారపు రామారావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్, అరకు అసెంబ్లీ ఇన్చార్జి సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో రా కదలి రా కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నియోజకవర్గం ఇంచార్జుల అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అరకు అసెంబ్లీ పరిశీలకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ ఈనెల 20న జరిగే రా కదలిరా కార్యక్రమంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సందర్భంగా రా కదలి రా కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. అరకు నియోజక వర్గం నుండి 50 వేల మంది కార్యకర్తలు, పాడేరు నియోజకవర్గం నుండి 25 వేల మంది కార్యకర్తలు పాల్గొనేలా చూడాలని, గిరిజన ప్రాంతంలో చంద్రబాబు పర్యటనను ప్రతి ఒక్క కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. అనంతరం అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, అసెంబ్లీ ఇన్చార్జ్ సివేరి దొన్ను దొర లు మాట్లాడుతూ రా కదలిక రా కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు పాల్గొవడం వల్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని నింపేలా ఉండాలని, తెలుగుదేశం పార్టీ గెలుపు కు అరకు నియోజకవర్గంలో రా కదలి రా కార్యక్రమన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పాడేరు మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గావిరెడ్డి రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపూ జగదీష్, పార్వతీపురం ఇంచార్జి విజయ్ కుమార్, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, కురుపాం ఇన్‌చార్జి జగదీశ్వరి, చోడవరం ఇంచార్జి తాతబాబు, పార్వతీపురం ఇన్‌చార్జి విజయ్ కుమార్, మాజీ మంత్రి మణికుమారి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ అసెంబ్లీ పరిశీలకులు నారాయణ, బాబ్జి, టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు సర్పంచులు బాకూరు వెంకటరమణ రాజు, సర్పచ్ పేట్టెలి దాసుబాబు, యువ నేత కిల్లో శ్యాం, పాండు రంగ స్వామి, లక్ష్మణ్, మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, పొద్దు అమ్మన్న, నాగరాజు, తుడుము సుబ్బారావు, తులసిరావు, బలరాం, బుజ్జిబాబు, నీరజ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## సఫాయిమిత్ర సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జనవరి 17, ప్రభాతవార్త

యలమంచిలి పురపాలక సంఘ కార్యాలయంలో చైర్‌పర్సన్ రమాకుమారి ఆధ్వర్యంలో సఫాయిమిత్ర సురక్ష కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు అందించవలసిన సబ్బులు, నూనెలు 9 నెలలకు గాను పంపిణీ చేయడం జరిగింది. పంపిణీలో భాగంగా 9 నెలలకు సరిపడా రిన్ సబ్బులు, పెరాచూట్ ఆయిల్, లైఫ్ బాయ్ సబ్బులను అందజేశారు. చైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికుల సేవలు ఎంతో విలువైనవనీ కావున వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా విధులు అనంతరం పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఆరేపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కే.కొండలరావు, మున్సిపల్ ఆరోగ్యభద్రతాధికారి పల్లా శ్రీనివాసరావు సభ్యులు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## నేడు రాజకీయ పార్టీలతో సమావేశం...



నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజవర్గానికి సంబంధించిన ప్రధాన ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన వివిధ రాజికియ పార్టీల నాయకులతో ఆర్ఓ రామలక్ష్మి అధ్యక్షతన గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సమావేశం జరుగుతుందని తహశీల్దార్ అంబేద్కర్ బుధవారం తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3గం.కు ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు, సహాయక ఓటర్ల నమోదు అధికారులు, తహశీల్దారులు హాజరు కావాల్సినదిగా పిలుపునిచ్చారు.

## ఘనంగా నందోత్సవ సంబరం...

నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త



అత్యంత ప్రతిష్టాత్మకంగా ముక్కనుమ రోజైన బుధవారం నందోత్సవ సంబరమును వందలాది మంది భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు. విద్యుత్ అలంకరణలతో ఆలయం భక్తులను ఆకర్షించింది పట్టణానికి చెందిన పలువురు దర్శించుకుని మొక్కుబళ్ళు చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు మధ్యాహ్నం నుంచి దర్శనానికి బారులు తీరారు. ఇదిలా ఉండగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్, ఉప సర్పంచ్ వీసం రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్, మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు)తో పాటు పలువురు నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ, అద్దూరి లోవరాజు, దేవవరపు లోవరాజు, అల్లాడ తాతారావు, రాము సన్యాసిరావు, అద్దూరి భూషణం, చిన్న, నగి రెడ్డి వెంకటరమణ, ప్రముఖ వైద్యులు పలివెల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎల్లెటి సత్యనారాయణ, కల్పనా దంపతులు, సామాజిక కార్యకర్త నవర నూకరాజు శర్మ స్వామివారి దర్శించుకున్నారు.

## 22న ఓటర్ల తుది జాబితా

### జిల్లా కలెక్టర్ ఓట్ల లెక్కింపు కేంద్రాలు : రవి పట్నన్ శెట్టి



అనకాపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

ఈనెల 22న జిల్లా ఓటర్ల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్నన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించడం జరిగిందని, 26 కేంద్రాలలో వికలాంగులకు సంబంధించి ర్యాంపులను నిర్మించవలసి ఉన్నదని చెప్పారు. త్వరలోనే వాటిని పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఓటర్ల అవగాహన సదస్సులు 914 ప్రదేశాలలో నిర్వహించాల్సి ఉండగా ఇప్పటివరకు 459 ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తమకు తెలియజేయాలన్నారు. వాటిని గుర్తి వివరించి, అవసరమైతే తగిన విధంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 25న నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవంలో అన్ని రాజకీయ పార్టీల వారు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.శ్రీనివాసరావు (టిడిపి), బఆర్ గంగాధర్ రావు (వైసిపి), కె.హరినాథ్‌బాబు (ఆప్ ఆద్మీ), ఎస్.వి.వి. రామచంద్రరావు (బీఎస్పీ) పి.నాగేశ్వరరావు (బిజెపి) ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఏ.తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నంది ఉత్సవం



నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

నక్కపల్లి మండలకేంద్రంలో నందీశ్వరుడు ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుడు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా ముక్కనుమ రోజు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా నందీశ్వరుడు ఆలయం ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తులను దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జానకయ్యపేట కురందాసు నూకరాజు సారధ్యంలో తాడిపిద్దతో సహా ఆలయ ప్రాంగణంలో తప్పెటగుళ్ళు, చిన్నారుల కోలాటం. భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ ప్రసాదం వితరణ ఏర్పాట్లు చేశారు.



మండల కేంద్రమైన నక్కపల్లిలో నంది సంబరం సందర్భంగా భక్తులు సామాజిక కార్యకర్త నవర నూకరాజు సన్మానం ఘనంగా సత్కరించిన దృశ్యం... (నక్కపల్లి-ప్రభాతవార్త)

## చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

నక్కపల్లి కేంద్రంలో ఉన్న బాప్టిస్ట్ చర్చిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ప్రత్యేక ప్రార్థనలు పాస్టర్ కిషోర్ చేత చేయించుకున్నారు. ఈ సంవత్సరం దేవుడు ఆశీర్వదించాలని పాస్టర్ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ క్రైస్తవులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆయనతోపాటు ప్రత్యేక ప్రార్థనలో మెగాస్టార్ చిరంజీవి యువత ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లంక శ్రీనివాసరావు ఉన్నారు.

## ఆడుదాం- ఆంధ్ర పోటీల్లో యువకులు

నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రతిష్టాత్మక జరుగుతున్న ఆడుదాం- ఆంధ్ర మండల స్థాయి వాలీబాల్ పోటీలను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తహాశీల్దార్ అంబేద్కర్‌లు కలసి బుధవారం నక్కపల్లి హై స్కూల్ గ్రౌండ్‌లో ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఆడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మకల్పన, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగారాజు, కొల్లాటి నానాజీ, హాకీ కార్యదర్శి కొల్లాటి తాతాజీ తదితరులు ఉన్నారు.

## వికసిత భారత్ పోస్టర్ ఆవిష్కరణ



గొడిచర్ల, జనవరి 17, ప్రభాతవార్త

ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్రప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్ లో మరింత అభివృద్ధి పథంలో ఉండేలా రూపొందించిన వికసిత భారత్ అవగాహన కార్యక్రమం స్థానిక మండలంలో గొడిచర్ల గ్రామంలో అట్టహాసంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ తెలియజేశారు. బుధవారం ఉదయం గొడిచర్లలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని తెలియజేసేలా సంబంధిత పోస్టర్‌లను స్థానిక మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు తదితరులు చేతులమీదుగా ఆవిష్కరించారు. గతవారం రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో అన్నిశాఖల మండలస్థాయి అధికారులు విచ్చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొలాలలో ఉండే మొక్కలకు పిచికారీ చేయడానికి, ఎరువులను అందించడానికి వీలుగా ఆ డోన్ ద్వారా సులువుగా చేయవచ్చని అన్నారు. రైతులు ఎవరైనా ఈ డోన్ ద్వారా పంటలను పండించుకోవడానికి వారి కోరికమేరకు సబ్సిడీలపై వీటిని సరఫరా చేస్తామని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం ఉద్దండపురం, అనంతరం గొడిచర్ల గ్రామాలలో దీనిపై అవగాహన కల్పించామని, గురువారం స్థానిక నక్కపల్లిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని అన్నారు. గ్రామ పెద్దలు ఎన్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

గాజువాక, జనవరి 17,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఈనెల 18వ తేదీన తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని టీడీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త పసాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో వైసిపి నుంచి జనసేన పార్టీలోకి భారీ చేరికలు



గాజువాక జనవరి 17,ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్తుకు, యువతకు మార్గం చూపగలిగే నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాత్రమేనని నమ్మి బుధవారం గాజువాక నియోజకవర్గం వైసిపి పార్టి నుంచి గాజువాక నియోజకవర్గం 70వ వార్డు వైసిపి అధ్యక్షులు కురిటి వెంకట సూరిబాబు,వారి అనుచరులు సుమారు 150 మంది పార్టీ పిఎసి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి కోన తాతారావు ఆధ్వర్యంలో చేరారు. వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తున్నామని, వార్డులో ప్రజలకు ఉపయోగ పడే పనులు ఆశించిన స్థాయిలో చేయలేక పోయామని ఆవేదనతో వైసిపి పార్టీని వీడి జనసేనలో చేరామని సూరిబాబు అన్నారు. జనసేన పార్టీ విధి విధానాలు, ప్రజల సమస్యలపై పోరాడుతున్న తీరు, ప్రజల శ్రేయస్సు కోసం అండగా నిలబడుతున్న జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. వార్డు అధ్యక్షులు లంకల మురళి దేవి మాట్లాడుతూ గాజువాకలో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని, దీనికి సంకేతమే గాజువాక నియోజక వర్గం వైసిపి ఇంచార్జ్‌గా ఉన్న వార్డు నుంచి జనసేన లోకి చేరికలని అన్నారు. కోన తాతారావు మాట్లాడుతూ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవసరమని భావించి ప్రజలు రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడి నాయకత్వానిక అధికారమివ్వాలనే ఆలోచనతో ప్రజలు ఉన్నారని, దాంట్లో భాగమే ఇతర పార్టీల నుంచి జనసేన తీర్థం తీసుకుంటున్నారని వీరికి పార్టీలో సముచితమైన స్థానం ఇచ్చి గౌరవం ఇస్తామన్నారు. వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు లంకల మురళీదేవి, పార్టీ నాయకులు కర్రి శ్రీకాంత్, సాయి సమక్షంలో చేరికలు జరిగాయి. జాయిన్ అయినా వారిలో ముఖ్యలు జి.గోవింద, వి.నర్సింగరావు, టి.అప్పారావు, జి.రాంబాబు, ఎస్ శ్రీను, ఎస్.చిరంజీవి, ఎస్ భవాని, అప్పారావు, ఉమా మహేశ్వర రావు, గిన్న బుజ్జి, డి సత్యనారావు, ఆర్ రమణ, సిహెచ్ జగదీష్, పి వినోద్‌లున్నారు.

## పాకలపాడు హైస్కూల్లో పూర్వ విద్యార్థుల కలయిక



గొలుగొండ, జనవరి 17, ప్రభాతవార్త

పాకలపాడు హైస్కూల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక నిర్వహించారు. హైస్కూల్లో 2005-2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు బుధవారం పాకలపాడు హైస్కూల్లో గెట్ టుగెదర్ ఏర్పాటు చేశారు. విద్యార్థి దశలో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ పలకరింపుగా ప్రతి ఒక్కరు యోగక్షేమాలను ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని అప్పటి స్మృతులను నెమరు వేసుకున్నారు. పదో తరగతి అనంతరం ఎవరెవరు ఎలా విద్యను కొనసాగించారు ప్రస్తుతం ఎలా స్థిరపడ్డారు. పరిచయాల ద్వారా తెలియజేసుకున్నారు. అనంతరం తమకు చదువులు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఎవరు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏడాది మనం చదివిన స్కూల్లోనే కలుసుకుందామంటూ కూడపల్కుకున్నారు. అనంతరం అక్కడే భోజనాలు కావించి వీడ్కోలు పలుక్కొని ఎవరింటికి వారు బయలుదేరారు. ఈ కలయికకు కృషిచేసిన క్లాస్మేట్స్‌కు తోటి క్లాస్మేట్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. బాయ్ బాయ్ టాటా అంటూ వెనుతిరిగారు

## గుడ్డిప గ్రామంలో శ్రీ రాములు వారి తీర్థ మహోత్సవం



మాడుగుల, జనవరి 17, ప్రభాతవార్త

రావికమతం మండలం గుడ్డిప గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ రాములు వారి తీర్ధ మహోత్సవంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ 2019 ధర్మశ్రీ అధికారం లోకి వచ్చాక తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు నుంచి గుడ్డిప గ్రామంలో రూ.10 లక్షలతో రామాలయం తయారు చేయించిన ఘనత నాయకులు కరణం ధర్మశ్రీదేనని అలాగే గ్రామంలో 10, ఇంటర్ పరీక్షలలో ఎక్కువ మార్కులు వచ్చిన వారికి బహుమతులు కూడా అందజేశారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలని కార్పొరేట్ స్కూల్ కంటే ధీటుగా తయారు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే అని తెలిపారు..

## 19న మాధవధార తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, జనవరి 17, ప్రభాతవార్త

19 శుక్రవారంన నిర్వహణ పనుల కోసం ఎన్ఎస్‌టిఎల్ విభాగంలోని అన్ని ఎన్ఎస్‌టిఎల్ ఫీడర్‌లో మరమ్మత్తు పనుల నిమిత్తం 9గం.ల నుండి 14గం.ల వరకు మాధవధార వుడా కాలనీ, గంగా గోదావరి అపార్ట్‌మెంట్, శ్రీ శాంతి ల్యాండ్ మార్క్ ప్రాంతం, విజేత మార్ట్ ప్రాంతం, మాధవధార, అంబేద్కర్ కాలనీ, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతం, మాధవధార, గాయత్రీ విద్యా రోడ్, గ్యాస్ గోడాన్ జంక్షన్, సాకేతపురం, వినోద్ నగర్, విమాన నగర్, వారు, జాకీర్ హుస్సేన్ నగర్, పార్వతి నగర్, జర్నలిస్ట్ కాలనీ, గాంధీ నగర్, అంబేద్కర్ కాలనీ, రైతుబజార్ ఏరియా, రాజీవ్ నగర్, అప్పయ్య నగర్, గాంధీ నగర్, మహాత్మా కాలనీ పార్క్, వంశీ నగర్, జిఐఎస్ ప్రాంతం, నరసింహ నగర్, కాకాని నగర్, దుర్గాపురం,, సాయి నగర్, అంబేద్కర్ నగర్, ఈపీఎఫ్ ఆఫీస్ ప్రాంతం, ఆర్ అండ్ బి జంక్షన్, మర్రిపాలెం వుడా లే అవుట్, లక్ష్మీనగర్, మహత్ కాలనీ, రామన్న కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## సోషల్ మీడియా సభ్యులతో ధర్మశ్రీ సమావేశం



చోడవరం, జనవరి 17, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గవర్నమెంట్ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ 4 మండలాలకు సంబంధించిన సోషల్ మీడియా సభ్యులతో సమావేశం జరిపి ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ ప్రజలందరూ సోషల్ మీడియాకి అంకితం అయ్యారు. కాబట్టి మనమందరం సోషల్ మీడియాలో మంచి గ్రాఫ్ తెచ్చి మన పార్టీకి మరింత బలం పెంచి మనం చేసే మంచి పనులు అందరికీ తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా సభ్యులు శాసనసభ్యులు కరణం ధర్మశ్రీకి సత్కరించారు.

## అక్క చెల్లెమ్మల చిరుకాల వాంఛను తీర్చిన సమన్వయకర్త ఆడారి ఆనంద్

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

59వ వార్డ్‌లో ఈ రోజు మధ్యాహ్నం 3గంటలకు ములగాడ హౌసింగ్ కాలనీ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న సచివాలయంలో వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, వార్డ్ ప్రెసిడెంట్ రేవల్ల సత్యనారాయణ సమక్షంలో పారిశ్రామిక ప్రాంతంలో 7వ వార్డులకు సంబంధించిన అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన జగనన్నకు సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వము 388జిఓలో సుమారుగా 300 ఇల్లు పట్టాలకు 100 గజాలు పై బడి స్థలం వుండి ఇళ్లు నిర్మాణం చేసుకున్న వారికి గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వానికి కొంత మొత్తములో డబ్బులు కట్టించుకుని ఇంటి పట్టాలు ఇచ్చారు. వాటికి రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇస్తాము అని మాట ఇచ్చారు. కానీ రిజిస్ట్రేషన్ జరగలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత వారందరికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు కూడా చేయడం జరిగినది. రిజిస్ట్రేషన్‌లు పూర్తి అయిన లబ్ధిదారులకు మన నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ చొరవ తీసుకుని ప్రభుత్వంతో మాట్లాడి మన నియోజవర్గ వ్యాప్తంగా అందరికీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు, సర్వహక్కుల తో కూడిన పత్రాలను అక్కచెల్లెమ్మలకు సంక్రాంతి కానుకగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన అక్క చెల్లెమ్మలకు ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన జగనన్నకు పశ్చిమ నియోజకవర్గం అక్కచెల్లెమ్మల తరఫున సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములగాడ తహశీల్దార్ డి.వీరభద్రరావు, వార్డు కార్పొరేటర్లు పుర్రె పూర్ణ సురేష్, పివి సురేశ్,బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, క్లస్టర్ మండల అధ్యక్షులు అంగ రాంప్రసాద్, జేసిఎస్ కన్వీనర్లు పిల్లా కన్న బాబు, బోగవెల్లి నాగభూషణం, వార్డు అధ్యక్షులు రెవల్లు సత్యనారాయణ, దాట్ల శ్రీనివాసరాజు, ఆడారి హరీష్, కనకమహాలక్ష్మి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు మళ్ళ దనలత, పార్టీ సీనియర్ నాయకులు పెంటారావు, గాలి సన్యాసిరావు, ఎం.ఎం. నాయుడు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, గృహసారథులు, జెసిఎస్ సైన్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, యువత, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రదేశం... యారాడ సముద్రతీరం





విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

యారాడ సముద్రతీరం విశాఖపట్నం సమీపంలోని యారాడ వద్ద ఉన్న ఒక పర్యాటక ప్రదేశం. నగరం నుంచి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ తీరం డాల్ఫిన్ నోస్ కొండలకు సమీపంలో ఉంది. ఈ తీరానికి మూడు వైపులా కొండలు, నాలుగో వైపు బంగాళాఖాతం ఉన్నాయి. ఇక్కడ సౌకర్యాలు కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ చర్యలు తీసుకుంటోంది. ఇక్కడ అరటి తోటలు, కొబ్బరి చెట్లు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ కొన్ని సినిమాలు కూడా చిత్రీకరణ జరుపుకున్నాయి. ఇది గంగవరం పోర్టుకు దగ్గరగా ఉండటంతో కొన్ని పారిశ్రామిక వ్యర్థాలు కలవడం వలన నీరు కొంత కలుషితమవుతోంది. ఈ బీచ్‌కు చేరుకోవాలంటే రోడ్డు మార్గంలో పోర్టు ఫ్లైఓవర్‌పై నుంచి సింధియా చేరుకొని వెళ్లాల్సివుంటుంది. ఇంకా బోట్‌పై ఫిషింగ్ హార్బర్ నుంచి హార్బర్ చానల్‌ను చేరుకొని, సాగరమాత దేవాలయం మీదుగా యారాడ చేరుకోవచ్చు. అయితే అన్ని సమయాల్లో వెళ్లే వీలుండదు. రోడ్డుమార్గం ఎక్కువ ఏటవాలుగా ఉండటం వల్ల యారాడకు కొద్ది బస్సులు మాత్రమే అందుబాటులో ఉంటాయి.

## గొలుగొండలో కొట్లాట.. ఇద్దరికి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసిన పోలీసులు

గొలుగొండ, జనవరి 17, ప్రభాతవార్త

గొలుగొండ గ్రామంలో మంగళవారం రాత్రి కొట్లాట జరిగింది. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి వద్ద ఇద్దరు వ్యక్తులపై గొలుగొండ గ్రామానికి చెందిన కూరాకుల గంగా ప్రసాద్ అకస్మాత్తుగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఏఎస్ఐ రాజబాబు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గొలుగొండ గ్రామంలో మంగళవారం రాత్రి పండగ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల నుంచి వచ్చిన ఇద్దరు వ్యక్తులు గ్రామానికి ఆనుకొని ఉన్న గుడి వద్దకు వెళ్లారు. అక్కడ ఉన్న గంగా ప్రసాద్ అకస్మాత్తుగా శ్రీరాంపురం గ్రామానికి చెందిన కల్లిపూడి చిరంజీవితో పాటు కొరుప్రోలు గంగరాజుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని పోలీసులు తెలిపారు. వీరు అందించిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో చిరంజీవి తలపై భారీగా గాయం కాగా 11 కుట్లు పడ్డాయని, మరో వ్యక్తి గంగరాజుకు చేయి విరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన గంగ ప్రసాద్ పై కేసు నమోదు చేశామని అరెస్టు చేస్తామని రాజబాబు తెలిపారు. అయితే దాడికి గల కారణాలు తెలియ రాలేదని విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Avagadda Hema Sundhara Srinivasa Rao S/O Avagadda Appala Naidu R/O 2-154/A, Pulagalipalem, Pendurthi, Vizag changing my name from Avagadda Hema Sundhara Srinivasa Rao to Avagadda Hema Sundara Srinivasa Rao S/O Avagadda Appala Naidu henceforth being called as Avagadda Hema Sundara Srinivasa Rao for all purposes.

(Ro.No.45189)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# బొలెరో, బైక్ ఢీ-ఇరువురికి గాయాలు



కొయ్యూరు, జనవరి17, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని రేవళ్ల పంచాయితీ నిమ్మలపాలెం సమీపంలో జనిగిన ఒకరోడ్డుప్రమాదంలో బొలెరో వాహనం, బైక్ ఢీకొనగా, ఇరువురు గాయాలపాలైన సంఘటనిది. వివరాల్లోనికి వెళితే తునిమండలం. డి.పోలవరం గ్రామానికిచెందిన జాగు బెన్నాస్వామి(32) పండగకని బంధువులు ఇంటికి రేవళ్ల కంఠారం వచ్చాడు. అయితే బుధవారం గ్రామానికి చెందిన కాకి రామకృష్ణతో కలిసి ద్విచక్రవాహనంపై కొయ్యూరు వచ్చి. పనిచేసుకుని మరలా తిరిగి ఆర్.కంఠారం వెళ్తుండగా, ఆ సమయంలో రేవళ్ల వైపునుండి కొయ్యూరు వస్తున్న ఓ బొలెరో వాహనం నిమ్మలపాలెం సమీపంలో ఎదురుగావచ్చి ఢీకొట్టింది. దీనితో బైక్‌పై ఉన్న ఇరువురు తూలిపడి గాయాలపాలవడంతో హుటాహుటిని 108వాహనంపై రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించి ప్రధమచికిత్స అందించారు. ఇందులో కాకిరామకృష్ణకు స్వల్పగాయాలవగా, బెన్నాస్వామి తీవ్రగాయాలయ్యాయి. కాగా ఈ ప్రమాదసంఘటనపై మంప పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# కొనసాగుతున్న అంగన్వాడీల నిరసన

కొయ్యూరు, జనవరి17, ప్రభాతవార్త



తమకు ఉద్యోగభద్రత కల్పించడంతోపాటు నెలవారీ వేతనం రూ.26వేలు వరకు పెంచాలన్న ప్రధాన డిమాండ్లతో గతకొన్నిరోజులుగా వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు బుధవారం కూడా తమ నిరశనను యధావిధిగా కొనసాగించారు. ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించేంతవరకు తాము దీక్ష విరమించేదిలేదని అంగనవాడీవర్కర్లు, హెల్పర్లు తెగేసి చెబుతున్నారు. మండల సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు నేతృత్వంలో అంగనవాడి వర్కర్లు, హెల్పర్లయూనియన్ నేతలు జి.అచ్చియమ్మ, ముత్యాలమ్మ తదితరుల నేతృత్వంలో కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలోని పలువురు అంగనవాడివర్కర్లు, హెల్పర్లు ఈ నిరశనలో పాల్గొంటున్నారు.

# 20న అరకులో టిడిపి 'రా..కదలిరా'

## కార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరు కావాలి : గొలిసింగి



కొయ్యూరు, జనవరి17, ప్రభాతవార్త

ఈనెల20వ అల్లూరిసీతారామరాజు జిల్లాలోని అరకులో టిడిపి 'రా..కదలిరా' పేరుతో నిర్వహించనున్న బహిరంగసభకు మండలంలోని పార్టీకార్యకర్తలు, అభిమానులు విధిగా హాజరుకావాలని మండల టిడిపిఅధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ ఒకప్రకటనలో కోరారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు హాజరుకానున్న ఈ బహిరంగసభకు కార్యకర్తలను, అభిమానులను తరలించడానికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి పాడేరు ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి నేతృత్వంలో వాహనాలు సమకూర్చుతున్నామని, అయితే పార్టీగ్రామస్థాయి నేతలు తమ పంచాయితీకి ఎన్నెన్ని వాహనాలు కావాలో? ముందుగా చెప్పాలని మండలపార్టీ అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తోటదొరబాబు, రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి కొర్రరామమూర్తి తదితరులు కోరుతున్నారు.

# అంగన్వడీల సమస్యలుపై ప్రభుత్వ తప్పుడు ఆరోపణలు తగదు

## ఇక ఉద్యమం ఉధృతం చేస్తాం : గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రామారావు

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త



అంగన్వాడీలు తమ న్యాయమైన 11 సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన దీక్షలపై ప్రభుత్వం ఆరోసారి జరిపిన చర్చల్లో 10 సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించిన ప్రకటనలో వాస్తవం లేదని, ఐదు సమస్యల పరిష్కారానికి మాత్రమే సానుకూలంగా స్పందించిన తీరుపై గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆగ్రహం వ్యక్తం చేసారు. తప్పుడు ప్రకటనలు సరికాదని, సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రామారావు ఆరోపించారు. బుధవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో మండల యూనియన్‌అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన దీక్షలు 37 రోజుకు చేరాయి. గిరిజన సంఘ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, పాండవుల సత్యనారాయణలు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు, అంగన్వాడీల యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, నర్సివేణి, రమణి, మంగ, చిన్నమ్ములు, సుందరమ్మ, రత్నం, నాగమణి, రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మి, ఎర్రయ్యమ్మ, వీరలక్ష్మి, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకు ఇల్లు దగ్ధం



## కట్టుబట్టలతో మిగిలిన గిరిజన కుటుంబం

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో 16 తేదీ అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కతనపల్లి ముసలయ్య అనే గిరిజనుడుకి చెందిన తాటాకు ఇల్లు సర్వం కాలిపోయింది. కట్టుబట్టలతో మిగిలారు. బుధవారం విఆర్వో సంపతి నాగేశ్వరరావు ప్రమాద వివరాలను నమోదు చేసారు. రూ.1లక్ష ఆస్తినష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం తక్షణ సహాయంలో భాగంగా చెరుకుంపాలెం పంచాయతీ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు చేతులు మీదుగా 25 కిలోలు బియ్యం, రెండు కిలోలు కందిపప్పు, కిలో పంచదార, కిలో వంటనూనెలను అందించామని విఆర్వో అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదం జరిగినట్లు గుర్తించామని సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్ ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా తెలిపారు. ఆఇంటి ప్రక్కనే ఉన్న గర్రి నూకాలమ్మ అనే గిరిజన వృద్ధురాలు నివశించే తాటాకుపాక స్వలంగా కాలిందని విఆర్వో అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు. విఆర్వో సంపతి నాగేశ్వరరావు, విద్యుత్ సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ బొమ్మితి వెంకటరమణ పాల్గొన్నారు.


# 19న వట్టిగడ్డ గ్రామంలో జగన్నన ఆరోగ్య సురక్ష మెగా వైద్యశిబిరం

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామంలో ఈనెల 19 తేదీ శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ విజయ పాండురంగారావు తెలిపారు. అనారోగ్య సమస్యలుతో ఉన్నవారు ఈఆరోగ్య శిబిరానికి వచ్చి వైద్యసేవలను పొందాలని, అన్ని రకాలు వైద్యపరీక్షలను ఉచితంగా చేస్తారని యంపిడిఓ వెల్లడించారు.

# పంచాయితీల బడ్జెట్‌పై శిక్షణా కార్యక్రమాలు


రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ సమావేశ మందిరంలో రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన పంచాయతీల బడ్జెట్‌లను వినియోగంపై ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులకు మొదటి రోజు శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది, ఇంటిపన్నులు, టైడ్ నిధులను త్రాగునీరు, శానిటేషన్, అన్‌టైడ్ నిధులుతో రహదారులు, ఇతర పనులకు ఎలా ప్రణాళికా బద్ధంగా వినియోగించాలనే అంశాలపై యంఒటి శ్రీనివాస సుబ్రమణ్యం, మనోహర్‌లు వివరించారు. శుక్రవారం కూడా శిక్షణ ఉంటుందని విజయరంగారావు అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ విజయ రంగారావు, సర్పంచులు భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కుంజం జగన్నాధం, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, నల్లా సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్.5 కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక విప్లవ వీరుడు ప్రజాపిత బ్రహ్మ 55వ సంస్మరణ దినం

## ముఖ్య అతిథిగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు



విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

ప్రపంచ చరిత్రలోనే ఒక అద్భుతమైనరోజు లేఖ రాజ్ శ్రీవైష్ణుడు రాణిద్ధి చెంది సింధు హైదరాబాద్ లో స్నేరాజ్ తరుణ దంసులు ఆన్నో వంశమత, తమకు కలిగిన దివ్య సాక్షాత్కారాలు సవరం ప్రజాపిత బ్రహ్మ నా కర్తవ్య పరమైన సేతరువాత్సతయుగ పరివర్తకము నాంది పల్కిన ఏకైక మానవ వన సమాజ సంస్కర్త అని కావున జనవరి 21వ తేదీ ఆదివారం సాయంకాలం బీచ్ రోడ్డు అన్నమయ్య దగ్గర అమరజ్యోతి బుర్రకథా బృందం వారిచే పిలాశ్రా బ్రహ్మాబాబా అద్భుత పావన జాబిత చరిత్ర, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మ కుమారిస్ సంస్థ స్థాపించిన బ్రహ్మ బాబా 55వ అవ్యక్త స్మృతి వహిస్తున్న దని అన్నారు. బ్రహ్మ కుమారీస్ సంస్థ అందిస్తున్న సేవలు అమోఘం మానసిక ఒత్తిడి నుంచి బ్రహ్మకుమారీ బోధనలు విముక్తి కలుగుతుంది అన్నారు.

# ముగ్గుల పోటీలు ఆటల్లో విజేతకు బహుమతులు

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు, క్రికెట్, వాలీబాల్ పోటీలు జరిగాయి. బుధవారం దోనెలపాలెంలో బహుమతులను ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది, మహిళలు, యువకులు ఇలాంటి పోటీలు పెట్టడం మంచి కార్యక్రమమని సర్పంచ్‌ను జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అభినందించారు. ముగ్గులు పోటీల్లో 50 మంది పాల్గొన్నారు. ప్రధమ, ద్వితీయ, తృతీయస్థానంలో నిలిచిన చీమల భూమిక, వీరకోట సుబ్బలక్ష్మి, చలుమర్తి పాపయ్యమ్మలకు బహుమతులను మండల సర్పంచులు సమైఖ్య



అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు అందించారు. మరో ఏడుగురుకి నగదు, మిగతా వారికి ప్రోత్సాహ బహుమతులను సర్పంచ్ చంద్రుడు పంపిణీ చేసారు. క్రికెట్ విజేతగా నిలిచిన దోనెలపాలెం ఏ టీమ్ రూ.2,116లను కెప్టెన్ పదాల మంగేశ్వరరెడ్డి, వాలీబాల్ గొబ్బిలమడుగు టీమ్ కెప్టెన్ చలుమర్తి సింహాద్రిలకు ఎస్ఐ రఘునాధరావు అందించారు. ముగ్గులు, ఆటలుల్లో జరిగిన పోటీలను ఒక స్పూర్తిగా తీసుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలవైపు యువత వెళ్ళకుండా ఇలాంటి పోటీలను నిర్వహించడం చాలా మంచి పరిణామమని కొంగర మురళీకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, జగన్నాధపురం అసిస్టెంట్ కాకినాడ జిల్లా ఫైర్ ఆఫీసరు బంగారు ఏసుబాబు, కంచెపు గణేష్, వార్డుమెంబర్లు మైలబోయిన విజయలక్ష్మి, కేదారి వెంకటలక్ష్మి, సుంకర రాజబాబు, కన్వీనర్లు మైలబోయిన వెంకటరమణ, మైలబోయిన ప్రసాద్, చలుమర్తి రమేష్‌బాబు, పొత్తూరి నాగరాజు, ఉపాధ్యాయులు ముర్ల సత్తిబాబు, చదల మల్లేశ్వరరావు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి

మాకవరపాలెం జనవరి 17 ప్రభాతవార్త



తెలుగు సంస్కృతి సాంప్రదాయలకు నిలయమైన సంక్రాంతి పండుగ తెలుగువారికి అత్యంత ప్రీతిపాతమైన పండుగ అని శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈమేరకు సం క్రాంతి పండుగ పురస్కరించుకొని శెటిపాలెం గ్రామంలో మూడు రోజులు వివిద సాంప్రదాయ కళలైన ముగ్గులు పోటీలు క్విజ్‌పోటీలు కోకో కబ్బడ్డీ లెమన్ స్పూన్ మ్యూజికల్‌చైర్ పోటీలను నిర్వహించారు.బోగి సంక్రాంతి కనుమ మూడురోజులపాటు నిర్వహంచిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ నాయుడు చేతుల మీదగా బహుమతులు అందజేసారు.ఈసందర్భంగా మంగళవారం ముగింపు సభలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన నాయుడు ఈసందర్భంగా మాట్లాడారు. ప్రతీ ఏటా శెట్టిపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిద సాంస్కృతిక పోటీలు నిర్వహించి వారిలో సాంప్రదాయ కళలు పట్ల అశక్తి కలిగించే ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. తెలుగువారికి సంక్రాంతి పండుగను అత్యంత సాంప్రదాయ పద్దతి జరుపుకోవడంతోపాటు దూరప్రాంత్రాల్లో స్థిరపడిన వారైనా ఈపండుగకు తనచ పూర్వికులు జ్ఞాపకార్ధం నూతన దుస్తులు పెట్టేందుకు రావడం అనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు గంగరాజు మాష్టారు మాట్లాడుతూ తెలుగువారు ఇష్టమైన సాంప్రదాయ పండుగ సంక్రాంతి ఔనత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో వివిద విభాగాల్లో పోటీల్లో గెలుపెందిన విజేతలకు నాయుడు చేతుల మీదగా బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కామిరెడ్డి గంగరాజు నూకరాజులకు గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్ నాయుడు శాలువతో సత్కరించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు అచ్చియ్యనాయుడు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొండలఅగ్రహారంలో అక్రమించిన కోనేరు ప్రజలకు అంకితం చేస్తాం..

మాకవరపాలెం జనవరి 17 ప్రభాతవార్త



అన్యాక్రాంతమైన కొండల అగ్రహారం కోనేరును తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజలకు అంకితం చేస్తామని టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని కొండల అగ్రహారంలో సుర్లగౌరీశంకర్ అధ్వర్యంలో జరిగిన తెలుగుదేశంపార్టీ అత్మీయ సమావేశం జరిగింది. పార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ కొండల అగ్రహారం ప్రజలు అచారం సాప్రదాయం ప్రకారం గ్రామంలో గౌరీపరమేశ్వర్లు నిమర్జనం చేసే కోనేరు అక్రమించడం అన్యాయమన్నారు.కోర్టు తీర్పు ఇచ్చినా కొండల అగ్రహారం ప్రజలకు చెందవలసిన కోనేరును అధికారులు అప్పగించలేదన్నారు.దీనిపై వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిచిన వెంటనే అక్రమించిన కోరును స్వాధీనం చేసుకోవడం జరుగతుందన్నారు. అదే కోనేరును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి కొండలఅగ్రహారం ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని విజయ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామకమిటి అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు సుర్ల గౌరీశంకర్ మాట్లాడుతూ గ్రామంలో అత్యధికంగా ఫించన్లు మంజూరు చేయించిన ఘణత తెలుగుదేశంపార్టీదే నన్నారు.గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయిలు ఖర్చు రోడ్లు గ్రైనేజీలు నిర్మించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు వైసిపి ప్రభుత్వం వ్యతిరేక విధానంపై తీ వ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వబ్బలిరెడ్డి గోవింద సుర్ల బెన్నయ్యనాయుడు కామిరెడ్డి కొండలరావు గరిరెడ్డి బాబులు సుర్ల రామూర్తి అడిగర్ల నాయుడు చిటికల బుచ్చియ్యనాయుడు అధిసంఖ్యలో మహిళలు టిడిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి..

## రోజులు తరబడి పేరుకుపోయిన చెత్త -సీతమ్మపేటలో ఇబ్బందులు పడుతున్న జనం

గోపాలపట్నం, జనవరి 17, ప్రభాతవార్త



మహావిశాఖ 25 వార్డు పరిది సీతంపేట గణపతి ఆలయం వెనుక భాగంలో గత కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జివిఎంసి పాఠశాల ఎదురుగా చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇటీవల జివిఎంసి సిబ్బంది సమ్మె చేసిన విషయం విదితమె. అప్పటి నుంచి పేరుకుపోయిన చెత్తను సమ్మె విరమించినప్పటికి తీయకపోవడం గమనార్హం. దీనిపై స్థానిక శానిటేషన్ సిబ్బందికి సమాచారమిచ్చినా ఎవరూ స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెత్త నుంచి వస్తున్న దుర్గంధంతో పాటు క్రిమికీటకాలు పెరిగిపోతుండడంతో ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశముంది. దీనిపై జివిఎంసి ఉన్నతాధికారులు దృష్టి సారించి స్థానిక పారిశుధ్య సిబ్బందికి సూచనలిచ్చి విముక్తి కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# రూ.2.5 కోట్లతో కాలినడక వంతెన నిర్మాణం బాలల విజయం

## నాయకులకు, అధికారులకు ఎపిఎస్సీపిసిఆర్ కృతజ్ఞతలు



జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త

మధురవాడ కూడలి జాతీయరహదారిపై చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ఎదురుగా వచ్చే రెండు నెలల్లో 2.5 కోట్ల రూపాయల నిధులతో 50 అడుగుల పొడుగు, 10 అడుగుల వెల్పు 22 అడుగుల ఎత్తుతో కాలినడక వంతెన నిర్మాణానికి ప్రభుత్వం, మహా విశాఖ నగర పాలక సంస్థలు శ్రీకారం చేట్టడం బాలల విజయమని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్సీపిసిఆర్) సభ్యులు డా.గొండుసీతారాం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండిచంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే వాఏలదిమంది విద్యార్ధులు జాతీయ రహదారి దాటే క్రమంలో ఎన్నోఏళ్ళుగా చిన్నస్థాయిఉండి భారీ వాహనాల వల్ల నిత్యప్రమాదాలు,జీవన్మరణ సమస్యలు ఎదుర్కొన్న విషయం, ఈ ఫుట్‌వేర్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి , జివిఎంసి కమిషనర్ సాయిశ్రీకాంత్‌వర్మ , తీయరహదారుల రీజినల్ అధికారులు,ఢిల్లీలోలోని ఎన్‌హెచ్‌ఎఐ ఉన్నతాధికారులు, రాష్ట్ర ఉన్నతాధికారులకు పలుమార్లు ఎపిఎస్సీపిసిఆర్ నుండి ఖలు సమర్పించిన మీదట వారు స్పందించి స్థానిక విద్యార్ధులకు, బాలలకు శతశాతంఉపయుక్తంగా నిలవనున్న ఉంటుందనిఇతోధిక శ్రద్ద కనబర్చిన ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవిసుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ సాయిశ్రీకాంత్‌వర్మ, కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, స్థానిక కార్పొరేటర్ లక్ష్మి ప్రియాంక, సహచర ప్రాంత అనుబంధ కార్పొరేటర్లు,ధనిక ప్రజాప్రతినిధులకు, సిఎస్సార్ నిధులతో ర్మాణానికి ముందుకొచ్చిన ప్రకాష్ ఆర్ట్స్ ప్రోజెక్ట్స్ ప్రతినిధులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల షూర్క్షణ కమిషన్ తరుపున డా.గొండుసీతారాం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయల జయంతి

విశాఖసిటీ, జనవరి 17 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు జయంతి ని గాజువాక కృష్ణదేవరాయ కూడలి వద్ద నిర్వహించారు. సంఘం అధ్యక్షులు జెర్రిపోతుల ముత్యాలు, అధ్యక్షతన జరిగించ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తలారి వెంకటరమణ, జిల్లా కాపుసంఘం నాయకులు పాసర్ల ప్రసాద్, సిరిసపల్లి భోగేష్, ఎలుగుబంటి నరసింగరావు, పాల్గొని శ్రీకృష్ణదేవరాయ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కృష్ణదేవరాయలు 1400 శతంలో ప్రజారంజిక పాలన సాగించి ప్రజలు మన్ననులు పొందరని , అదేవిధంగా దేశంలో వేలది దేవాలయాలు నిర్మించి ,సంస్కృతి చ కళలు అభివృద్ధి ఎంతో కృషి చేసారని అన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ విగ్రహావిష్కరణ

## రాష్ట్ర టీడీకే జెఎసి దాసరి రాము, జియాని శ్రీధర్

అగనంపూడి, జనవరి 17, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు గొన్నవనిపాలెం లో స్థానిక శ్రీ అభయ ఆంజనేయ ఆలయ గ్రామ అభివృద్ధి కమిటీ, ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు జన్మదినం పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని దాసరి రాము డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ ఆవిష్కరించారు. దాసరి రాము మాట్లాడుతూ కాపు జాతి ముద్దుబిడ్డ తెలుగు భాష అవునూత్యానికి వినలేని కృషిచేసిన శ్రీకృష్ణదేవరాయలు ఆయినా తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో , విశాఖ శ్రీ సింహాద్రి అప్పన్న ఆలయములో ఎనోన ఆభరణాలు కానుక ఇచ్చిన వ్యక్తి ఆయన విగ్రహాన్ని స్థానికులు ఎంతో ఐక్యత ఏర్పాటు చేసినందుకు అభినందనులు తెలియజేశారు ఇది భావితరాలకు ఆదర్శంగా నిలబడుతుందని అన్నారు. జియాని శ్రీధర్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో అడుగుపెట్టిన మహాను భావుడు శ్రీకృష్ణదేవరాయలని ఆయన పాలల్లో చెరువులు బావులు తవ్వించి రైతాంగానికి వెన్నుముకగా నిలబడ్డారని అన్నారు. ఆయన ఆశయాలను భావితరాల కాపు యూత్ అనుసరించాలని అన్నారు. అతిధులు శ్రీకృష్ణదేవరాయ విగ్రహాన్ని వితరణ చేసిన ఇల్లపు సత్కరించారు. నిర్వాహకులు దాసరి రాముని జియాని శ్రీధర్ ని ఘనంగా సన్మానించారు. జిల్లా కాపునాడు నాయకురాలు గొన్న రమాదేశి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల కాపునాడు నాయకులు ఇందల వెంకటరమణ బలిరెడ్డి సత్యనారాయణ గవర సోమశేఖర్ కడిమి హనుమంతురావు, బుదిరెడ్డి అప్పారావు, పామల వసంతరావు కర్ణం కళావతి దాసరి వెంకట జయలక్ష్మి, శ్రీ అభయాంజనేయ స్వామి గ్రామ అభివృద్ధి కమిటీ కార్యదర్శి గుమ్మల శ్రీను కోశాధికారి ఇల్లపు శ్రీను కమిటీ ప్రతినిధులు నరేంద్ర తుమ్మల వెంకటరమణ, బొర్రమాంబ యూత కాపునాడు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెస్ట్ ఎఫిషియెన్సీ ఫీల్డ్స్‌ని అందుకున్న డీఆర్ఎం

విశాఖసిటీ, జనవరి 17 ప్రభాతవార్త



ఈస్ట్‌కోస్ట్ రైల్వే భువనేశ్వర్‌లో నిర్వహించిన 68వ రైల్వే వీక్ అవార్డు లో బెస్ట్ ఎఫిషియెన్సీ ఫీల్డ్స్‌ని డీఆర్ఎం బుధవారం అందుకున్నారు. 2022-23 లో అత్యధిక లోడింగ్‌లో మంచి ప్రతిభ కనపరచినందుకు ఈ అవార్డు స్వంతమైంది. అత్యుత్తమ పనితీరు కనపరిచిన మండలంలోని 35 మంది ఉద్యోగులు , 2గ్రూపులు, 3 అధికారులకు మెరిట్ అవార్డులు, షీల్డ్‌లను అందజేశారు. వాల్తేరు డివిజన్‌లో బెస్ట్ క్లీన్ స్టేషన్ (మేజర్ స్టేషన్ కేటగిరి) షీల్డ్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికాం , ఖుర్దా రోడ్‌తో ఆపరేటింగ్ తోపాటు సర్వే, కన్‌స్ట్రక్షన్‌లో షీల్డ్‌తో సహా వివిధ రంగాలలో పనితీరు కోసం 5 సమర్ధతా షీల్డ్‌లను అందుకుంది. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ఆయాశాలల అధికారులతో కలిసి షీల్డ్‌లను అందుకున్నారు. ఈ సంమదర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ రైల్వే అభివృద్ధి తమ విలువైన సహకారం అందించినందుకుగాను సమర్ధతా షీల్డ్‌లను పొందిన అవార్డు గ్రహీతలు విభాగాలందినీ ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను సాధించేందుకు స్పూర్తిని కొనసాగించాలని సూచించారు.

# టిపిఎల్ టోర్నమెంట్ విజేత శ్రీ వాసులైన్స్



ఆరిలోవ, జనవరి 17, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా ఐదు రోజులు పాటు జరిగిన ఎస్ఎంకెసిసి తోటగరువు ప్రీమియర్ లీగ్ (టిపిఎల్) 2024 టోర్నమెంట్‌లో శ్రీ వాసులైన్స్ విజయం సాధించి ట్రోఫీను సొంతం చేసుకుంది. గత పది సంవత్సరాలుగా తోటగరువు ప్రాంతంలో సంక్రాంతి పండుగ పురష్కరించుకొని ఎస్ఎంకెసిసి తోటగరువు ప్రీమియర్ లీగ్ (టిపిఎల్) జరుగుతున్న నేపధ్యంతో ఈ ఏడాది శ్రీవాసులైన్స్ ఫైనల్‌కు చేరుకొని కెఈ టైటన్స్‌పై తలపడి విజయం సాధించింది. విజేతగా నిలిచిన వాసు కేటరింగ్ ప్రొపైటర్ పీతల వెంకటేష్‌కు 25వేలు నగదుతో పాటు బహుమతిను అందజేశారు. అదే విధంగా రన్నర్స్‌గా నిలిచిన కెఈ టైటన్స్‌కు 15వేలు నగదు, 3, 4, 5 స్థానాలకు ట్రోఫీలను టిపిఎల్ నిర్వాహకులు చేతుల మీదుగా అందజేశారు.

# నేటి నుండి 19 వరకు ఓల్డ్‌బ్రిడ్జ్ మ్యూచువల్‌ఫండ్ సబ్స్క్రిప్షన్ కోసం తెరిచే ఉంటుంది

జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త

ఓల్డ్‌బ్రిడ్జ్ క్యాపిటల్ మేనేజ్‌మెట్ ప్రేవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసిన ఓల్డ్‌బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్, దాని తొలి ఈక్విటీ నూతన ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) ఓల్డ్‌బ్రిడ్జ్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్, గరిష్టంగా 30 స్టాక్‌లలో పెట్టుబడిపెట్టే ఓపెన్ ఎండ్ ఈక్విటీస్కీమ్ (మల్టీక్యాప్) రిచయంతో డైనమిక్ ఇండియన్ మ్యూచువల్ ఫండ్ పరిజుశమలో అడుగుపెట్టింది. ఓపెన్‌ఎండెడ్ ఈక్విటీ పథకం పెట్టుబడిదారులకు జగ్రత్తగా ఎంపిక చేసిన కంపెనీల వృద్ధి సామర్థ్యంలోఒక ప్రత్యేక అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎన్ఎఫో ఈనెల 17 నుండి 19వ తేదీ వరకు సబ్స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంటుంది. ఫండ్‌ను అనుభవజ్ఞులైన పెట్టుబడి నిపుణులు కెన్నెత్ ఆండ్రేడ్ , తరంగ్ అగర్వాల్ నిర్వహిస్తారని ఓల్డ్ ఓల్డ్‌బ్రిడ్జి క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌వ్యవస్థాపక డైరెక్టర్ కెన్నెత్ ఆండ్రేడ్ తెలిపారు.

# వినియోగదారులకు అద్భుతమైన ఆఫర్లు

జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త

భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, నియో క్యూఎల్ఇడి4కె, 8కె, ఓఎల్ఇడి, క్యూఎల్ఇడి, క్రిస్టల్ 4 యుహెచ్డీ టివిలు తనప్రీమియం, 55 అంగుళాలు, అంతకంటే ఎక్కువ పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై వినియోదారులకు అద్భుతమైన ఆఫర్లు, ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్‌లను అందించడానికి 'ది ఫ్యూచర్‌ఫెస్ట్'ని ప్రకటించింది. ' ది ఫ్యూచర్ ఫెస్ట్' అనేది గణతంత్ర దినోత్సవం రోజునఈ గణతంత్ర దిన్సోవం రోజున డాల్బీ అట్మాస్, న్యూరల్ ఎఐ కా ంటం ప్రాసెసర్, ఎఐ అప్ స్కేలింగ్‌తో సినిమాటిక్ ఆడియో విజువల్ అనుభవం యొక్క భవిష్యత్‌కు అప్‌గ్రేడ్ కావడానికి వినియోగదారులకు ఒక గొప్ప అవకాశంఇది ఈనెల31 వరకు అమలులో ఉంటుందని సామ్ సంగ్ఇండియా విజవల్ డిస్‌ప్లే బిజినెస్ విభాగ ఉపాధ్యక్షులు మోహన్‌దీప్‌సింగ్ తెలిపారు.

# భారత్ సంకల్పయాత్రకు విశేష స్పందన

జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్రకు విశేష స్పందన లభిస్తుందని, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి లక్ష్యమని బిజెపి పారిట్.కోటకో కన్వీనర్ చొక్కాకుల అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాకుల జగదీశ్వరి అన్నారు. కొత్తవలస మండలం ఉత్తరాపల్లి, ఇన్నిపాలెం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొని ప్రసంగించారు. దేశంలో అన్ని రంగాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, అభివృద్ధి చెందిన దేశంగా చేయడమే ప్రధానమంత్రిఆశయమని తెలిపారు. మేడ్ఇన్ ఇండియాలో భాగంగా మనకు కావాల్సిన వస్తువులను మనమే తయారుచేసుకునే విధంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని ప్రధాని ఆశయమని తెలిపారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు.ఉత్తరాపల్లి సచివాలయం సెక్రటరీ కె.వెంకటరావు,చిన్నిపాలెం సర్పంచ్ ఆర్.పవన్‌కుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కె.శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బౌద్దమేళా

## హాజరైన ప్రముఖులు నేడు, రేపు పలు కార్యక్రమాలు

జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త

విశాఖ బౌద్ద సంఘాల సమాఖ్య, డిస్ట్రిక్ట్ మహాబోధిసొసైటీ భౌద్దమేళాను ఈనెల 17వ తేదీన బావికొండ వద్ద ఉదయం 9 గంటలకు బుద్దవందనమ్ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ మహాభోధి సొసైటీ స్థాపితులు గునుపూడి బాబులు, బోర వేణుగోపాల్‌గౌతమ్ ఘనంగా ర్వహించారు.18వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు రామ్‌జీ ఎస్టేట్, లుంబినీహౌస్,ప్లాట్ నెంబర్ 56లో పూజా, భజన కార్యక్రమాలను డాక్టర్ జా క్షనదీప్ మహాదేరొ ద ఇంటర్నేషనల్ బుద్దిస్ట్ ధమ్మదూత్ సొసైటీ, ఏర్పాటు చేసినట్టు తెలిపారు.భోధిరత్న మహాదేరోచే ప్రధాన స్థూపం వద్ద పుష్పాంజలి, బుద్దస్థూప చైతన్య వందనములు,ధమ్మదీక్ష, ధమ్మసందేశం,మనస్సు యొక్క జ్ఞానం (నిరాడంబరంగా కాపాడుకోవాలనుకునే వారికి) పుస్తకావిష్కరణ మహా ఉపాసక పూడి గంగరాజు సయాజీ ఆశీస్సులతో అధ్యక్షులు జిల్లా మహాభోది సొసైటీ, బౌద్ద ఉపాసకులు గుణపూడిబాబులు, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో కొండ ప్రవేశద్వారం నుండి కొండపై గల ప్రదానస్థూపం వరకు 'పంచశీల శాంతి యాత్ర)కు అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు.

# పారిశ్రామిక ప్రదర్శిన సందర్శించిన డిఎస్ఎస్‌సి విద్యార్ధులు

విశాఖసిటీ, జనవరి 17 ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రదర్శన పర్యటనలో భాగంగా డిఎస్ఎస్‌సి వెల్లింగ్టన్ నుండి సుమారు 250 మంది విద్యార్ధులు , అధికారులు తూర్పు నౌకాదళ కమాండ్‌ను బుధవారం సందర్శించారు. ఈఎన్‌సీ యొక్క పనితీరు పై సమగ్రమైన సమాచారాన్ని వివరించారు. ఈ పర్యటనలో ఈస్టర్న్ ఫ్లీట్ షిప్‌లు ఐఎన్ఎస్ శక్తి, ఐఎన్ఎస్ సహ్యాద్రి ,ఐఎన్ఎస్ కవరత్తిలో వారు ప్రయాణించారు. జలాంతర్గామి, ఎయిర్ స్టేషన్ ,నేవల్ డాక్‌యార్డుతో కూడిన వివిధ భారత నావికాదళ విభాగాలను వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ దే : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లీలాకృష్ణ



వి.ఆర్.పురం, జనవరి 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ దేని, వి.ఆర్.పురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండిమెని లీలా కృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుంజా రమేష్ అధ్యక్షతన, ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లీలాకృష్ణ (నాగేంద్ర ప్రసాద్రేంద్ర ప్రసాద్) కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్‌గా నియమితులైన వైఎస్ షర్మిలకు అభినందనలు తెలిపారు. ఇదివరకు వరకు పిసిసి అధ్యక్షులుగా పనిచేసిన గిడుగు రుద్రరాజు సేవలు, పార్టీ అభివృద్ధి కోసం వారు చేసిన కృషి ఎన్నటికీ మరువలేని దన్నారు. రుద్రరాజు సేవలను గుర్తించిన అధిష్టానం వార్కి సి.డబ్ల్యు.సి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కడుపు సత్యనారాయణ, సాయిబాబా, గాంధీ, కె.దుర్గారావు, బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ మడకం సుబ్బలక్ష్మి, కుంజా శ్యామల, కారం దేవరాజు పొంద కాంత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 5 బస్సులపై కేసులు

### అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు



మాధవధార, జనవరి 17, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా నేడు ఎన్.ఏ.డి ఎన్.ఎస్.టి.ఎల్, అగనంపూడి టోల్ గేట్ వద్ద ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 5 కేసులను నమోదు చేయడం జరిగింది. ఈ నెల 13 నుంచి ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన 67 బస్సులపై కేసులు నమోదు చేశామని, ఈనెల 17 వరకు తనిఖీలు నిర్వహిస్తామని ఉప రవాణా కమిషనర్ జిసి రాజారత్నం తెలిపారు. ఈ తనిఖీలలో ఎం.వి.ఐలు హరి ప్రసాద్, ప్రవీణ్ కుమార్, మన్మోహన్, లలిత పాల్గొన్నారు.

## 1993-1994 పూర్వ విద్యార్థుల కలయిక



మునగపాక, జనవరి 17, ప్రభాతవార్త

మండల ప్రాంతం గణపర్తి హైస్కూల్ ఆవరణలో 1993-94 విద్యార్థులు ఒకే వేదికలో కలిశారు. తెలుగు పండితులు ఎం.మాధవ్ రావు, ప్రభాకరరావు, డ్రిల్ మాస్టర్ జె.బాబూరావు, హిందీ పండిట్ జె.ఈశ్వరమ్మ, సైన్సు ఉపాధ్యాయులు పద్మావతి, ప్రైవేటు టీచర్లు కాంగ్రేసుల జనార్దన్, పెంటకోట వెంకట భాస్కరరావులకు పూర్వ విద్యార్థులందరూ శాలువ కప్పి షీల్డ్‌తో సన్మానించారు. 93-94 బ్యాచ్ విద్యా విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



మాడుగుల, జనవరి 17, ప్రభాతవార్త

మాడుగులలో సంక్రాంతి సందర్భంగా భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మోదకొండమ్మ శతకం పట్టు వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భోగి పండుగ నాడు గాలిపటాల పోటీలు. మాడుగుల మాజీ సర్పంచ్ మండల జయ శ్యామలరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మాడుగులలో కరోనా సమయంలో అనేక రకాలుగా సేవలు అందించిన పదిమంది ఆశా కార్యకర్తలకు భాగంగా పసుపు కుంకుమ చీర జాకెట్లు అందించి సత్కరించారు. అనంతరం మండల స్థాయిలో షటిల్ టోర్నమెంట్లో పొంగలిపాక. మాడుగుల టీములు మొదటి రెండు మూడు బహుమతులు సాధించడంతో వారికి బహుమతులు అందించారు. సందర్భంగా చిన్నారులకే సంప్రదాయ దుస్తుల ప్రదర్శనతో పాటు పాటల పోటీలు పద్యాలు చిన్నారుల నృత్యాలు నీతి వాక్యాలు లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు తెలుగు సంక్రాంతి విశేషాలు గురించి మాట్లాడడంతో మాడుగుల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాలను జయప్రదం చేశారు. అనంతరం కనుమ పండగ నాడు మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలకు ముందుగా మాడుగుల సర్పంచ్ యద్ద కళావతి, ఉప సర్పంచ్ శ్రీహరి శ్రీనివాసరావు, మండల సతీష్, తవ్వ సన్యాసయ్య శెట్టి, కోడూరు కొండలరావు మస్తాన్, ముమ్మ బుచ్చయ్య చౌదరి, భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో శివయ్య స్కూలు వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్, విజ్ఞాన్ స్కూలు, ఆర్.సి.ఎం పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థుల ప్రదర్శించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఉపాధ్యాయులు బొమ్మిశెట్టి సూరిబాబు, వరలక్ష్మి కుమార్తెలు, భవ్య భావన, వీరిద్దరి దేశభక్తి గేయాలు ఆలపించారు. ఉపా టీచర్ మనుమరాలు కే.నిత్య, బొండా సత్యారావు మనుమరాలు జ్యోత్స్న భవదారిణి చేసిన కూచిపూడి భరతనాట్యం నృత్యాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వినస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు కృష్ణం వందే జగద్గురు దశావతారాలు పాటకు విద్యార్థులు రకరకాల వేషాలు ధరించడంతో అందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అలాగే శివయ్య స్కూలు. శ్రీ విజ్ఞాన్ స్కూలు. ఆర్.సి.ఎం పాఠశాల. జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల రకరకాల సంక్రాంతి పాటలతో నృత్యాలు చేస్తూ సంక్రాంతి కళ తీసుకువచ్చారు. వీరందరికీ భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాలువాలు కప్పి అమ్మవారి మెమెంటో అందించి ఘనంగా సత్కరించారు. గత పది సం.గా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భారతనిర్మాణ సేవ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## సీఎం జగన్ సారథ్యంలో గ్రామసీమలకు జీవన క్రాంతి : డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

### బైలపూడి గ్రామ మౌళిక సదుపాయాల కల్పన కోసం రూ.20 లక్షలు మంజూరు



చీడికాడ, జనవరి17, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బైలపూడి గ్రామంలో పర్యటించిన డిప్యూటీ సిఎం బూడి ముత్యాల నాయుడికి గ్రామస్తులు హారతులతో ఘనస్వాగతం పలికారు. 345 గృహాలను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి లబ్దిదారులకు సువివరంగా వివరించారు. గ్రామంలో 60 మంది లబ్దిదారులకు జగనన్న గృహాలు మంజూరు కాగా జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటైతో భాగంగా రూ.90 లక్షలు మంజూరు చేసి అదనపు నీటి అవసరాల నిమిత్తం 90 వేల లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాల ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనం ద్వారా రూ.23,48,40,998 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని తెలిపారు. -గ్రామ పర్యటనలో భాగంగా ప్రతి ఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు తెలుసుకున్నారు. సిఎం జగన్ సారథ్యంలో గ్రామసీమల్లో జీవన సమతుల్యత ఏర్పడిందని డిప్యూటీ సియం తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా అందుకున్న నగదును ఏమి చేస్తున్నారని ఒక అన్నను మంత్రి అడగగా చెల్లులకు బంగారు ఆభరణాలు చేయించుకున్నానని తెలిపింది. ప్రతి ఒక్కరు సీఎం జగన్ పాలనలో చాలా సంతోషంగా ఉన్నామని పింఛను సహా అన్ని గడప గడపకు వాలంటీర్లు అందజేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఎస్సి కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి ఎస్సి సామాజిక భవనం నిర్మాణంపై ఆరా తీశారు. గ్రామంలో రామాలయం నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బైలపూడి గ్రామ మౌళిక సదుపాయాల కల్పన కోసం రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని గ్రామంలో రూ.43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన్నాన్ని, రూ.23.94 లక్షల వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షల వ్యయంతో వైయస్సార్ గ్రామీణ హెల్త్ క్లినిక్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. మండల జెడ్పిటిసి కురచా జయమ్మ, లాలం జానకి, పార్టీ అధ్యక్షులు రాజబాబు, వివిధ విభాగాల అధ్యక్షులు స్వామి నాయుడు, మండల, గ్రామస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎరకాలమ్మ తీర్థం



మాడుగుల, జనవరి 17, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం రైవాడ గ్రామం శ్రీశ్రీశ్రీ ఎరకాలమ్మ తీర్థం కార్యక్రమంనకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు దర్శించుకొన్నారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వారాది అప్పారావు, చల్లా శ్రీను, చల్లా రామకృష్ణ,వారాధి కృష్ణ, వాండ్రాసు రాము, వాండ్రాసు సత్యారావు, సానబోయిన అప్పారావు, ఎడ్ల పవన్, విరోధి శివ, తోండారపు అప్పారావు, తొండారపు నాయుడు, పైలా నాయుడు, పైలా యువసేన అధ్యక్షులు గట్టెర్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

మాడుగుల, జనవరి 17, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం ఎన్.గజపతినగరం గ్రామంలో వైస్సార్సీపీ పార్టీ నుండి తెలుగు దేశం పార్టీలోకి గవిరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో సర్పంచ్ కుమారుడు సింకి రాజేష్‌తో 5 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. బొడ్డు సింహాద్రిప్పుడు, కుంది దేముడు, కుంది గంగునాయుడు, తదితరులు చేరడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కృష్ణులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు గంధం జగన్, పెద్దాడ రమణ, సోమిరెడ్డి గోవిందా, వెంకటరావు, మాజీ ఎంపీటీసీ అప్పలనాయుడు, ఎన్.జి.నగరం గ్రామ అధ్యక్షులు పాచిల కృష్ణ, బొడ్డు అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సర్వసభ్య సమావేశం



మాడుగుల, జనవరి 17, ప్రభాతవార్త

మాడుగుల మండలం వాసవి క్లబ్ సర్వసభ్య సమావేశం బుధవారం శ్రీ మోదకొండమ్మ వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. మణికంఠ అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్లబ్ నూతన కమిటీ ఎన్నుకున్నాము. అధ్యక్షుడిగా రావాల కాంతారావు అన్నపగడ్డి శ్రీనివాసరావు కోటాధికారి పుటా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవిగా డైరెక్టర్ శ్రీనివాస్ రావు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు ఐపిసి శ్రీనాథ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్లబ్ ప్రతినిధులు నాచు గునయ శెటి మల్లికార్జున రావు మోహన్ రావు ఈ సందర్భంగా అతిధులు కొత్త కమిటీ సభ్యులు సత్కరించారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలి

### ఎస్మా రద్దు చేయాలి -అఖిల పక్ష రాజకీయ పార్టీలతో రాష్ట్ర బంద్ చేస్తాం

### -రౌండ్ టేబుల్ సమావేశంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స



పాడేరు, జనవరి17, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలు పెంచాలి, ఎస్మా జీఓ నెం.2ను రద్దు చేయాలని లేక పోతే అఖిల పక్ష రాజకీయ పార్టీలతో రాష్ట్ర బంద్ చేస్తాం మని సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా కార్యదర్శి పి.అప్పల నర్స రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. పాడేరు జిల్లా కేంద్రంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ అధ్వర్యంలో సి.పి.ఎం పార్టీ పాడేరు మండల కార్యదర్శి ఎల్.సుందరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమానికి సంఘీబావం తెలుపుదాం- జగన్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ఖండిద్దాం అనే పేరుతో సిపిఎం పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పి అప్పలనరస తీర్మానం ప్రవేశపెట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ మొండి వైఖరి వల్ల అంగన్వాడీ కార్యకర్తల సమ్మె చేస్తున్నారని, సమస్యలను పరిష్కరించడం జగన్‌కు చిత్త శుద్ధి లేదని అన్నారు. సంక్రాంతి పర్వదిన వంటి పండగ రోజుల్లో కూడా నడిరోడ్డులో నిరాహార దీక్షలు చేస్తూ సమ్మె కొనసాగించలా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి సాగిందని రాష్ట్ర చరిత్రలో ఏనాడు పండగ సందర్భంగా ఇబ్బంది పెట్టిన పరిస్థితి లేదని అన్నారు. జగన్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. భవిష్యత్తులో లబ్ధిదారులు, ప్రజాసంఘాలు, ఇతర రాజకీయ పార్టీలతో సహకారం తీసుకొని అంగన్వాడి పోరాటానికి ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. నిజాయితీ లేని చర్చలతో సమస్య పరిష్కారం కాదని అన్నారు. జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంవల్లనే ఈ రాష్ట్రంలో ప్రజలు అశాంతి కారణమైందని అంగన్వాడి సమ్మె కొనసాగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఖరితోనే సాగుతుందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన షోకాజు నోటిష్, ఎస్మా చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు అంగన్వాడీ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పండన్న మాట్లాడుతూ మహిళల పట్ల సీఎం జగన్కు ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సిపిఐ జిల్లా సమితి నాయకులు అమర్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రతిపక్షాలు ప్రోత్సహిస్తున్నాయని అనడం సమంజసం కాదని అన్నారు. జనసేన సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సింహాద్రి, శ్రీను సుబ్రమణ్యం బాలకృష్ణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు, కార్మికుల పాల్గొన్నారు.

## 21న పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం

### ముగ్గుల పోటీలు -అమ్మవారి పల్లకీ సేవ ఊరేగింపు



పాడేరు, జనవరి17,ప్రభాతవార్త

ఈనెల 21న ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్యప్రజల ఇలవెల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అలయకమిటీ అధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహచలం నాయుడు పేర్కొన్నారు. అమ్మవారి సంక్రాంతి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించడం, అలాగే భక్తులకు అమ్మవారు ప్రత్యేక దర్శనం ఉంటుందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 3.30గం.కు కాపు సంక్షేమ సేవా సంఘం సహకారంతో అమ్మవారికి సారె సమర్పణ, ఊరేగింపు కార్యక్రమం, 4.30ని.కు అమ్మవారి పల్లకీ సేవ (ఊరేగింపు) కార్యక్రమంలో థింశా నృత్యాలు, బాణా సంచా కాల్చుతూ నెల వేషాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. అలాగే అమ్మవారి ఆలయం ఓపెన్ అడిటోరియం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. సంక్రాంతి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం అవరనలో ఉదయం 10 గం.ల నుంచి ముగ్గులు పోటీలునిర్వహించ నున్నామని ఈ పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ నగదు బహుమతి అరు వేల రూపాయలు, ద్వితీయ బహుమతి నాలుగు వేలరూపాయలు, తృతీయ బహుమతి మూడువేల రూపాయలు అందజేయనున్నామని ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం తెలిపారు.సంక్రాంతి తీర్థ మహోత్సవాలు ఆలయ కమిటీ చైర్ పర్సన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్వర్యంలో జరగనున్నాయని కావునా అమ్మవారి భక్తులు,అన్నివర్గాల ప్రజలు ఈ సంక్రాంతి తీర్థ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన కార్యదర్శి సింహాచలం నాయుడు విజ్ఞప్తి చేశారు.

## పర్యాటక కేంద్రాలకు పోటెత్తిన జనం




### కిక్కిరిసిన వంజంగి హిల్స్, కొత్తపల్లి జలపాతం

పాడేరు,జనవరి17,ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా వరుస సెలవులు కావడంతో అల్లురిజిల్లా పరిధిలో ఉన్న పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వివిధ రాష్ట్రలు, వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది పర్యాటకులు పాడేరు ఏజెన్సీకి తరలి రావడంతో పర్యాటక ప్రదేశాలు కళకళలాడాయి. పాడేరు ప్రముఖ పర్యాటక ప్రదేశం వంజంగి మేఘాల కొండను తిలకించడానికి వేలాది మంది పర్యాటకులు బుధవారం తెల్లవారు జామునే రావటంతో మేఘాల కొండ అంతా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. వంజంగి మేఘాల కొండపై ప్రకృతి ప్రసాదించిన మంచు దృశ్యాలు, అలాగే కొండల మధ్యనుంచు మంచు మేఘాలు వెళుతున్న దృశ్యాలు చూపరులను కట్టిపడేస్తాయి. అలాగే ఈ కొండపై మరొక ఆకర్శమైన దృశ్యం మంచు మేఘాల నుంచి సూర్యుడు చేల్చు కుంటూ వచ్చే సూర్య కిరణాలు ఎంతగానో ఆకర్షిస్తూ ఉన్నాయి.ఈ దృశ్యాలను తిలకించే పర్యాటకులు ఉబ్బితబ్బిబ్బులై వింత అనుభూతి పొందుతున్నారు. ఇటు వంటి అందమైన దృశ్యాలు దేశంలో ఎక్కడకు వెళ్ళినా చూడలేమని ఇది కేవలం వంజంగి మేఘాల కొండకే సాధ్యమని పర్యాటకులు తమ అనుభూతిని వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజు ఒక్క రోజే సుమారు ఐదు వేలమంది పర్యాటకులు వంజంగి మేఘాల కొండను చూసేందుకు వచ్చిఉంటారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పర్యాటకులు రద్దీతో పాడేరు కాన్వెంట్ రోడ్డు నుంచి వంజంగి మేఘాల కొండవరకు వాహనాలు కిక్కిరిసి ఉన్నాయి. అలాగే జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతం తిలకించడానికి వేలాది మంది పర్యాటకులు వివిధ ప్రాంతాల నుంచి తరలి రావడంతో జలపాత ప్రదేశం అంతా పర్యాటకులతో. కిక్కిరిసి పోయింది.ప్రకృతి ప్రసాదించే జలపాతం అందాలను తిలకిస్తూ పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు. జలపాతం వద్ద చిన్నా పెద్దా మహిళలు స్నానాలు చేస్తూ కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేస్తున్నారు. అలాగే తాజంగి, చెరువులవెనం మంచు దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు వేలాది మంది రావడంతో ఈ ప్రదేశం అంతా పర్యాటకులతో సందడిగా మారింది. దీంతో పాడేరు ఏజెన్సీ రహదారులన్నీ వాహనాలు రాకపోకలతో రద్దీగా మారింది.

## బైబిల్ సోసైటీ అఫ్ ఇండియా నూతన కమిటీ ఎన్నిక



పాడేరు,జనవరి17,ప్రభాతవార్త

అల్లూరి సీత రామరాజు జిల్లా పాడేరులో బుధవారం, బైబిల్ సొసైటి అఫ్ ఇండియా పాడేరు బ్రాంచి స్థానిక గుడివాడ వీధిలో గల కారుణ్య ప్రార్ధన మందిరంలో బిషప్ దైవకృప అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. బైబిల్ సోసైటీ అఫ్ ఇండియా పాడేరు బ్రాంచి ప్రెసిడెంట్ గా పి.డేవిడ్ రాజు, వైస్ ప్రెసిడెంట్‌గా జాన్ పెడ్రిక్, సెక్రటరీగా జి.రామారావు, జాయింట్ సెక్రటరీగా ఎస్.పాపిడి రావు, ట్రెసరర్‌గా బి.ఎలీషా రావు, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా ఎం.బూసన్ రావు, వి.ఇశ్రాయేల్ రాజు, వి.మత్య రాజు, వి.జోషి, అడ్వైసర్స్‌గా ఆర్.జాన్, సి.హెచ్ దైవకృప, సి.హెచ్. బుచ్చయ్య ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో బైబిల్ సొసైటి అఫ్ ఇండియా, ఏ.పి.ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఆదివాసీ ప్రభావిత పదం సంస్థ డైరెక్టర్ డి.ఈనాక్, పాడేరు పాస్టర్ పెలోసిప్, యూ.సి.వై.ఏ.సభ్యులు, వివిధ సంఘాల పాస్టర్‌లు, క్రైస్తవులు పాల్గొని, యేసు ప్రభువు ప్రేమ, ప్రవర్తన, విలువలను బోధించారు.

## శిల్పారామంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు

పీఎం పాలెం, జనవరి 17, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు సంక్రాంతి సంబరాలు-2024 ముగింపు సందర్భంగా మీనాక్షి కూచిపూడిడాన్స్ అసోసియే షన్ విశాఖపట్నం వారిచే ప్రత్యే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శించ బడ్డాయని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## అరకు టిడిపి రా.. కదలి రా బహిరంగ సభను విజయవంతం చేయండి

### జనసేన ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య



పాడేరు,జనవరి17,ప్రభాతవార్త

ఈ నెల 20న అరకులో జనసేనపార్టీ మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ నాయకులురా... కదలిరా.. అంటూ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారని నియోజక వర్గ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. కావునా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తకు వీర మహిళలు, జనసైనికులు, జనసేన పార్టీ ఇన్‌చార్జీలు, సమన్వయకర్తలు, పాడేరు నియోజక వర్గంలో జనసైనికులు, వీర మహిళలు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నివర్గాల ప్రజలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి టిడిపి రా కదలి రా అరకు బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య పిలుపు నిచ్చారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జనవరి 17, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తేరువుపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ జగన్ అన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు దీర్ఘకాలిక వైద్యం అందక ఇబ్బంది పడుతున్న వారికి ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రెండో విడత ప్రారంభించడం నాణ్యమైన వైద్యం అందరికీ అందుబాటులోకి తెచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండలరావు కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో గృహవాసుల సమస్యలపై మున్సిపల్ డిఈ వీరయ్య పరిశీలన



యలమంచిలి, జనవరి 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో రామ్‌నగర్ సమీపంలో గల టిడ్కో గ్రూప్ హౌస్‌లో సమస్యలపై నివాసితుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ డిఈ వీరయ్య బుధవారం పర్యటన చేసి ప్రతి బ్లాక్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు, మంచినీరు వాల్స్ రిపేర్లు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలు అన్నీ సంబంధిత సచివాలయం అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. టిడ్కో మెయింటెనెన్స్‌లో ఉన్న ఇంటర్నల్ ప్రాబ్లంస్ అన్ని టిడ్కో ఇంజనీర్లకు ఫోన్ చేసి సత్వరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం టౌన్ ప్లానింగ్ సెక్రటరీ మణిదీప్, సిబ్బంది శ్రీకాంత్ శానిటరీ సిబ్బంది, వాటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది స్వర్గీయ కెవి స్వామికు ఘన నివాళులు



గాజువాక జనవరి 17, ప్రభాతవార్త

న్యాయవాది వృత్తికే వన్నె తెచ్చిన ప్రముఖ న్యాయవాది కె వి స్వామి మన మధ్య లేకపోవడం బాధాకరం అని ప్రముఖులు పేర్కొన్నారు. బుధవారం గాజువాక క్లబ్‌లో ఏర్పాటు చేసిన కె.వి స్వామి సంస్కరణ సభలో మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, పాల్గొని కె.వి స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక మంచి న్యాయవాది నీ కోల్పోయిందని అన్నారు. కె.వి.స్వామి టిడిపి లీగల్ సెల్లో అనేక సేవ లను అందించారని అన్నారు. ప్రతీది నిస్వార్థ సేవలతో కె.వి.స్వామి పనిచేసే వారని అన్నారు. గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, విశాఖ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగాను న్యాయ సేవలను అందించారని అటువంటి ఒక మంచి న్యాయవాదిని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, గాజువాక బార్ అసోసియేషన్ న్యాయ వాదులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి



గాజువాక జనవరి 17,ప్రభాతవార్త

గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుధాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలలో కబడ్డీ ఆటను, వైఎస్సార్సీపీ 67వ వార్డ్ ఇంచార్జ్ మాజీ డీసీఎంఎస్ పల్లా చినతల్లి, పెంటారావు విచ్చేసి మంత్రిపాలెం సచివాలయం, కోట నరవ సచివాలయం జట్లను పరిచయం చేసుకొని ఆటను ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా చినతల్లి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. అనంతరం ఇరు జట్లు మధ్య జరిగిన పోటిలో మంత్రిపాలెం జట్టు కోటనరవ జట్టుపై 11 పాయింట్ల ఆధిక్యం సాధించి గెలుపొందిన టీంకు చినతల్లి అభినందించడం జరిగింది.

## మండల తెలుగు యువత పదవికి పార్టీకి పిక్కి రాంబాబు రాజీనామా..!



నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

మత్స్యకార నాయకుడు టిడిపి తెలుగు యువత మండల శాఖ అధ్యక్ష పదవికి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మండల తెలుగు యువత అధ్యక్షులు పిక్కి రాంబాబు స్థానిక విలేకరులకు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20సం.గా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తగా పనిచేస్తూ మత్స్యకారుల సమస్యలపై యువకుల సమస్యలపై పనిచేస్తూ వచ్చానని ఆ విధంగా సమస్యలు పరిష్కారానికి పార్టీ అధిష్టానం సహకరిస్తూ వచ్చిందని చెప్పారు. ప్రధానంగా 20సం.లు పాటు పార్టీలో ప్రజలకు సేవ చేసే విషయంలో సహకరించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లతోపాటు గ్రామ పార్టీ నాయకులకు మండలంలో ఉన్న ఉన్న ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ తన వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సానుభూతిపరుడుగా కొనసాగుతానే తప్ప ఏ పార్టీలో చేరే ప్రసక్తే లేదని అన్నారు. రాజయ్యపేట గ్రామ ప్రజల రక్షణ కోసం భవిష్యత్తులో కష్టపడి పనిచేస్తానని చెప్పారు.

## ముగ్గుల పోటీలకు విశేష స్పందన...

### వచ్చిన మహిళలను అభినందించిన సర్పంచ్ సురేష్ వర్మ ....



నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

మండలంలోని నెల్లిపూడి గ్రామంలో సంక్రాంతి కనుమ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మండలంలోని నెల్లిపూడి ఊరు శివారులో ఉన్న రామ మందిర ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు పెద్దఎత్తున తరలివచ్చిన మహిళలు వారి వారి స్థాయిలను బట్టి ముగ్గులు వేసి గ్రామస్తుల మన్నలను పొందారు. ఈ పోటీలకు గ్రామ పెద్దలైన కురుందాసు ప్రకాష్, ధోని శ్రీను, రాజేష్, కురందాసు నానాజీ, తిరుమల రాజు రమాదేవి, ఉప సర్పంచ్ గణేష్, మోహనరావు, కొల్లి శ్రీను, తిరుమలరాజు వెంకటరాజు, ఎంపీటీసీ సభ్యులు తంగేళ్ల కృష్ణ తదితరులు నుంచి విశేష స్పందన లభించింది. పెద్దఎత్తున మహిళలు పాల్గొని ఎవరు సామర్థ్యాన్ని బట్టి వారు ముగ్గులు వేశారు. ప్రతి ముగ్గురు క్షుణ్ణంగా పరిశీలించిన అందరిని అభినందించారు. సచివాలయం వద్ద సంక్రాంతి సందడి కనిపించింది. ఆడుతూ పాడుతూ నృత్యాలు చేస్తూ చిన్నారులు అలజడి చేశారు. మొట్టమొదటిసారిగా ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ సురేష్ వర్మ, వైకాపా నాయకులు కురుందాసు నానాజీల చేతుల మీదుగా ముగ్గులు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ వర్మ మాట్లాడుతూ ఇటువంటి సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా నిలిచిన నెల్లిపూడి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.



## నోటీస్ ఉపసంహరించుకోవాలి

నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

తమకు ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకోవాలని అంగన్వాడి వర్కర్స్ డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్వాడి వర్కర్స్ తమకు ఇచ్చిన నోటీసుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తామంతా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే, సమస్యలు పరిష్కరించకుండా నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, యూనియన్ నాయకులు కవిత, లక్ష్మీ రాజ్యం, మంగలక్ష్మీ, రమణమ్మ, జయ, ఆర్‌వి కె.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిపిడిపీపై నక్కపల్లిలో శిక్షణ



నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

మండల స్థాయిలో జిపిడిపిపైన శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు ఎండిఓ వి.శ్రీనివాసరావు, కార్య నిర్వహణ అధికారి దెందుకూరి సీతారామరాజులు సంయుక్తంగా బుధవారం తెలిపారు. ప్రాధాన్యత కలిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలో ఉన్న పంచాయితీ కార్యదర్శులతోపాటు సచివాలయముల సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది పాల్గొనాలని కోరారు. మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఎవరైనా గైర్హాజరైన తగు చర్యలు తీసుకోబడతాయని చెప్పారు.

## టెస్టు మ్యాచ్ కోసం జోరుగా..

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 2 నుంచి 6వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరగనున్న భారత్ , ఇంగ్లండ్ జట్ల మధ్య 2వ అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ కోసం అన్ని రకాల టికెట్లు ఆఫ్‌లైన్, ఆన్ లైన్‌లో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్ గోపినాధ్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ లో టికెట్ల విక్రయంపై బుధవారం ఒక ప్రతికలో తప్పుడు వివరాలతో ప్రచురితమైన వార్తను ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఆన్‌లైన్ టికెట్లు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభించినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో రెండు రోజుల్లో 3వేల టికెట్ల విక్రయం నేటీఎం యాప్ లేదా ఇన్‌సైడర్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా రెండు రోజుల్లోనే 3వేల టికెట్లు విక్రయించాము ఆన్‌లైన్‌లో ఒక రోజు మ్యాచ్ కోసం రూ. 100రూ. 200 రూ.300 రూపాయలు 500విలువ చేసే టికెట్లు అదేవిధంగా సీజన్ మొత్తానికి (5రోజులకు కలిపి) రూ. 400, రూ. 800, రూ. 1000 విలువ చేసే టికెట్లు అందుబాటులో ఉన్నాయి రూ. 1,500 టికెట్లు ఆన్‌లైన్‌లో అయిపోయినప్పటికి ఆఫ్‌లైన్ ద్వారా విక్రయించే కౌండర్లలో కొనుగోలు చేయొచ్చని తెలిపారు. ఆప్షన్ ఎంచుకోవాలి ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసేవారు ఇన్‌సైడర్.ఇన్ వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే అందులో సీజన్ పాస్ డే టికెట్లకు సంబంధించి రెండు ఆప్షన్లు కన్పిస్తాయి సీజన్ టికెట్లు కావాలనుకునేవారు సీజన్ పాస్ ఆప్షన్ రోజు వారీ టికెట్ల కోసం డే ఆప్షన్ ఎంచుకోవాలని సూచించారు. 26వ తేదీ నుంచి ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు టెస్టు మ్యాచ్ కోసం ఆన్‌లైన్ ఈనెల 15వ తేదీ నుంచి టికెట్లు విక్రయాలు ప్రారంభించామని ఆఫ్‌లైన్ ద్వారా ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏవీడీసీఏ క్రికెట్ స్టేడియం 26నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల లో టికెట్లు అందుబాటులో ఉంటాయని ఏసీఏ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాధ్‌రెడ్డి వెల్లడించారు. విక్రయించేందుకు అందుబాటులో ఉంచిన టికెట్ల వివరాలు విక్రయించేందుకు అందుబాటులో ఉంచిన టికెట్ల వివరాలు విక్రయించేందుకు 13, 382 టికెట్లు అందుబాటులో ఉంచాము అని ఆన్‌లైన్ విక్రయించేందుకు ఉంచిన ధరల వివరాలు రోజుకు రూ.100ప్లస్ సీజన్ కు రూ. 400 2,000, రోజుకు రూ. 200ప్లస్ సీజన్ కు రూ. వేయి, రోజుకు 300ప్లస్ సీజన్ కు రూ. 1000 2,500, రోజుకు రూ. 500ప్లస్ సీజన్‌కు రూ.1,500 400 మొత్తం 5,90 ఆఫ్‌లైన్‌లో విక్రయించేందుకు కేటాయించిన ధరల వివరాలు రోజుకు రూ.100ప్లస్ సీజన్‌కు రూ.800 330, రోజుకు 300ప్లస్‌సీజన్ కు రూ.1000 1,903 రోజుకు రూ. 500ప్లస్ సీజన్ కు రూ. 1,500 309 మొత్తం 4,632 రోజుకు రెండు వేల మంది చొప్పున ఐదు రోజులకు 10,000 మంది విద్యార్థులకు ఉచిత ఎంట్రీ ఇస్తాము. అయితే విద్యార్థులు ఐడీ కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలి క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రాయితీపై టికెట్లు...రాష్ట్రంలోని 2,850 మంది క్రికెట్ క్లబ్ క్రీడాకారాలకు రాయితీపై టికెట్లు రాష్ట్రంలోని 2,850మంది క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు రాయితీపై రూ. 250లకు ఐదు రోజుల పాటు మ్యాచ్‌ను తిలకించే అవకాశం కల్పించాము దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా లోయర్ పెవిలియన్ సీజన్ టికెట్లను విశాఖలో కేవలం రూ. 1500లకు అందుబాటులో ఉంచినట్లు ఏసీఏ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాధ్‌రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం దేశంలోనే ...

7వ పేజీ తరువాయి..

విజయవాడకి పెద్ద ఆకర్షణగా నిలుస్తుందన్నారు. ఈ విగ్రహం చరిత్రలో నిలిచే విధంగా అధికారంలో రాగానే సీఎం జగన్ శ్రీకారం చుట్టి 2024లో పూర్తి చేయడం మంచి పరిణామన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో దళితులకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించేందుకు డాక్టర్ అంబేద్కర్ కృషి చేశారో, అదే విధంగా సీఎం జగన్ రాష్ట్రంలో కొనసాగిస్తున్నారన్నారు. నాలుగు సంవత్సరాల ఎనిమిదినెలలు కాలంలో దళిత, బడుగు వర్గాల అభివృద్ధికి సీఎం జగన్ శక్తివంచనలేకుండా కృషి చేశారని ఆయన చెప్పారు. నవరత్నాలు వంటి సంక్షేమ పథకాల కార్యక్రమాలు రూపొందించి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈనెల 20 తర్వాత ఈ స్మృతివనం అందరికీ అందుబాటులో ఉండనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన విజఙప్తి చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పాల్గొంటారని ఆయన తెలిపారు.

## జనసేనలోకి కొణతాల !?

7వ పేజీ తరువాయి..

చేస్తానని కూడా కొణతాల స్పష్టంచేసినట్లు సమాచారం. ఇదీఇలా ఉండగా, ఉత్తరాంధ్రలో సీనియర్ నాయకుడుగా, మంచి వ్యక్తిగా గుర్తింపు ఉంది. బీసీ (గవర)సామాజిక వర్గానికి చెందిన కొణతాల రామకృష్ణ 1989 నుంచి 1996 వరకు అనకాపల్లి ఎంపీగా, 1991నుంచి 1996 వరకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుల కన్వీనర్‌గా కొణతాల వ్యవహరించారు. 2004 నుంచి 2009 వరకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో వాణిజ్యపన్నులు, ఎక్సైజ్, న్యాయ తదితర శాఖలకు మంత్రిగా కొణతాల పనిచేశారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం వైఎస్సార్‌సీపీలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 2014 సార్వత్రిక ఎన్నికల అనంతరం వైసీపీకి రాజీనామా చేసి రాజకీయాలకు దూరంగా ఉంటూ 2019 ఎన్నికల్లో టీడీపీకి మద్దతు ఇచ్చారు. అప్పటి నుంచి ఉత్తరాంధ్ర సమస్యలపై పోరాడుతున్నారు. ఉత్తరాంధ్ర చర్చావేదిక తరుపున సమస్యలపై సదస్సులు, సమావేశాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు.విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటు, వెనుకబడిన ఉత్తరాంధ్ర , రాయలసీమ ప్రాంతాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఢిల్లీ కూడా ఉద్యమాలు చేపట్టారు.

## మళ్లీ వీసీగా ప్రసాద్ రెడ్డి

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి**

ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీగా మళ్లీ పీవీజీడీ ప్రసాద్ రెడ్డికే వరించింది.రెండోదఫా వీసీగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.2019 నవంబర్ 24న వీసీగా బాధ్యతలు చేపట్టి గత ఏడాది నవంబరు 24తో గడువు పూర్తిఅయింది. దీంతో అప్పటి నుంచి ఇన్‌ఛార్జి వీసీగా రెక్టార్ ఆచార్య సమత వ్యవహరిస్తున్నారు. వీసీని ఎంపికచేయడానికి ప్రభుత్వం రెండు నెలలు కిందటే ముగ్గురు సెర్చికమిటీసభ్యులను నియమించింది. సెర్చి కమిటీ మూడు పేర్లను ఎంపిక చేసి ప్రభుత్వానికి ఇటీవల పంపించింది. సెర్చి కమిటీ ఆచార్య ప్రసాద్ రెడ్డి, ఆచార్య రామోహ్మనరావు, ఆచార్య రమణరావు పేర్లను సూచించింది.ఈ ముగ్గురులో ఆచార్యప్రసాద్ రెడ్డికే మళ్లీ వీసీగా నియమించడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సంబంధిత ఫైలు గవర్నర్‌కు వెళ్లింది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించడం వెనువెంటనే ఉత్తర్వులు జారీ కావడం జరిగింది.గతంలో ఏడాదిన్నర ఇన్‌ఛార్జి వీసీగా, ఆతర్వాత మూడేళ్ల వీసీగా ప్రసాద్ రెడ్డి చేపట్టారు. మళ్లీ మూడేళ్ల వరకు వీసీగా ప్రసాద్ రెడ్డి కొనసాగుతారు. విశ్వవిద్యాలయంలో చేరిన నాటి నుంచి నాయకత్వ లక్షణాలకు కలిగిన ఆచార్య ప్రసాద్ రెడ్డి వర్శిటీలో పలు పదవులను చేపట్టారు. వర్శిటీ రిజిస్ట్రార్‌గా 2008 నుంచి 2011 , 2011 నుంచి 2012 వరకు రెక్టార్‌గా, 2019 నుంచి వీసీగా బాధ్యతలను చేపట్టారు. ఎయు ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ డైరెక్టర్‌గా, యోగాకేంద్రం కేంద్రం సంచాలకులుగా, ఐఎఎస్ఈ ప్రిన్సిపాల్‌గా సేవలు అందించారు. తాను పనిచేసిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించి, విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఉద్యోగాల కల్పనకు కృషి చేశారు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. అంతేకాకుండా ఇటీవల ఎయును సందర్శించిన నాక్ నిపుణుల బృందం డబుల్ ప్లస్‌పాటు 3.74 సీజీపిఏ స్కోర్‌ను అందించడంలో ఆచార్య ప్రసాద్ రెడ్డి కృషి ఉంది. జాతీయ స్థాయిలో ఏయును మొదటి మూడు విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నాక్ స్కోర్‌తో నిలిపారు. ఇదీ ఇలా ఉండగా, ఈ సందర్భంగా ఆచార్య ప్రసాద్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఎయు రిజిస్ట్రార్‌ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డి ఆచార్య కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు జి.శశిభూషణరావు, కె.శ్రీనివాసరావు, వై.రాజేంద్రప్రసాద్ తదితర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకృష్ణదేవరాయల సేవలు చిరస్మరణీయం

**విశాఖసిటీ, జనవరి 17 ప్రభాతవార్త**

సామ్రాజ్యాన్ని అద్భుతంగా పరిపాలన ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు సేవలు చిరస్మరణీయమని జీవీఎంసీ డిప్యూటి మేయర్ జియాని శ్రీధర్ కొనియాడారు. ఎన్ఏడి కాకాని నగర్‌లో ఉన్న నావల్‌డాక్‌యార్డ్ ఉద్యోగుల సంఘం (కేటిబి అసోసియేషన్) భవనంలో బుధవారం కృష్ణదేవరాయల జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కృష్ణదేవరాయలు పరిపాలన సువర్ణాక్షరాలతో నిలిచిపోయారన్నారు. కృష్ణదేవరాయలు అపరదానకర్ణుడి గా చరిత్రలో శాశ్వతంగా మిగిలిపోయారన్నారు. కృష్ణ దేవరాయలు 1516 లో సింహచలం, దేవస్థానం సందర్శించి అక్కడ తన విజయాలను గుర్తుగా విజయస్థూపం ఏర్పాటు చేశారని చెప్పారు. అసోషియేషన్ అధ్యక్షులు బుత్తుల చిరంజీవి , కార్యదర్శి వి.భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత కృష్ణదేవరాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దాసరి తేజ, సన్యాసిరావు ,ఎల్.కృష్ణరావు, బిఎస్‌నాయుడు, శ్రీనివాసరావు, రామకృష్ణ , కంపర సత్తిబాబు, కాకాని నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జగన్ దళిత ద్రోహి

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**

జగన్ దళిత ద్రోహి అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అప్పులు ఉన్నాయి అంబులెన్స్ లు మాత్రం లేవని అన్నారు. గిరిజన ప్రాంతంలో డోలి మోత తప్పడం లేవని అన్నారు. టిడిపి ప్రభుత్వం హాయాంలో ఫిడర్ అంబులెన్స్ ఏర్పాటు చేసాం వాటిని మూల పడేసారు వైసీపీ వచ్చాక వైద్య రంగం నెల చూపులు చూస్తోందన్నారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతంలో మృతి చెందిన మృతదేహాన్ని డోలి తీసుకుని వెళ్తున్నారు. చాలా బాధాకరమైన విషయం రాష్ట్రంలో పాలకులకు మానవత్వం ఉందా అని ప్రశ్నించారు. జగన్ దళిత ద్రోహి అంబెద్కర్ విగ్రహం 125ఏర్పాటు చేస్తున్నారు. మంచిదే దళితులు మీద ప్రేమ కేవలం విగ్రహం వరకే ఐదేళ్ల నుంచి ఒక్కసారి కోడికత్తి కేసులో సాక్షిగా హాజరుకావడానికి ఈ సీఎం కు ఖాళీ లేదా అని దుయ్యబట్టారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరి చేశారు. నిందితుడు అనంతబాబును ఆ వ్యక్తిని సీఎం నేరుగా పక్కన కూర్చో బెట్టుకుంటున్నారు. కోడి కత్తి కేసులో శ్రీనివాస్ రేపు జైల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు. దళితులు అంతా చూస్తునే ఉన్నారు. రేపు ఎన్నికల్లో ఈ వైసీపీ కి ఘోరి కట్టడానికి సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు.

## మిలాన్ 2024 వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**

నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వరకు రెండు ఫేజ్‌లుగా జరగనున్న మిలాన్ 2024 వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున సూచించారు. స్థానిక వీఎంఆర్డిఏ సమావేశ మందిరంలో నేవీ ఎయిర్ పోర్టు, పోర్ట్ అథారిటీ, కస్టమ్స్ రెవెన్యూ వీఎంఆర్డిఏ జీవీఎంసి , పోలీసు, పర్యాటక శాఖ అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా మిలాన్ 2024 ఇన్‌చార్జి నేవల్ కమోడో సిరజ్ అజాద్ 12వ ఎడిషన్ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 19నుంచి 23వ తేదీ వరకు సీ ఫేజ్ మిలాన్ 2024కార్యక్రమాలు జరుగుతాయిన దీనికి దేశ విదేశాల నుంచి అతిధులు విచ్చేస్తున్నారని వివరించారు. ఉపరాష్ట్రపతి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారని అన్నారు. 50వ విదేశీ నౌకలు, 40వరకు ముద్ద నౌకలు సబ్ మెరైన్లు మిలాన్ వేడుకల్లో భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 18,19వ తేదీనవిదేశీ ప్రముఖుల నగరానికి విచ్చేస్తారని పేర్కొన్నారు. 121వ తేదీ నుంచి ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని దానిలో భాగంగా 21వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి విచ్చేస్తున్నారని వెల్లడించారు.నేవల్ ఆడిటోరియం సముద్రికలో 21న హార్బర్ ఫేజ్ వేడుకలు ప్రారంభమవుతాయని సిరజ్ ఆజాద్ వివరించారు. అలాగే కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేతుల మీదుగా నేవల్ బేస్‌లో అదే రోజు సాయంత్రం మిలాన్ విలేజ్ ప్రారంభోత్సవం కూడా ఉంటుందన్నారు. 22వ తేదీన ఉపరాష్ట్రపతి విచ్చేస్తున్నారని నేవల్ ఆడిటోరియం సముద్రికలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. అదే రోజు సాయంత్రం బీచ్ వేదికగా జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విచ్చేసి వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ విశ్వాఖ వేదికగా ఫిబ్రవరి 19నుంచి 23వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హార్బర్ ఫేజ్ మిలాన్ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని ఆధికారులకు సూచించారు. అతిధులకు నగరంలో పలు పర్యాటక ప్రాంతాలను చూపించాలని సంబంధిత ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. సమావేశంలో కమోడో రాజ్‌నీష్ శర్మ, పలువురు నేవీ కమాండర్లు లెఫ్టినెంట్ కమాండర్లు డీసీపీ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ డీఎఫ్ వో, వీఎంఆర్డిఏ సెక్రటరీ జీవీఎంసీ ఈఈ, మత్స్య శాఖ జేడీ సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

**అనకాపల్లి, జనవరి 17, ప్రభాతవార్త**

రక్తదానం చేయడం ఒకరికి ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి చెప్పారు. బుధవారం సామాజిక సమతా సంకల్పం మహోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్త దానం చేశారు. రక్తదానం చేసినట్లయితే మన శరీరంలో రక్తం తగ్గకపోగా కొత్త రక్తం చేకూరుతుందన్నారు. ఆరోగ్యవంతులైన వారందరూ రక్తదానం తప్పక చేయాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్ రాజ్ రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ హేమంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు డిఆర్‌డిఏపిడి శచీదేది ఏపిడి డైజీ సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలకు దారితీస్తున్న మద్యం నాణ్యతపై హోంమంత్రికి విజ్ఞప్తి

7వ పేజీ తరువాయి..

ఈ విషయాన్ని హైలైట్ చేసారన్నారు. దీనికాపీ ఇక్కడ జతచేసినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఇదే పరిస్తితి కొనసాగుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి ఎటువంటి ముఖ్యమైన చర్యలు తీసుకోలేదని, నేను మీకు హృదయపూర్వకంగా అభ్యర్థిస్తు ఎపిలోని డిస్టిలరీలు కఠినమైన నాణ్యతకు గురవుతాయని నిర్ధారించడానికి జోక్యం ఆరోగ్యమంత్రిత్వశాఖ సులభతరంచేసిన ఆశ్చర్యకరమైన తనిఖీల ద్వారా తనిఖీలు, అదనంగా నేనుకోరుతున్నానన్నారు. అధికనాణ్యత , సురక్షితమైన మద్యం ఉత్పత్తికి హామీ ఇవ్వడానికి మీరు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యంపై తక్కువ దు ష్ప్రభావాలతో తయారీ ప్రక్రియపై లోతైన అధ్యయనం నిర్వహించిన తర్వాత, నేను వ్యక్తిగతంగా కూడా అనేక మంది వ్యక్తులు కాలేయ సిర్రోసిస్‌తో భాధపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించారు. నిరంతరం భాధలు, దురదృష్టకర మరణాలకుదారితీస్తుందన్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడం , సురక్షితమైన మద్యం ఉత్పత్తిని సాధించడం అంటే ప్రీమియం నాణ్యత ముడిపదార్థాల వాడకాన్ని నిర్ధారించడం, అధిక నాణ్యత గల శుద్ధిచేసిన నీటిని ఉపయోగించడం, అత్యాధునిక స్వేధనం అమలు, పరికరాలు అధునాతన సౌకర్యాలు, అత్యాధునిక ప్రమాణాలు, అత్యున్నత స్థాయి శుద్ధీకరణ పరికరాలను చేర్చడం ముఖ్యమని, భద్రతను మరింత మెరుగుపరచడానికి, ప్రస్తుత రసాయన/సింథటిక్ రంగును భర్తీ చేయడం అత్యవసర, సేంద్రీయ ప్రత్యామాన్నయాలతో రుచినిచేచ ఏజెంట్లు,క్యాన్సర్ అంశాలనుతొలగించడం కాలేయం, మూత్రపిండాలకు ముప్పు.ఆంధ్రప్రదేశ్లో మద్యం త్యంత ఖరీదైంది అయినప్పటికి, ఆంధ్రద్రేశ్‌లో మద్యం అత్యంత ఖరీదైంది. లీటరుకు కేవలం 20 రూపాయల చొప్పున ఉత్పత్తిచేయబడి, అధిక ధరలను అమ్ముదవుతుంది. లీటరుకు 600 నుంచి 800 రూపాయలు, కలుషితాలు విషపూరిత పదార్థాలతో నిండి ఉంటుంది. కఠినమైన దృవీకరణ, అమలుకోసం భాధ్యత వహించే కేంద్ర సంస్థను ఏర్పాటు చేయమని మిమ్మల్ని వేడుకోండి నాణ్యత ప్రమాణాలు, తద్వారా విస్తృతమైన హాని, ప్రాణనష్టాన్ని నివారించడం చాలా మంది అమాలకుల కుటుంబాలు తమ బ్రెడ్ విన్నర్ల నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి.పిల్లలను అనాధలుగా వదిలివేస్తున్నాయి.తల్లులు, తంతులో మీ జోక్యం అవసరమని విజ్ఞప్తిచేస్తున్నానని సాగి కాశీ విశ్వనాధరాజు అన్నారు.

## వాసుపల్లి, ఆయన విద్యాసంస్థలపై...

**విశాఖసిటీ, జనవరి 17 ప్రభాతవార్త**

విద్యాలయంలో అక్రమంగా మద్యం పంపిణీ చేసిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేవాసుపల్లి గణేష్‌కుమార్ పై విద్యాశాఖ, ఎక్సైజ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం ఒక హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలలో మద్యంసీసాలు, కోళ్ళను విద్యార్థులతో పంపిణీ చేయించడంపై ఆయన మండి పడ్డారు. విద్యాచట్టాలను ఉల్లంగించి చీప్‌లికర్‌ను పంపిణీ చేయడం ఎమిటని ఈ రాష్ట్రంలో ఇప్పటికే మద్యంపై ఎన్నో అభియోగాలు ఉన్నాయని ఆయన చెప్పారు. మద్యం సీసాలు పట్టుకొని వెళ్ళాలని వాట్సప్ గ్రూప్‌లో మెసేజ్‌లు నడిపారని ఆయన ఆరోపించారు. ఆయన ఒక డిఫెన్స్ కాలేజీ నడుపుతున్నారని తాను ఒక త్రివిదల సిపాయినని చెప్పిన వ్యక్తి ఇటువంటి కార్యక్రమాలు చేయటం ఏమిటని వారు అసలు ఎంత నిబద్దతతో ఉంటారో అని అన్నారు. వాసుపల్లి, ఆయన విద్యాసంస్థలపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేసారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఎన్నికల ముందు ఇటువంటి తాయిదాలు పంచడం ఏమిటని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులతో ఆయన మందుసీసాలు పంపిణీ చేయటం పై అభ్యతరం వ్యక్తం చేసారు. దక్షిణంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని గత పది ఏళ్ళగా ఒక సమస్యపై కూడా ఆయన పోరాటం చెయ్యాలేదని సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆరోపించారు. విలువలను వదిలిన వ్యక్తి విద్యార్థులతో మద్యంసీసాలు పంపిణీ చేయడం వలన వారి తల్లిదండ్రులకు ఎటువంటి సమాదానం చెప్పుతారు అని ఆయన ప్రశ్నించారు. మరికొంత మంది కార్పొరేటర్లు, వార్డుస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మద్యం నాణ్యతల కుంభకోణంపై సిబిఐ, ఈడి విచారణ జరిపించాలి

**జగదాంబ, జనవరి 17,ప్రభాతవార్త**

ఎపిలో అధికార వైఎస్సార్సీపి పార్టీ చౌకగా మద్యం విక్రయిస్తు ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతుందని మద్యంపై నాణ్యత, తనిఖీ, దృవీకరణ కోసం తమను అభ్యర్థిస్తూ ప్రజలకు మేలుచేసే విధంగా గతంలో వైఎస్సార్సీపి ప్రభుత్వం ఇచ్చిన హామీకి విరుదద ంగా చేయడం , చౌకైన అమ్మకాల ద్వారా ఆదాయ ఉత్పత్తిపై దృష్టి పెట్టడం మద్యం సేవించి ఆంధ్రప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మున్సుఖ్ లక్ష్మణ్ మాండవీయకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి విజ్ఞప్తిచేసారు.ఎపిలోని 5.3 కోట్ల జనాభాలో సుమారు 1.2కోట్ల మంది వ్యక్తులు కమం తప్పకుండా మద్యం సేవించాలి, దురదృష్టవశాత్తు, ఈ వ్యక్తులు పోషకాహార లోపం, రక్తహీనత రోగనిరోధక శక్తి బలహీనపడి, వారు చౌకఅయిన మద్యంకోసం రోజుకు సుమారు 200 రూపాయలు ఖర్చు చేస్తున్నారు.ఆదాయంలో ఎక్కువ భాగం ప్రాథమిక మనుగడ అవసరాలకు కేటాయిస్తున్నారని, మద్యం వినియోగం తప్ప మరేదైనా వారు ఈమద్యంకొఓనుగోలు, ఇది కొక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుడి లీటరుకుసుమారు 15 రూపాయలధర లీటరుకు 600 నుంచి 800 రూపాయలు. ప్రస్తు మద్యం తయారీప్ర క్రియలో ఈస్ట్‌తో మొలాసిస్ కిణ్వప్రక్రియ ఉంటుంది. పునర్వినియోగపరచబడిన ఆత్మఉత్పత్తి. సరిదిద్దబడిన ఆత్మలో అనేక హానికరమైన భాగాలు ఉన్నాయి. ఇది మానవ వినియెగంకోసం సురక్షితం కాదు. ఈ ఆత్మనీరుజోడించబడుతుంది. ఆకర్షణీయమైన రుచి, రంగు ఏజెంట్లు, ఉపయోగించిన ముడిపదార్థాల నాణ్యత, ఉపయోగించిన యంత్రాలు , అలాగే రుచి, రంగుపదార్థాలు, చాలా తక్కువ ణ్యాత కలిగి ఉంటాయి.సింథటిక్‌రసాయనాలు వీటిని కూడా వినియోగిస్తున్నారని ఆరోపించారు.అనేక కొత్త బ్రాండ్లు ప్రవేశపెట్టబడ్డాయి. అన్ని డిస్టిలరీలు ఇప్పుడు నాయకుల యాజమాన్యంలో ఉన్నాయి. లకపార్టీ నుంచి మద్యం అమ్మకాలుప్రభుత్వ సంస్థలచే గుత్తాధిపత్యం చేస్తున్నాయని, లావాదేవీలు నగదు రూపంలో మాత్రమేజరుగుతాయన్నారు. గణనీయమైన ధర వ్యత్యాసం కారణంగా, అనధికార మద్యం అమ్మకాలు అధికంగా ఉన్నాయి, వాస్తవ అమ్మకాలు సంవత్సరానికి 55వేలు మరియు 65,000కోట్ల మధ్య ఉంటాయని అంచనా, 30,000కోట్ల రూపాయలు మాత్రమే అధికారికంగా నివేదించబడ్డాయని ఆరోపించారు. మిగిలిన మొత్తాన్ని ఈ నాయకులు నగదుగా జేబులో పెట్టుకుంటారని, ఎందుకంటే బిల్లులు జారీ చేయబడవని ఆరోపించారు. ఈ ఉత్పత్తు వినియోగం క్యానర్‌మాత్రమే కాదు, మద్యపానానికి కూడా దారితీసుందని, నరాలవ్యాధి, కాలేయసిర్రోసిస్, అధిక రక్తపోటు, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు అనేక అనారోగ్యసమస్యకు దారితీసి దీనివల్లయువకులువిషాధకరంగాప్రాణాలు కోల్పోయరని, లక్షలాది మంది తీవ్రమైన ఆరోగ్యసమ స్యల కారణంగా శక్తిహీనులుగా, జీవశ్చవాలుగా మారుతున్నారని , నేను కూడా ఆసుపత్రులను సందర్శించి వైద్యులతో మాట్లాడనని వారిలో ఎక్కువ మంది ఆందోళన వ్యక్తం చేసారు.అన్ని మద్యం నాణ్యతను అంచనా వేయడానికి నిపుణుల బృందాన్ని పంపమని నేను మిమ్మల్ని దయతో అభ్యర్థిస్తున్నానని పురందేశ్వరి విజ్ఞప్తిచేసారు. ఈ మొత్తం కుంభకోణంపై సిబిఐ, ఈడి విచారణకు మేము విడివిడిగా వాదిస్తున్నాం, ఈ విషయంలో మీరు కూడా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పురందేశ్వరి విజ్ఞప్తిచేసారు.

# ప్రఖ్యాత నగరం ... విజాగపట్నం

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**

పూర్వం విజాగపట్నం అని పిలుస్తారు. దీనిని వైజాగ్, విశాఖ లేదా వాల్టెయిర్ అని కూడా పిలుస్తారు. అతిపెద్ద భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మెట్రోపాలిటన్ నగరం. ఇది తూర్పు కనుమలు, బంగాళాఖాతం తీరం మధ్య ఉంది. ఇది చెన్నై తర్వాత భారతదేశంలోని తూర్పు తీరంలో రెండవ అతిపెద్ద నగరం. దక్షిణ భారతదేశంలో నాల్గవ అతిపెద్ద నగరం. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద ఎంపిక చేయబడిన ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు స్మార్ట్ సిటీలలో ఇది ఒకటి, విశాఖపట్నం జిల్లాకు ప్రధాన కేంద్రం. ఇది 2016 నాటికి భారతదేశ స్థూల దేశీయోత్పత్తికి తొమ్మిదవ-అతిపెద్ద సహకారి. విశాఖపట్నం చరిత్ర క్రీస్తుపూర్వం 6వ శతాబ్దం నాటిది. ఇది ఆంధ్ర శాతవాహనులు, వేంగి, పల్లవ, తూర్పు గంగా రాజవంశాలచే పాలించబడింది. విశాఖపట్నం ఒక పురాతన ఓడరేవు నగరం, ఇది మధ్యప్రాచ్యం, రోమ్‌తో వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది. ఓడలు ఓపెన్ రోడ్ల వద్ద లంగరు వేయబడ్డాయి. విశాఖపట్నం తీరం నుండి చిన్న మసులా పడవల ద్వారా రవాణా చేయబడిన సరుకుతో లోడ్ చేయబడ్డాయి. తూర్పుగోదావరి జిల్లా భీమేశ్వర దేవాలయం శాసనాలలో వైజాగపట్నం వ్యాపారి గురించిన ప్రస్తావన అందుబాటులో ఉంది. 12వ శతాబ్దంలో, వైజాగపట్నం ఒక గిల్డ్ ద్వారా నిర్వహించబడే పటిష్టమైన వాణిజ్య పట్టణం. యూరోపియన్ శక్తులు చివరికి నగరంలో వాణిజ్య కార్యకలాపాలను స్థాపించాయి. 18వ శతాబ్దం చివరి నాటికి ఇది ఫ్రెంచ్ వలస పాలనలోకి వచ్చింది. 1804లో ఈస్ట్ ఇండియా కంపెనీకి చేరింది. ఇది 1947లో భారత స్వాతంత్ర్యం వచ్చే వరకు బ్రిటిష్ వలస పాలనలో ఉంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆంధ్రా వైద్య కళాశాల, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ, దామోదరం సంజీవయ్య సహా రాష్ట్రంలోని కొన్ని ప్రసిద్ధ కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థలకు ఈ నగరం నిలయంగా ఉంది. నేషనల్ లా యూనివర్శిటీ, ఇండియన్ మారిటైమ్ యూనివర్శిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ. విశాఖపట్నం భారత నౌకాదళ తూర్పు నౌకాదళ కమాండ్‌కు ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుంది. నగరం సౌత్ కోస్ట్ రైల్వే జోన్ జోనల్ ప్రధాన కార్యాలయంగా కూడా పనిచేస్తుంది. ఈ నగరం భారతదేశంలోని తూర్పు తీరంలో ఉన్న పురాతన నౌకాశ్రయం, ఏకైక సహజ నౌకాశ్రయానికి నిలయం. విశాఖపట్నం పోర్ట్ భారతదేశంలో ఐదవ రద్దీగా ఉండే కార్గో పోర్ట్. ఈ నగరం ఒక ప్రధాన పర్యాటక కేంద్రం, దాని బీచ్‌లు, పురాతన బౌద్ధ ప్రదేశాలు, చుట్టుపక్కల ఉన్న తూర్పు కనుమల సహజ వాతావరణానికి ప్రసిద్ధి చెందింది. దీనికి సిటీ ఆఫ్ డెస్టినీ, జువెల్ ఆఫ్ ది ఈస్ట్ కోస్ట్ అని మారుపేరు ఉంది. 2020 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్ ప్రకారం, 1 మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో ఇది భారతదేశంలో తొమ్మిదవ పరిశుభ్రమైన నగరం. 2020లో ఇది వరల్డ్ స్మార్ట్ సిటీ అవార్డుల లివింగ్ అండ్ ఇన్‌క్లూజన్ విభాగంలో ఫైనలిస్ట్‌గా నిలిచింది. 31 జనవరి 2023న, ఈ నగరం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా మారుతుందని ప్రకటించారు. నగర రాష్ట్రాల పేరు వెనుక స్థానిక నమ్మకం, 4వ శతాబ్దానికి చెందిన ఒక రాజు ఉన్నాడు, అతను తన తీర్థయాత్రలో లాసన్స్ బే వద్ద ఆగి, వైశాఖానికి అంకితం చేయబడిన ఆలయాన్ని నిర్మించాడు. అది సముద్రంలో మునిగిపోయింది. కానీ ఆలయానికి పేరు వచ్చింది. పరిష్కారానికి. అటువంటి ఇతర పేర్లు, కులోతుంగపట్నం, చోళ రాజు కులోత్తుంగ పేరు పెట్టారు. ఇషాకపట్నం, ఒక ముస్లిం సెయింట్, సయ్యద్ అలీ మదానీ (ఇషాక్ మదానీ) ఆధారంగా భారతదేశంలో ఈస్టిండియా కంపెనీ పాలనలో, ఈ నగరం వైజాగపట్నం అనే పేరుతో పిలువబడింది. శివారు వాల్టెయిర్ అనేది బ్రిటీష్ వలస ప్రభుత్వం ఉపయోగించిన పేరు నుండి తీసుకోబడిన మరొక పేరు. విజగపట్నం పశ్చిమ యూరోపియన్ వర్ణమాలలో విశాఖపట్నం అని కూడా వ్రాయవచ్చు. ఈ పేరు ప్రముఖంగా వైజాగ్‌గా కుదించబడింది. పద్దెనిమిదవ శతాబ్దం చివరిలో జిల్లాలో బ్రిటిష్ వలస పాలన ప్రారంభ రోజుల నుండి ఈ రూపం వాడుకలో ఉంది. దీనిని ఇప్పటికీ స్థానికులు కూడా వైజాగ్ అని పిలుస్తారు. అయితే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, ప్రజలు దీనిని విశాఖపట్నం అనే భారతీయ పేరుతో పిలవడం ప్రారంభించారు. విశాఖపట్నం చరిత్ర 6వ శతాబ్దం వరకు విస్తరించి ఉంది మరియు 4వ శతాబ్దపు నాటి పాణిని, కాత్యాయన రచనలు వంటి పురాతన గ్రంథాలలో నగరం ప్రస్తావనను పొందింది. చారిత్రాత్మకంగా కళింగ ప్రాంతంలో భాగంగా పరిగణించబడుతుంది. ఇది మధ్యయుగ కాలంలో వేంగి రాజ్యం, పల్లవ, తూర్పు గంగా రాజవంశాలచే పాలించబడింది. ప్రస్తుత నగరాన్ని 11వ, 12వ శతాబ్దాలలో చోళ రాజవంశ రాజు కులోత్తుంగ నిర్మించినట్లు పురావస్తు రికార్డులు సూచిస్తున్నాయి. 15వ శతాబ్దంలో విజయనగర సామ్రాజ్యం స్వాధీనం చేసుకునే వరకు నగరంపై నియంత్రణ తమిళనాడులోని చోళ రాజవంశం, ఒడిషా, గజపతి రాజ్యం మధ్య హెచ్చుతగ్గులకు లోనైంది. యూరోపియన్ శక్తులు చివరికి నగరంలో వ్యాపార ప్రయోజనాలను ఏర్పరచాయి. 18వ శతాబ్దం చివరిలో విశాఖపట్నం ఫ్రెంచ్ పాలనలోకి వచ్చింది. ఈ నగరాన్ని ఆంధ్ర రాజులు వేంగి, పల్లవులు పాలించారు. ఈ నగరానికి శ్రీ విశాఖ వర్మ పేరు పెట్టారు. రాధ, విశాఖ ఒకే రోజున జన్మించారని, సమానంగా అందంగా ఉన్నారని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ విశాఖ సఖి ఎనిమిది ప్రధాన గోపికలలో రెండవ అతి ముఖ్యమైన గోపిక. ఆమె రాధా, కృష్ణుల మధ్య సందేశాలను తీసుకువెళుతుంది. అత్యంత నిపుణుడైన గోపిక దూత. ఒక ఆంధ్ర రాజు తన వంశ దైవమైన విశాఖకు నివాళులర్పించేందుకు ఆలయాన్ని నిర్మించాడని స్థానికులు నమ్ముతారు. దీంతో ఇప్పుడు ఆర్‌కే బీచ్ సమీపంలో సముద్రపు నీటిలో మునిగిపోయింది. మరొక సిద్ధాంతం ఏమిటంటే, దీనికి విశాఖ అనే బుద్ధుని శిష్యురాలు పేరు పెట్టారు. తరువాత దీనిని కుతుబ్ షాహీస్ (1571-1674), జైపూర్ రాజ్యం (1535-1571) మరియు (1674-1711), మొఘల్ సామ్రాజ్యం (1711-1724), నిజాం (1724-1757) మరియు ఫ్రాన్స్ (1757-1765) ముందు పాలించారు. 1765లో బ్రిటిష్ వారిచే బంధించబడింది. యూరోపియన్ శక్తులు చివరికి నగరంలో వ్యాపార కార్యకలాపాలను స్థాపించాయి మరియు విశాఖపట్నం 18వ శతాబ్దం చివరిలో ఫ్రెంచ్ వలస పాలనలోకి వచ్చింది. 1804 వైజాగపట్నం యుద్ధం తర్వాత బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ విశాఖపట్నంను స్వాధీనం చేసుకుంది మరియు ఇది 1947లో ఉత్తర సర్కార్లలో భాగమైన భారత స్వాతంత్ర్యం వరకు బ్రిటిష్ వలస పాలనలో ఉంది. క్రీస్తుపూర్వం ఐదవ శతాబ్దంలో, విశాఖపట్నం ప్రాంతం కళింగ భూభాగంలో భాగంగా ఉందని, ఇది గోదావరి నది వరకు విస్తరించిందని హిందూ గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రాంతంలో లభించిన అవశేషాలు ఈ ప్రాంతంలో బౌద్ధ సామ్రాజ్యం ఉనికిని కూడా రుజువు చేస్తున్నాయి. కళింగ ఆ సమయంలో జరిగిన అత్యంత రక్తపాత యుద్ధంలో అశోకుడి చేతిలో భూభాగాన్ని కోల్పోయాడు. ఇది అశోకుడిని బౌద్ధమతాన్ని స్వీకరించడానికి ప్రేరేపించింది. విశాఖపట్నం చుట్టూ పురాతన బౌద్ధ ప్రదేశాలు ఉన్నాయి, వీటిలో చాలా వరకు ఇటీవల త్రవ్వకాలు జరిగాయి. ఈ ప్రాంతంలో బౌద్ధమతం, వారసత్వాన్ని వివరిస్తాయి. పావురాళ్లకొండ (పావురం కొండ) విశాఖపట్నం నుండి 24 కిమీ (15 మైళ్ళు) దూరంలో భీమిలికి పశ్చిమాన ఉన్న కొండ. ఇక్కడ కనుగొనబడిన బౌద్ధ స్థావరం మొదటి శతాబ్దం నుండి రెండవ శతాబ్దం, వరకు ఉన్నట్లు అంచనా వేయబడింది. కొండపై (ఇది తీర రేఖను విస్మరిస్తుంది) వర్షపు నీటిని సేకరించేందుకు 16 రాక్-కట్ సిస్టెర్న్‌లు ఉన్నాయి. గోపాలపట్నం, తాండవ నదిపై, ఇటుక స్థూపాలు, విహారాలు, కుండలు, ఇతర బౌద్ధ కళాఖండాలతో చుట్టుముట్టబడిన గ్రామం. 1907లో బ్రిటీష్ పురావస్తు శాస్త్రవేత్త అలెగ్జాండర్ రియా 2,000 సంవత్సరాల పురాతన బౌద్ధ క్షేత్రమైన శంకరంను వెలికితీశారు. శంకరం" అనే పేరు సంఘారామం (ఆలయం లేదా మఠం) నుండి వచ్చింది. విశాఖపట్నంకు దక్షిణాన 40 కిమీ (25 మైళ్ళు) దూరంలో ఉన్న దీనిని స్థానికంగా బొజ్జన్నకొండ అని పిలుస్తారు. ఇది ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్యమైన బౌద్ధ క్షేత్రం. బౌద్ధమతంలోని మూడు ప్రధాన పాఠశాలలు (హీనయాన, మహాయాన, వజ్రయాన) ఇక్కడ అభివృద్ధి చెందాయి. ఈ సముదాయం ఏకశిలా స్థూపాలు, రాక్-కట్ గుహలు, ఇటుక నిర్మాణాలకు ప్రసిద్ధి చెందింది. ప్రాథమిక స్థూపం మొదట్లో రాతితో చెక్కబడి ఇటుకలతో కప్పబడి ఉంది. త్రవ్వకాల్లో మొదటి శతాబ్దం %జజు% నుండి చారిత్రాత్మక కుండలు మరియు శాతవాహన నాణేలు లభించాయి. లింగాలకొండ వద్ద, కొండపై విస్తరించి ఉన్న వరుసలలో రాతితో కత్తిరించిన ఏకశిలా స్థూపాలు కూడా ఉన్నాయి. ఈ విహారం సుమారు 1,000సం.లు చురుకుగా ఉంది. సమీపంలోనే మరొక బౌద్ధ క్షేత్రం, బొజ్జన్నకొండ, గుహల రాతి ముఖంపై చెక్కబడిన బుద్ధుని అనేక చిత్రాలు ఉన్నాయి. లిగలమెట్ట వద్ద వందలాది రాతితో చేసిన ఏకశిలా స్థూపాలు కొండపై విస్తరించి ఉన్నాయి. ఇతర బౌద్ధ ఆకర్షణలలో ఒక అవశేష పేటిక, మూడు చైత్య మందిరాలు, వోటివ్ వేదికలు, స్థూపాలు మరియు వజ్రయాన శిల్పాలు ఉన్నాయి.

బావికొండ విశాఖపట్నం నగరానికి ఈశాన్యంగా 15 కిమీ (9.3 మైళ్ళు) దూరంలో ఉన్న ఒక కొండపై ఉన్న ముఖ్యమైన బౌద్ధ వారసత్వ ప్రదేశం. ఇక్కడ బౌద్ధ నివాసం 16 హెక్టార్ల ఫ్లాట్ టెర్రస్ ప్రాంతంలో గుర్తించబడింది. బౌద్ధమతం యొక్క హీనయన పాఠశాల 3వ శతాబ్దం. 3వ శతాబ్దం మధ్య మఠంలో అభ్యసించబడింది బావికొండ మొత్తం బౌద్ధ సముదాయం అవశేషాలను కలిగి ఉంది, ఇందులో మూడు దశలకు చెందిన 26 నిర్మాణాలు ఉన్నాయి. ఇక్కడ దొరికిన ఒక పాత్రలో భద్రపరచబడిన ఎముక ముక్క బుద్ధుని మృత దేహానికి చెందినదని నమ్ముతారు. బావికొండ అనే పదానికి తెలుగులో అర్థం బావుల కొండ. బావికొండ పేరుకు తగినట్లుగానే వర్షపు నీటి సేకరణకు బావులున్న కొండ. ఇది విశాఖపట్నం నుండి 15 కిమీ (9.3 మైళ్ళు) దూరంలో ఉంది మరియు ఇది ఒక ముఖ్యమైన బౌద్ధ క్షేత్రం.

1982 నుండి 1987 వరకు జరిపిన త్రవ్వకాల్లో శేషాచల పేటికలతో కూడిన మహాచైత్యంతో సహా బౌద్ధ స్థాపన వెల్లడైంది. స్పష్టత అవసరం ఒక పెద్ద విహార సముదాయం, అనేక పవిత్ర స్థూపాలు, రాతి స్తంభాల సమాజం, దీర్ఘచతురస్రాకార మందిరాలు మరియు రెఫెక్టరీ. ఈ ప్రదేశం నుండి స్వాధీనం చేసుకున్న కళాఖండాలలో రోమన్ మరియు శాతవాహన నాణేలు మరియు కుండలు మూడవ శతాబ్దం. ఒక పాత్రలో ఎముక ముక్క (పెద్ద మొత్తంలో బూడిదతో) కనుగొనబడింది, ఇది బుద్ధుని అవశేషాలు అని నమ్ముతారు. బావికొండ ప్రాంతం ఆసియాలోని పురాతన బౌద్ధ క్షేత్రాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇది ఒకప్పుడు దక్షిణ భారతదేశంలో ఉన్న బౌద్ధ నాగరికతను గుర్తు చేస్తుంది మరియు ఇండోనేషియాలోని బోరోబుదూర్‌ను కూడా గుర్తు చేస్తుంది.

విశాఖపట్నం నుండి 16 కిమీ (9.9 మైళ్ళు) దూరంలో తొట్లకొండ, కొండపైన ఉన్న బౌద్ధ సముదాయం. స్థానికంగా తొట్లకొండ అని పిలువబడే మంగమారిపేట కొండపై ఉన్న బౌద్ధ సముదాయం విశాఖపట్నం నుండి విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డులో 16 కిమీ (9.9 మైళ్ళు) దూరంలో ఉంది. దాని ఆవిష్కరణ తర్వాత (ఏరియల్ సర్వే సమయంలో), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1978లో 48 హెక్టార్ల స్థలాన్ని రక్షిత స్మారక చిహ్నంగా ప్రకటించింది. 1988 నుండి 1992 వరకు జరిపిన త్రవ్వకాల్లో నిర్మాణ అవశేషాలు, కళాఖండాలు, మతపరమైన, లౌకిక, పౌరమైనవిగా వర్గీకరించబడ్డాయి. ఈ నిర్మాణాలలో స్థూపం, చైత్యగృహాలు, స్తంభాలతో కూడిన సభా మందిరాలు, భాండాగారాలు, రెఫెక్టరీ (భోజనశాల), డ్రైనేజీ, రాతి మార్గాలు ఉన్నాయి. ఈ స్థలం 120 ఎకరాల (49 హెక్టార్లు) విస్తీర్ణంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే రక్షిత ప్రాంతంగా ప్రకటించబడింది. తవ్వకాలు మూడు రకాల నిర్మాణ అవశేషాలను వెల్లడించాయి. మతపరమైన, లౌకిక, పౌర. నిర్మాణాలలో ఒక మహాస్తూపం, పదహారు వ్రత స్థూపాలు, రాతి స్తంభాలతో కూడిన సభా మందిరం, పదకొండు రాతి తొట్టిలు, చక్కగా సుగమం చేసిన రాతి మార్గాలు, ఒక అప్సిడల్ చైత్య -గృహ, మూడు రౌండ్ చైత్య-గృహాలు, రెండు వ్రత వేదికలు, పది విహారాలు, వంటగది సముదాయం ఉన్నాయి. మూడు హాళ్లు మరియు ఒక రెఫెక్టరీ (డైనింగ్ హాల్). నిర్మాణాలే కాకుండా, బౌద్ధ సంపదలో తొమ్మిది శాతవాహనులు మరియు ఐదు రోమన్ వెండి నాణేలు, టెర్రకోట టైల్స్, గార అలంకరణ ముక్కలు, శిల్పకళా పలకలు, రాతిలో సూక్ష్మ స్థూపం నమూనాలు, అష్టమంగళ చిహ్నాలతో చిత్రీకరించబడిన బుద్ధ పాదాలు (అంటే స్వస్తిక, శ్రీవాస్త, శ్రీవాస్త, ఎనిమిది పవిత్ర చిహ్నాలు) ఉన్నాయి.

18-1Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:00 AM Page 1






బుధవారం సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం

## ప్రాజెక్టులు కుంగడం కెసిఆర్ కుటుంబ అవినీతికి నిదర్శనం

### వేలకోట్ల రూపాయల ప్రజాధనం వృథా

### కెసిఆర్ కుటుంబం మూల్యం చెల్లించక తప్పదు

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ॥ కోదండరాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం గొప్పలు చెబుతూ నిర్మించిన మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు వంద యేండ్లు ఉండాల్సినయి మూడు న్నర యేండ్లకే ముచ్చటగా కుంగిపోవడం విడ్డూరంగా ఉందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ॥ కోదండరాం అన్నారు. బుధవారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు కుంగిపోవడం కెసిఆర్ కుటుంబ అవినీతికి నిదర్శనమని వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. కెసిఆర్ కుటుంబం మూల్యం చెల్లింక తప్పదన్నారు. సిద్దిపేట జిల్లాలో నిర్మించిన ప్రాజెక్టుల భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిం చలేదన్నారు. మల్లన్నసాగర్ 50 టిఎంసిలకు నిర్మింపజేస్తే ఆ రోజుల్లో ఇంజనీర్లు, ఉద్యమకారులు, జాతీయ సంస్థకు చెందిన భూగర్భ శాస్త్రజ్ఞులు వ్యతిరేకించారని ఆప్రాంతంలో పగుళ్లు ఉన్నాయని చెప్పారని గుర్తు చేశారు. అయినప్పటికి కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. భవిష్యత్‌లో ఏదైనా విపత్తు జరిగితే ప్రజలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అందుకు కారణం కెసిఆర్ కుటుంబమేనని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో చేసినటువంటి దోపిడీని క్షుణంగా పరిశీలించి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే విచారణ ప్రారంభించే అవకాశం ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపి ఎన్నికల్లో టిజెఎస్‌కు సీట్ల అనే విషయంపై చర్చించలేదన్నారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విశ్రాంత ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు కోదండరాంకు తెలంగాణ ఉద్యమ నాయకులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ జన సమితి నాయకులు ఏ.బాపురావు, సూపర్ ప్రవీణ్, స్వామి, కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, ప్రవీణ్‌కుమార్, మల్లారెడ్డి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, సిపిఐ నాయకులు బన్సీలాల్, ఎస్సీ నాయకులు బైరి వెంకటేశం పాల్గొన్నారు.

## రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

### రాజకీయాల్లోకి దేవుడిని లాగడమే వ్యతిరేకం

### ఓట్ల కోసం అయోధ్యలో గుడికట్టారు: వి.హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** 'రాముడు అందరివాడు...దేవుడి మీదా అందరికీ భక్తి వుంటది.. ఎవరికి వీలైనప్పుడు వారు దర్శనంకు పోతారు... నువ్వు(మోడీ) పిలిచినప్పుడే రావాలా మాకు వీలైనప్పుడు పోతాం.. ఇవ్వాలో రేపో పోతాం' అంటూ మాజీ రాజ్యసభ సభ్యుడు పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమం తరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిజెపికి రాముడి మీద ప్రేమలేదు, హిందు ఓట్ల మీదనే ప్రేమ అని ఆయన ఆరోపించారు. రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకమని బిజెపి అసత్య ప్రచారం చేస్తోందని విహెచ్ మండిపడ్డారు. రాముడికి, రామమందిరానికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదు, రాజకీయాల్లోకి దేవుడిని లాగడం ఓట్లు సంపాదించుకోవాలని బిజెపి చూడటమే వ్యతిరేకిస్తున్నదని ఆయన ప్రకటించారు. దేశంలో పేదలు మరింత పేదలై వారి జీతాలు అతలాకతలం అవుతుంటే 25కోట్ల పేదలను ధనికులను చేశానని ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వోత్కర్షలు చెప్పుకోవడం నవ్వాలో ఏడ్వాలో తెలియని పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ చలవతో అంబానీ మించి ఆధాని ఆస్తిపరుడైనాడని విమర్శించారు.

**తమ్మినేనిని పరామర్శించిన విహెచ్:** సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను వి.హనుమంతరావు పరామర్శించారు. వీరభద్రం ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్లు నిన్నటికంటే మెరుగ్గా వుందని చెప్పారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బిపి కూడా తగ్గిందని త్వరలోనే కోలుకుంటావని వీరభద్రంకు స్వాంతనం కలిగించారు.

## హైకోర్టు తరలింపు ఏకపక్షం కాదు

### మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకే నిర్ణయం

### మెట్రో కనెక్టివిటి కల్పించాలి: హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టును బుద్వేలకు తరలింపు అనేది ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయంకాదని, సీనియర్ న్యాయవాదుల అభిప్రాయాలు, అన్నీ ఆలోచించే ప్రధాన న్యాయ మూర్తి నిర్ణయం తీసుకున్నారని హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు సమర్థించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలను ఉన్నత న్యాయ స్థానానికి కేటాయించడం అనేది అసాధారణ విషయమన్నారు. గతంలో హైకోర్టుకు కేటాయించిన భూములను వేలం వేసి అమ్మివేశారని చెప్పారు. బుధవారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లాడారు. విశాలమైన ప్రాంగణంలో కోర్టులు, నివాస సముదాయాలు, ఆడిటోరియంలు, ఆట స్థలాలు, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో లా సిటీగా మారుతుందన్నారు. నగరంలోని ఉప్పల్, పటాన్‌చెరువు, కోఠీ, బొల్లారం (అల్వాల్), కూకట్‌పల్లి నుంచి మెట్రో సౌకర్యం కల్పిస్తే న్యాయవాదులు ఇతర కోర్టులకు కూడా మెట్రోలో సులభంగా వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళతామని నాగేశ్వరరావు వెల్లడించారు.

ప్రస్తుతం బొల్లారం నుంచి హైకోర్టుకు రావడానికి బస్సులో కనీసం గంటన్నర అవుతుందని గుర్తు చేశారు. మెట్రో కనెక్టివిటి కల్పించి రాయితీపై పాసులు కల్పిస్తే ఇంకా మంచిదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తరలింపును వ్యతిరేకిస్తే భవిష్యత్తులో ఔటర్ రింగురోడ్డు లోపల 100 ఎకరాలు దొరకడం అసాధ్యమన్నారు.

## దేవాలయ ఉత్సవ కమిటీల నియామకాలు

### న్యాయస్థానం ఆదేశాల అమలుకు మంత్రి కొండా ఆదేశం

### ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంతో ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాలయాల్లో ఉత్సవ కమిటీల నియామకానికి మార్గం సుగమమైంది. ఈ కమిటీల నియామకానికి సంబంధించి గతంలో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల అమలుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టుబట్టడంతో అధికారులు ఆగమేఘాల మీద ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 250కి పైగా ఆలయాల్లో ఏటా ఉత్సవాలు జరుగుతాయి. వీటి నిర్వహణకు ప్రభుత్వం స్థానికులతో కమిటీలను ఏర్పాటు చేస్తుంది. అయితే, గతంలో ఓ కమిటీ వ్యవహారం న్యాయస్థానానికి చేరడంతో మొత్తానికి బ్రేకులు పడ్డాయి. అప్పటి నుంచి ఆలయ అధికారులే ఉత్సవ పెద్దలుగా వ్యవహరిస్తున్నారు. ఆ తరువాత 2022లో గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను న్యాయస్థానం ఎత్తివేసినప్పటికీ అధికారులు ఆ అంశాన్ని పట్టించుకోలేదు. వరంగల్‌జిల్లా ఐనవోలులోని మల్లికార్జునస్వామి ఉత్సవాల నేపథ్యంలో కమిటీని నియమించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మంత్రి కొండాను కోరారు. దీంతో స్పందించిన మంత్రి ఆలయ కమిటీల నియామకానికి ఉన్న ప్రతిబంధకాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించడంతో మధ్యంతర ఉత్తర్వుల తొలగింపు వ్యవహారం వెలుగు చూసింది. ముందుగా మల్లికార్జున స్వామి ఉత్సవాల దృష్ట్యా గత శుక్రవారం 15 మందితో కమిటీని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఒక ఆలయానికి కమిటీని నియమించిన పక్షంలో మిగతా ఆలయాల నియామకాలకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం భావించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు కమిటీలు వేసేందుకు ప్రజాప్రతినిధుల ద్వారా ఆయా సభ్యుల ప్రతిపాదనలను ప్రభుత్వం రప్పించుకుంటోంది. నియోజకవర్గాల వారీగా దేవాలయాలను గుర్తించి ఈనెలాఖరులోగా కమిటీల నియామకానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

## హైదరాబాద్‌లో నేటి నుండి వింగ్స్ ఇండియా

### కొత్త తరం విమానాల ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా-2024 పేరిట విమానాల ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శన ఈ నెల 18 నుండి 21 తేదీ వరకూ బేగంపేట్ విమానాశ్రయంలో నిర్వహించబడుతుందని భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వింగ్స్ ఇండియా ఈ వెంటన్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపింది. వివిధ తయారీదారులు, అనుబంధ విమానయాన సేవలు, అనుబంధ విభాగాలు, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు చెందిన కొన్ని కొత్త తరం విమానాల ప్రదర్శనతో పాటు, వివిధ దేశాలు, ఇతరఉన్నతస్థాయి కంపెనీలతో ఈ ఏడాది ఈ ఈవెంటన్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఈ విమానాల ప్రదర్శన కార్యక్రమానికి చివరి రెండు రోజుల్లో దాదాపు లక్ష మందికి పైగాసందర్శకులువచ్చేఅవకాశముందని పేర్కొంది.

### పేరుకుపోయిన నిలువలు అమ్ముకునేందుకే

# పాలిస్టర్ పరిశ్రమ బంద్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం కారణంగా పాలిస్టర్ వస్త్ర పరిశ్రమను బంద్ చేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. సిరిసిల్లలో గత మూడు రోజులుగా పాలిస్టర్ మరమగ్గాలు బంద్ చేశారు. దీంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన నేత కార్మికుల ఉపాదిపై దెబ్బపడుతుందని ఆందోళన వ్యక్తమవుతున్న క్రమంలో పాలిస్టర్ యజమానులు తాము కేవలం పేరుకుపోయిన నిలువలు అమ్ముకునేందుకే బంద్ చేస్తున్నామని త్వరలో పరిశ్రమ యథావిధిగా పని చేస్తుందని తెలుపడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వేలాది నేత కార్మిక కుటుంబాలు వస్త్ర పరిశ్రమనే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం మారడంతో వస్త్రపరిశ్రమపై కూడా రాజకీయం మొదలు కావడం చర్చనీయంశంగా మారింది. మొదట పాలిస్టర్ యజమానులు మాంద్యం కారణంగా మార్కెట్‌లో ఉత్పత్తి చేసిన గుడ్డకు డిమాండ్ లేదని గోదాముల్లో నిలువలు పేరుకుపోయాయని చెప్పి మరమగ్గాలను బంద్ చేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అలాగే బతుకమ్మ చీరల బకాయిలు కూడా 200 కోట్లకు పైగా ప్రభుత్వం నుంచి రావాల్సి ఉండడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు కేవలం కొంతమంది పెద్ద వ్యాపారుల చేతిలోనే బతుకమ్మచీరల ఆర్డర్ నడుస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి ప్రభుత్వ ఆర్డర్‌లు ఈ యజమానులకు ఇచ్చే అవకాశం లేకపోవడంతోనే పరిశ్రమను బంద్ చేయించారనే ఆరోపణలు వస్తున్నాయి. పరిశ్రమ బంద్ చేసిన మూడు రోజుల తరువాత విమర్శలు రావడంతో తిరిగి యజమానులు త్వరలో పరిశ్రమ నడుస్తుందని ప్రకటించారు. పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం బుధవారం మాట్లాడుతూ పేరుకుపోయిన నిలువలను అమ్ముకునేందుకు పరిశ్రమను బంద్ చేసినట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని తెలిపారు. దేశంలోనే పాలిస్టర్ పరిశ్రమలో మాంద్యం నెలకొందన్నారు. కేవలం ఉత్పత్తులు పేరుకుపోయిన సందర్భంలో అమ్ముకోవడం కోసం బంద్ చేసినట్లు తెలిపారు. బంద్‌తో కొంత రేటు పెరిగిందన్నారు. పేరుకు పోయిన నిలువలు అమ్ముకుని తిరిగిప్రారంభిస్తామని ప్రభుత్వ ఆర్డర్‌లు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రెండు, మూడు రోజుల్లో పరిశ్రమ ప్రారంభమవుతుందని తెలిపారు.



మరమగ్గాలు

## నేటి నుండి 2024-25 బడ్జెట్‌పై శాఖాల వారీ చర్చలు

### 18న మంత్రులు నాగేశ్వరావు, శ్రీనివాసరెడ్డితో సమీక్షలు

**హైదరాబాద్, జనవరి 17ప్రభాతవార్త:** వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ వార్షిక అంచనా బడ్జెట్ రూపకల్పనకు ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఏమేరకు నిధుల అవసరం ఉంటుందనే దానిపై వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఈ నెల 11వ తేదీ నాటికి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందాయి. ఈ నేపథ్యంలో వీటిపై ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకూ ఆర్థిక శాఖ అధికారులు సంబంధిత శాఖలో సమీక్షలు నిర్వహించనున్నారు. ఈ సమీక్షల్లో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. రోజుకు ఇద్దరుమంత్రులకు సంబంధించిన శాఖలతో సమావేశం జరగనుంది. 18న తమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబంధించి శాఖలు, 19న దనసరి అనసూయ, దామోదర రాజానర్సింహ, 20న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నిర్వహిస్తున్న శాఖల ప్రతిపాదనలపై సమీక్షలు జరగనున్నాయి. అలాగే 22వ తేదీన నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండాసురేఖకు చెందిన శాఖలు, 23న జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తారు. ఇక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వద్ద ఉన్నశాఖకు సంబంధించిన సమావేశాలు 24, 25, 27 తేదీల్లో రోజుకు నాలుగు శాఖలకు చొప్పున ప్రతిపాదనలపై చర్చించనున్నారు.

## సాగర్ డ్యామ్ నిర్వహణ భద్రత పగ్గాలు కెఆర్‌ఎంబికి ఇవ్వండి

### సిఆర్‌పిఎఫ్ పర్యవేక్షణకు ఎపి, తెలంగాణ సమ్మతి: కేంద్ర జల్‌శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ

**హైదరాబాద్,జనవరి 17,ప్రభాతవార్త:** ఎన్‌ఎస్‌పి నిర్వహణ భద్రతా పగ్గాలు కృష్ణానది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని కేంద్రజల్‌శక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఆదేశించారు. నాగార్జున సాగర్ నీటి పంపకాలపై ఇటీవల జరిగిన వివాదంతో బుధవారం కేంద్రజల్‌శక్తి కార్యదర్శి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం జరిపారు. అయితే తెలంగాణ అధికారులు మాత్రం నాగార్జున సాగర్ భద్రతను సిఆర్‌పిఎఫ్ పర్యవేక్షన కొనసాగించడానికి సమ్మతి తెలిపింది. నాగార్జునసాగర్ డ్యామ్ రోజువారి నిర్వహణ, విద్యుత్ ప్రాజెక్టులు, అవుట్‌లెట్స్, సాంకేతిక పరిమితులపై నిర్ణయం తీసుకోవడానికి కెఆర్‌ఎంబికి అప్పగించాలని దేబశ్రీ ముఖర్జీ తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు ఇప్పటి వరకు తెలంగాణకు వుండేవి దీనిని వదులు కోవడానికి ఇక్కడి పాలకులు సంసిద్ధంగా లేకపోవడంతో ఏ నిర్ణయం తీసుకోకుండా అసందిగ్ధంగా సమావేశం ముగిసింది. నవంబర్30 తేదిన శాసనసభ ఎన్నికల నిర్వహణలో తెలంగాణ పోలీసులు వుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పరిధిలోని 13 గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని నాగర్జునసాగర్‌పైకి ఏపి పోలీసులనుపంపి స్వాధీనం చేసుకొంది. దీనితో ఇరు రాష్ట్రాల మధ వివాదం చెలరేగింది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును మాకు నిర్వహణకు అప్పగించాలని ఈ సమావేశంలో కేంద్రజల్‌శక్తి దేబశ్రీముఖర్జీన తెలంగాణ అధికారులుకోరారు. ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఎన్‌ఎస్‌పి నిర్వహణ అజమాయిషీ తెలంగాణదీ మాత్రమే అని ఆర్టికల్ 3 విభజన చట్టంను వుల్లంఘించడం తగదని జల్‌శక్తి అధికారులకు తెలంగాణ అధికారులు వివరించారు. కేంద్రంసూచించినట్లు 28నవంబర్ 2023 కు ముందువున్న పరిస్థితి కొనసాగించాలని చూడాలని వారు కోరుతున్నారు. డ్యామ్ పూర్తిగా అప్పగిస్తే గేట్ల నిర్వహణ మరమ్మతులు చూసుకుంటామని తెలంగాణ విన్నవించింది. ఏపి వైపు నిర్వహణ చేయలేకపోతున్నామని వారు వివరించారు.

## మీ ముంగిటికే వాతావరణ సమాచారం

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రైతులు, ప్రజల ముంగిటకే వాతావరణ సమాచారాన్ని భారత వాతావరణ శాఖ అందించడం ప్రారంభించింది. ఏడాది పాటు జరిగే భారత వాతావరణ విభాగం 150వ వార్షికోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమైన నేపథ్యంలో అప్పటి నుంది ఊరూరుకూ వాతావరణ సమాచారాన్ని అందిస్తుంది. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని వారందరికీ వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా హర్ హర్ మౌసం, హర్ ఘర్ మౌసం పేరుతో ప్రత్యేకించి యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రంలో ఈయాప్‌ను విడుదల చేసినట్లు కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌తో పాటు, 11 భాషల్లో ఈ సమా చారం అందనుందని చెప్పారు. వాతావరణంలో వచ్చే మార్పులు, భూకంపాలు, తుపానులు, భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లకు సంబంధించిన సమాచారం ముందుగానే తెలిసే వీలుండటంతో ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తం అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా వాతావరణ సూచనలను మండలాల స్థాయి నుండి గ్రామాలకు తీసుకెళ్లడం సాధ్యమైందని తెలిపారు. పంచాయితీ స్థాయి వాతావరణ సేవల ద్వారా దేశంలోని ప్రతీ గ్రామంలో కనీసం ఐదుగురు రైతులతో అనుసంధానం కావాలనే లక్ష్యంతో ఈ సౌకర్యాన్ని తీసుకొస్తున్నామని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు.

## మహిళా రైతులకు పిఎం కిసాన్ సాయం రూ.12 వేలకు పెంపు!

### మిగిలిన వారికి రూ.8 వేలు చేసే ఆలోచనలో కేంద్రం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశంలోని మహిళా రైతులకు సంబంధించి కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ఇప్పటికే దేశ వ్యాప్తంగా కేంద్రం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం 6 వేల రూపాయల రూపాయలను మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. అయితే త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా రైతులకు అందించే ఆర్థిక సాయాన్ని ప్రత్యేకంగా మహిళా రైతులకు రెట్టింపు చేసే ఆలోచన చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ లెక్కన అర్హులైన మహిళా రైతులకు ఏడాదికి 12 వేల రూపాయలకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనపథకం ఆర్థిక సహాయాన్ని పెంచాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రంప్రవేశపెట్టనున్న 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు గాను ప్రభుత్వానికి అదనంగా 12వేల కోట్ల రూపాయలు ఖర్చు పెరగనుందని బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఇదే సమయంలో పిఎం కిసాన్ కింద ప్రస్తుతం అందిస్తున్న 6వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిగిలిన రైతులకు మరో2 వేల రూపాయలు పెంచి రూ.8వేలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలియవచ్చింది. దీన్నికూడా వచ్చే కొత్త బడ్జెట్‌లో వెల్లడించేవీలుందని కేంద్రఆర్థిక మంత్రిత్వశాఖ సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

## తెలంగాణ వర్సిటీల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు

### స్థలం కోసం రాష్ట్రానికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ లేఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఉమెన్ హాస్టళ్ల ప్రారంభంతో యూనివర్సిటీ క్యాంపస్‌ల్లో వర్కింగ్ ఉమెన్‌లకు మెస్‌సౌకర్యంతో పాటు, వసతి కూడా లభించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి విశ్వవిద్యాలయ అధిపతులకు బుధవారంలేఖ రాసింది. యూనివర్సిటీల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని ఆ లేఖలో సూచించింది.

పది రోజుల్లో స్థలాన్ని లేక భవనాల సమాచారాన్ని సమర్పించాలని పేర్కొంది. హాస్టళ్ల నిర్వహణ బాధ్యతలను కేంద్రం చూసుకుంటుందని స్పష్టం చేసింది. శ్రామిక శక్తితో పాటు, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మ్యాథ్స్ (ఎస్‌టిఇఎమ్) విద్యలో ప్రవేశించేందుకు పెరుగుతున్న మహిళల అవసరాలను తీర్చే లక్ష్యంతో విశ్వవిద్యాలయాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను స్థాపించేందుకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రత్యేక చొరవతో ముందుకు వచ్చినట్లు ఒక ప్రకటలో వెల్లడించింది.

దేశ వ్యాప్తంగా యూనివర్సిటీల్లో 43శాతంమంది మహిళలు గ్రాడ్యుయేట్లుగా ఉన్నారు. అలాగే మహిళా శ్రామిక భాగ స్వామ్యం 23.3 శాతం నుండి 37 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు, బాలికలు టైర్-1మరియు మెట్రో నగరాలకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాల లభ్యత కోసం వస్తుండటంతో, అటువంటి వారికి సురక్షితమైన, తక్కువ ధరల్లో వసతి అవసరం ఉందని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ గుర్తించింది.

## నేటి నుండి మొలాసిస్ ఎగుమతులపై 50 శాతం పన్ను

### నోటిఫికేషన్ విడుదల చేసిన ఆర్థిక మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశంలో చెరుకు పంట దిగుబడి తగ్గుతుందనే అంచనాలతో కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు మొలాసిస్ ఎగుమతులపై 50 శాతం పన్ను విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది వెంటనే 18వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. పెట్రోల్‌లో ఇథనాల్ కలిపేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు మొలాసిస్‌పై 50 శాతం ఎగుమతి సుంకాన్ని విధించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది పెట్రోల్‌లో 15 శాతం ఇథనాల్ కలపాలని కేంద్రం ఇప్పటికే లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా చమురు దిగుమతుల బిల్లు తగ్గుతుందని చెబుతోంది. కాగా గత ఏడాది చెరుకు ఉత్పత్తి 37.3 మిలియన్ టన్నులు జరిగింది. అయితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో 32.2 నుండి 33 మిలియన్ టన్నులు మాత్రమే చెరుకు దిగుబడి అవుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. మరోపక్క ముడి, శుద్ధి చేసిన వంట నూనెలపై దిగుమతి సుంకం తగ్గింపు 2025 మార్చి 31 వరకూ వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మరో నోటిఫికేషన్‌లో పేర్కొంది. దేశంలో వంట నూనెల ధరలను అదుపులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

## గవర్నర్ ట్విటర్ ఖాతా హ్యాక్

### పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోసాగారు. ఇప్పటికే అనేక మంది సెలబ్రటీల సోషల్ మీడియా ఖాతాలను హ్యాక్ చేసి అడ్డగోలు పోస్టులతో గందరగోళం సృష్టిస్తున్న సైబర్ నేరగాళ్లు తాజాగా గవర్నర్ తమిళిసై ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేశారు. గవర్నర్ ట్విటర్ ఎక్స్ ఖాతాను హ్యాక్ చేయడంతో పాటు పాస్ వర్డ్‌ను కూడా మార్చివేశారు. ఈ విషయాన్ని గుర్తించిన గవర్నర్ వెంటనే రాజ్ భవన్ అధికారులకు సమాచారం అందించగా వారు సైబర్ నేరగాళ్లకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేయడంతో పాటు ఆమె ఖాతాతో సంబంధం లేని పోస్టింగులు వుంచిన ట్లు తేలింది. దీనిపై సైబర్ నేరగాళ్ల విచారణ చేయసాగారు.

## బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సోషల్ మీడియా అకౌంట్లు హాక్ అయ్యాయి. ఈ విషయాన్ని కవిత సామాజిక మాధ్యమాల వేదిక గా బుధవారం వివరించడంతో పాటు దీనిపై డిజిపి రవి గుప్తాతో పాటు సైబర్ పోలీసులకు ఎక్స్ వేదికగా ఫిర్యాదు చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఖాతాలు హ్యాక్ అయ్యాయని ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. మంగళవారంరాత్రి నుంచి బుధవారం ఉదయం 11గంటల వరకు వరుసగా కొందరు హ్యాకింగ్‌కు యత్నించారని ఆమె వివరించారు. ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సంబంధంలేని ఓవీడియోను చూసిన తరువాత కవిత అప్రమత్తమై ఎక్స్‌వేదికగా డిజిపితో పాటు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన సోషల్ మీడియాఖాతాలు పునరుద్దరించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

## 20న పాస్‌పోర్టు అదాలత్

### సికింద్రాబాద్ ఆర్‌పివో స్నేహజ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** ఈనెల 20న పాస్‌పోర్టు అదాలత్ నిర్వహించనున్నట్లు సికింద్రాబాద్ ఆర్‌పివో స్నేహజ ఓ ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ ప్రాంతీయ కార్యాలయం అవరణలో అదాలత్ జరగనున్నట్లు చెప్పారు. వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు నేరుగా సంప్రదించవచ్చునన్నారు. శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు ఈకార్యక్రమంలో ఉంటుందని దరఖాస్తుదారులు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## హైకోర్టులో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు 22, 23 తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టులో భర్తీ చేయనున్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు ఈ నెల 22 , 23 తేదీలలో సర్టిఫికే షన్ వెరిఫికేషన్ ఉంటుంది. ఈ మేరకు సంబంధిత అభ్యర్థులకు హైకోర్టు నుంచి కాల్ లెటర్లు పంపారు. హైకోర్టు ప్రాంగణంలో సి బ్లాక్ లోని రెండో అంతస్తులో ఉన్న రిక్రూట్‌మెంట్ సెల్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వెరిఫికేషన్ ఉంటుందని, తమ ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కోరారు. తమ అసలైన ధృవపత్రాలను సమర్పించని వారిని ఓరల్ ఇంటర్వ్యూలకు పిలవడం జరగదని కూడా రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఇంకా అదనపు సమాచారం కోసం హైకోర్టు హెల్ప్‌డెస్క్ 040-23688394, రిక్రూట్‌మెంట్ సెల్ 040-23688 320 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు. ఉన్నత న్యాయస్థానం వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఇవ్వకపోయినా పార్టీకి విధేయుడినే: అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి17,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ టికెట్ ఆశించిన మాట వాస్తవమే, ఎమ్మెల్సీ టికెట్ రాకపోయినా పార్టీకి విధేయుడిగా వుంటూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు సామాన్య కార్యకర్తగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అద్దంకి దయాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర పార్టీ నాయకత్వం నా పట్ల ఎంతో సానుకూలంగా వున్నారని నా పనితీరుకు అనుగుణంగా అవకాశం కల్పిస్తారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కంటే మంచి పదవి రావొచ్చని భావిస్తున్నాను అని ఆయన అన్నారు. నాపట్ల మీడియాలో వస్తున్న వార్తలు అభిమానులు నమ్మొద్దని ఆయన తెలిపారు.

## పూర్వపు విద్యార్థులు కలయిక



రామభద్రపురం, జనవరి 17 ప్రభాతవార్త

మండలంలోని జిల్లాపరిషత్ హైస్కూల్లో 1997 బ్యాచ్ పూర్వపు విద్యార్థుల కలయిక సమ్మేళనం ఇటీవల అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్య క్రమానికి పూర్వపు ఉపాధ్యాయు లు చప్పసూర్యనారాయణ, ఎం.వి.రమణలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పూర్వపు విద్యార్థుల కలిసి వారి కష్ట సుఖాలు, చదువుకున్న అప్పటి బాల్యం నుంచి ఇప్పటి వరకు జరిగిన అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు.

## అంగన్వాడీలు గుంజీలు తీస్తూ వినూత్న నిరసన




సాలూరు, జనవరి 17 ప్రభాతవార్త

సాలూరు రూరల్ అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె 36వ రోజుకు చేరుకోవడంతో మంగళవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద గుంజీలు తీసి మోకాళ్ళపై నిలబడి వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకురాలు నారాయణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచి, గ్రాట్యుటీ ప్రకటించాలని, పంతాలకు పోకుండా అక్కచెల్లిమ్మలు అయిన అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాలన్నారు. అంతేకాకుండా సమ్మె చేస్తున్న అంగన్వాడీల నాయకులతో వెంటనే చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించేటట్లు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.వై.నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహకార కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు అంగన్వాడీ నాయకులు శశికళ, ఉత్తరమ్మ, మరియమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోటారు సైకిల్ బహిరంగ వేలం



శృంగవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త

జిల్లా అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంటు సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఎస్.కోట ఎస్ఈబి స్టేషన్ వద్ద ఈ నెల 18వ తేదీన గతంలో ఒక ఎక్సైజ్ కేసులో పట్టుబడ్డ మోటారు సైకిల్‌ను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబీ సిఐ ఎస్. దర్మారావు బుధవారం తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఉదయం 11 గంటలకు ఎస్ఈబి స్టేషన్ వద్ద బహిరంగ వేలంలో పాల్గనాని సిఐ దర్మారావు పేర్కొన్నారు.

## ఏపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల నియామకంపై హర్షం

శృంగవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త



ఏపీసీసీ అధ్యక్షురాలిగా షర్మిలను నియమించిపట్ల ఎస్.కోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడి బంగారునాయుడు హర్షం వ్యక్తం చేశారు. షర్మిల నియామకంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే షర్మిల రాకతో వైసిపి పార్టీపై గట్టి ప్రభావం పడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్.టి సెల్ కన్వీనర్ చీమల అచ్చిబాబు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు షర్మిలను ఏపీసీసీ అధ్యక్షురాలిగా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు.

## అరుకు వ్యాలీలో బహిరంగ సభను విజయవంతం చేయాలి




శృంగవరపుకోట, జనవరి 17 ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా అరుకు వ్యాలీలో ఈ నెల 20వ తేదీన జరగనున్న రా కదలిలా బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్.కోట నియోజకవర్గ టీటీపీ పార్టీ పరిశీలకుడు చౌదరి నారాయణమూరిత తెలిపారు. గురువారం ఎస్.కోటలోని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ ఆధ్వర్యంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు నివాసంలో పార్టీ పరిశృలకులు చౌదరి మాట్లాడుతూ అరకు వ్యాలిలో జరగనున్న బహిరంగ సభకు ఎస్.కోట నియోజకవర్గం నుంచి రెండు వేల మంది టీడీపీ శ్రేణులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదినేత చంద్రబాబు నిర్వహిస్తున్న రా కదలిలా సభలకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న టీడీపీ నాయకులు కె.మల్లేశ్వరరావు, బీశెట్టి అరుణ, కె.ఈశ్వరరావు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్.కిరణ్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహఖ కార్యదర్శి కాపుగంటి శ్రీనివాస్, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జి బూత్ కన్వీనర్లు, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి వైకాపా ప్రభుత్వం విఫలం

### జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త



గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. ఇకనైనా పట్టించుకోకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో ఎస్.కోట మండలం మూలబొడ్డవర పంచాయతీ శివారు చిట్టెంపాడుకు చెందిన మాదల గంగులు ఎదుర్కొన్న హృదయ విదారక సంఘటన తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య పరిస్థితులకు ఈ ఘటన అద్దం పడుతోందన్నారు. రోజుల వ్యవధిలో కుమారుడుని, బార్యను కోల్పోయిన గంగలు తన భార్య మృతదేహాఇన ద్విచక్రవాహనంపై కొద్దిదూరం డోలీపైన మరికొంతదూరం అవస్థలు పడి స్వస్థలానికి తీసుకెళ్ళడం రాష్ట్రంలో మారమూల గిరిజనులు ఎదుర్కొంటున్న పరిస్థితులను కళ్లకు కడుతోందన్నారు. వైకాపా పాలనలో గిరిజనులకు సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. కనీసం మృతదేహాన్ని తరలించేందుకు కూడా ఎటువంటి రవాణా సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో ఈ డోలీ మోతలతో సకాలంలో వైద్యం అందక గిరిజనుల ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైకాపా పాలకులు ఈ సంఘటనకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. గిరిజనులను ఓటు బ్యాంకుగా వాడుకునే వారికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రజా సమస్యలు పట్టని వైకాపా ప్రభుత్వానికి మరో మూడు నెలల్లో సాగనంపుతారని మండి పడ్డారు. ఏజెన్సీ గ్రామాల్లో నిర్వహిస్తున్న మైనింగ్ కార్యకలాపాలు నేపథ్యంలో ప్రభుత్వానికి వచ్చే మైనింగ్ ఆదాయంతో గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, గృహనిర్మాణం, కొండపోడు పట్టాలు వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## అయోధ్య రామమందిర మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం

విజయనగరం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త




అయోధ్యలో రామ మందిర ప్రారంభ మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, వైసిపి యువజన నాయకులు ఈశ్వర్ కౌశిక్ అన్నారు. బుధవారం స్థానిక ఏర్పాటు చేసిన వివేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన అయోధ్యలో మందిర ప్రారంభోత్సవంతో పాటు శ్రీరామచంద్రుడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో, ఆ అద్భుత ఘటాన్ని ప్రతి ఒక్కరికీ మరింత భక్తి భావంతో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గురజాడ కళాభారతిలో ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రామనామ సంకీర్తనలతో పాటు రామనామం హోరెత్తించే విధంగా ప్రాంగణమంతా పెద్దపెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అయోధ్యలో జరిగే అద్భుత ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారం దా ్వరా వీక్షించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే రపసాద వితరణ కార్యక్రమాలను కూడా చేపడుతున్నామన్నారు. కాబట్టి రామభక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొట్టా దీపక్, అబిషేక్, గుణశేఖర్, ఎం.ఎల్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసనకు తెలుగు యువత సంఘీభావం

కురుపాం, జనవరి 17 ప్రభాతవార్త



అంగన్వాడీ దీర్ఘకాలిక సమస్యలుపై గత 37 రోజులుగా చేపడుతున్న నిరసన దీక్షలకు మద్దతుగా మాజీ ఎఎంసి ఛైర్మన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ దీక్షా శిబిరానికి వెళ్ళి బుధవారం సంఘీభావం తెలిపారు. సంక్రాంతి, కనుమం, పండుగ లెక చేయకుండా పోరాటం చేస్తున్న అంగన్వాడీలకు ఆత్మీయ విందు బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ మోసపూరిత హామీలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అంగనర్వాడీ సమస్యలు గాలికి వదిలేశారన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగన్వాడీ జీతాలు ఏడు వేల రూపాయులు నుంచి 10,500 రూపాయలకు పెంచి అండగా నిలిచారన్నారు. 37 రోజుఏలు సుదీర్ఘ పోరాటం చేస్తున్న కనీసం స్పందించకపోవడం, మొండి వైఖరిరికి నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ కొండయ్య, జనసేన నాయకులు వంశీ, బోటు గౌరి, లైలా, చంటి, గవరయ్య, ఉరళి, రాజు, గంగులు, త్రినాద్, తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డిమాండ్‌లు పరిష్కరించాలి



సీతంపేట,జనవరి 17 ప్రభాతవార్త

అంగన్‌వాడీ వర్కర్‌లు న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని అంగన్‌వాడీ వర్కర్‌లు మండల అధ్యక్షులు పార్వతీ,అంజలిలు పేర్కొన్నారు.గడచిన కొన్ని రోజులుగా స్థానిక ఐటిడిఎ కార్యాలయ ప్రదానగేటు వద్ద అంగన్‌వాడీ వర్కర్‌లు చేస్తున్న దీక్షలు కనుమ రోజు కూడ కొనసాగింది.దీనికి గిరిజన సంఘం సీనియర్ నాయకులు పాలకసాంబయ్య సంఘీభావం తెలుపుతు శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు రాజ్యాంగబద్ధంగా సమ్మె ద్వారా గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేసారు.ఏ ప్రభుత్వమైనా మహిళలను క్షోభకు గురిచేసిన సందర్భాలు ఇంతవరకు లేవని అన్నారు.సమాజ సేవలో నిమగ్నమైన సమాజహితం కోరే వారికి మేలుచేయాలని సూచించారు.ఈ సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం కాంతారావుతో పాటు అంగన్‌వాడీ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పార్వతీ,ఎ దర్శమి,కమిటీ సభ్యులు ప్రియ,పరిమళలు ఉన్నారు.

## స్కిల్‌కేసులో విభిన్నతీర్పులుతోటిడిపికి చెంపపెట్టు

బొబ్బిలి, జనవరి 17 ప్రభాతవార్త



ఇటీవల స్కిల్ కేసులో విబిన్న తీర్పులుతో తెలుగుదేశంపార్టీకి చెంప పెట్టుని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. బుదవారం స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్కిల్ స్కాం కేసులో తెలుగు దేశంపార్టీకి నాయకులు, సిపిఎం, నాయకులుకాని నోరు మెదపక పోవడం చూస్తే ఆశ్చర్యంగా ఉందని అన్నారు. చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసినపుడు ఎన్ఆర్ఐలు , ఎల్లోమీడియా, రాజకీయ కక్షసాధింపు అని గోషచేసారు. ఇప్పుడు వారు ఏమి నోరు మెదపకుండా ఉన్నారని అన్నారు.ఒక న్యామూర్తి దోషికాదని , ఒక న్యామూర్తి దోషి అని తీర్పును రిజర్వు చేయడం పై తెలుగుదేశం వర్గాలలో గుబులు పట్టుకొంది అన్నారు. కాని పవన్ కళ్యాన్‌కూడా నోరువిప్పకపోవడంపై ప్రజలలో ఒకవిధమైన ఆలోచనలు వస్తున్నాయని అన్నారు.దీనిపైఆంధ్రజ్యోతి రాధాకృష్ణ.ఈనాడు రామోజి రావు కూడా ఏమి వ్రాయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు చట్టంతన పనితాను చేసుకు పోతుందని అంటారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చర్మన్ సావు వెంకటగోపాల కృష్ణారావు, శంబంగి వేణుగోపాలనాయుడు, ఇంటిగోపారావు, చోడిగంజి రమేష్‌నాయుడు, విశ్వేరరావు,రుంకాన ప్రసాదు రావు పాల్గొన్నారు.

## 22న ఫైనల్ ఓటర్ల జాబితా



పార్వతీపురం, జనవరి 17 ప్రభాతవార్త

ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ జనవరి 22న విడుదల చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ చాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ జనవరి 22వ తేదీన ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. తరువాత కూడా నామినేషన్ల చివరితేదీ వరకు ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లుగా చేరుటకు అవకాశం ఉంటుందని, వారి పేర్లను సప్లమెంటరీ జాబితా దా ్వరా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, అడ్రసుమార్పు, ఒకేడోరు నెంబర్ తదితర సుమారు 95 వేల సవరణలు చేసి సరిదిద్దడం జరిగిందని తెలిపారు. శుద్ధమైన ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయానిన రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించుటకు జిల్లాలో శాశ్వత సెంటర్లు, మొబైల్ ప్రదర్శన వ్యాన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ఎన్నికల కార్యాలయం, రిటర్నింగ్ అధికారి ప్రదాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్ డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్ ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ వ్యాన్ షెడ్యూల్ ముందుగా తెలియజేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రజలను పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ 2024 జనవరి 1 నాటికి ప్రతిపాదిత ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలో మొత్తం ఓటర్లు 7,70,525 మంది కాగా వారిలో 3,76,220 మంది పురుషులు, 3,94,240 మహిళలు, 65 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాపై జనవరి 17వ తేదీ వరకు వచ్చిన క్లయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించడం జరిగిందన్నారు.బిజెపి, టిడిపి, సిపిఐ(ఎం), బిఎస్‌పి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొని జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం వల్ల ఓటరు జాబితా తయారీపై అనుమానాలకు అవకాశం లేకుండా పోయిందని, రాష్ట్రంలోనే ఎటువంటి ఫిర్యాదులు రాని జిల్లాగా మన జిల్లా ఉందని స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## అభినందనీయుడు వింగ్ కమాండర్ శ్రీధర్

గరివిడి, జనవరి 17 ప్రభాతవార్త



నిరంతర సాధన, నిత్యకృషి, అకుంఠిత దీక్ష అంకిత భావంత పరిశ్రమిస్తూ అంచలంచెలుగా ఎదిగిన ఆయన ఆదర్శప్రాయుడు. వృత్తినే దైవంగా భావించే సాధారణ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగి నుంచి ఎయిర్‌ఫోర్స్‌లో వింగ్ కమాండర్‌గా ఎదిగిన గరివిడికి చెందిన యడవల్లి శ్రీధర్ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, రక్షణమంత్రిల ద్వారా అవార్డులు, రివార్డులు అందుకుని గరివిడి ఘన కీర్తిని జాతీయ, అంతరాజతీయ స్థాయల్లో ఇనుమడింపజేయడం అభినందనీయం. గరివిడికి చెందిన యడవల్లి శ్రీధర్ గోదావరిదేవి పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. శ్రీధర్ ఎయిర్‌ఫోర్స్‌లో వింగ్ కమాండర్‌గా విధులు నిర్వహిస్తూ ఎయిర్‌పోలు ప్రదర్శనలో అరుదైన పాత్ర పోషిస్తూ అనేక అవార్డులు, రివార్డులు అందుకుని తన ప్రతిభను చాటుకున్నారు. శ్రీధర్ రిపబ్లిక్‌డే ఉత్సవాలు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో డిల్లీలో హెలీకాప్టార్ విన్యాసాల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. రెండోవారరంలో ముంబాయలో జరిగిన ఎయిర్‌షోలో పాల్గొన్న శ్రీధర్ గురువారం నుంచి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో జరిగే ఎయిర్‌షోలో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభతో ఎన్నో అవార్డులు అందుకున్న శ్రీధర్ మరిన్ని అవార్డులతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశిద్దాం ఆకాంక్షిద్దాం.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## జిల్లాలో జన్ భగీదరి కార్యక్రమం

పార్వతీపురం, జనవరి 19 ప్రభాతవార్త




జిల్లాలో జన్ భగీదరీ కార్యక్రమం ఈ నెల 19వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, దీనిని విజయ వంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. జన్ భగీదరి కార్యక్రమంపై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 19వ తేదీన విజయవాడలో 125 అడుగుల ఎత్తుగల విగ్రహాష్కరణ జరుగుతుందని అందులో భాగంగా జన్ భగీదరి కార్యక్రమంను జిల్లాలో 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడు గంటలకు సెయింట్ పీటర్స్ పాఠశాల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు మారథాన్ జరుగుతుందని, అనంతరం మానవహారం ఉంటుందన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని యువత పెద్ద ఎత్తున రక్తదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటల నుంచి ఐటిడిఎ గిరిమిత్ర సమావేశం మందిరం ప్రాంగణంలో అంబేద్కర్ జీవిత చరిత్రపై చాయా చిత్ర ప్రదర్శన, సిగ్నిచర్ కాంపెయిన్, సభ జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామ వార్డు సచివాలయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక న్యాయ అవగాహన కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, జిల్లా అధికారులు, జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి లోచర్ల రమేష్, మున్సిపల్ కమీషనర్ జి.రామప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కమిషన్ చైర్మన్‌కు వినతులు అందజేత



నెల్లిమర్ల , జనవరి 17 ప్రభాతవార్త

విజయనగరం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను బుధవారం కలిసి పలు అంశాలపై వినతులు, ఫిర్యాదులు అందజేసినట్లు జిల్లా ఎస్‌సి, ఎస్‌టి ఐక్యవేదిక నాయకులు టొంపల నర్సయ్య, కనిగిరి శ్రీనివాసరావు చెప్పారు. దళితులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలు గురించి వినతులు అందజేసినట్లు చెప్పారు. అన్ని అర్హతలు ఉండి, దళితులకు సంక్షేమ పథకాలు మంజూరులో మొండిచేయి చూపిస్తున్నారని, చాలా సంవత్సరాలుగా సాగులో ఉన్నప్పటికీ భూములకు హక్కులు కల్పించడంలో అధికారులు పక్షపాత ధోరణి చూపిస్తున్నారని వారు ఆరోపించారు. మరికొన్ని అంశాలపై కూడా వినతులు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, శ్రీనివాసరావులతో పాటు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులదే కీలక పాత్ర




గజపతినగరం, జనవరి 17 ప్రభాతవార్త

గ్రామాభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని జెడ్‌పిటిసి గార తవుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల పాటు జరుగునున్న అభివృద్ధి ప్రణాళికల తయారీ శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర ్పంచ్‌లు, కార్యదర్శులను ఉద్దేశించి తవుడు మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో ప్రాధన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికలను తయారుచేయాలని ఆయన సూచించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన అన్నారు. ప్రణాళికల తయారీలోఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఆయన సూచించారు. వైసిపి నాయకుడు బెల్లాన త్రినాధరావు,సూపరింటెండెంట్ పప్పు సుదర్శన్, ఇఓపిఆర్‌డి జనార్ధనరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలపై గంగిరెద్దుకు వినతి పత్రం అందజేత

గజపతినగరం, జనవరి 17 ప్రభాతవార్త




అంగన్‌వాడీలో గత 37 రోజులుగా చేస్తున్న నిరసన దీక్షల్లో భాగంగా బుధవారం తమ సమస్యలపై వినతులను గంగిరెద్దులకు సమర్పించారు.తమ జీతాల సమస్యలపై ప్రభుత్వం సరైన రీతిలో స్పందించడం లేదని, మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్పుచేయడం లేదని, పించను, గ్రాట్యుటీ సదు పాయాలు కల్పించడంలేదని తదితర అంశాలను వివరించారు. ప్రభుత్వం తమ సమస్యలపై వెంటనే స్పందించాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అద్యక్షురాలు వి.లక్ష్మి, నాయకురాల్లు అనూరాధ, అప్పలకొండ, లక్ష్మి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిబాధితులకు అండగా నిలిచారు డిప్యూటీ మేయర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

అయ్యన్నపేటలోనరి చెంచుల కాలనీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు డిప్యూటీ కోలగట్ల శ్రావణి అండగా నిలిచారు. బుధవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకున్న ఆమె అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. బాధితులకు అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చారు. తక్షణ సహాయం కింద బియ్యం, బట్టలు, కొంత నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ చెంచుల కాలనీలో ఆరు ఇల్లు దగ్ధం కావడం విచాకరమని అన్నారు. ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులు నిశ్చేష్టులవుతారని, ఆ సమయంలో వారికి అండగా నలిచి ధైర్యాన్ని ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. బాదితులకు అవసరమైన సహాయాన్ని అందించడమే కాకుండా ఇళ్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రజా ప్రతినిధులుగా తమ విధి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వైసిపి ఇన్‌చార్జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



empty file:Layout 1 1/1/02 6:54 AM Page 1



# 'హను-మాన్' మూవీ కనులపండువగా ఉంది: బాలకృష్ణ

హను-మాన్ చిత్రం కనులపండువగా ఉందని, అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి ఆకట్టుకునేలా చిత్రాన్ని అద్భుతంగా తీశారని నటసింహ నందమూరి బాలకృష్ణ ప్రశంసించారు.. యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ హను-మాన్.. జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన



ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. తాజాగా హను-మాన్ చిత్రాని నందమూరి బాలకృష్ణ వీక్షించారు.. అనంతరం యూనిట్‌ను అభినందించారు. బాలయ్య మాట్లాడుతూ, హను-మాన్‌లో అద్భుతమైన కంటెంట్ ఉందన్నారు.. ఇపుడున్న టెక్నిక్‌ను బ్రహ్మాండగా వాడుకుని దర్శకుడు చాలా అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారని అన్నారు. కనులపం డువగా ఉందన్నారు. శ్రీరాముడు, ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించారని అనానరు. సినిమా మేకింగ్‌లో చాలా ప్యాషన్ కన్పించిందన్నారు. చిత్ర నిర్మాతను కూడ కెప్టెన్ ఆఫ్ ది షిప్ అని అనాలని అనానరు.. సినిమా తీయటానికి రెండున్నరేళ్ల పట్టిందంటే, మామూలు విషయం కాదన్నారు. ఇలా చేయాలంటే చాలా ప్యాషన్ కావాలన్నారు. అన్ని క్రాఫ్ట్స్ అద్భుతమైన పనితీరు కనపరిచాయని, డైరెక్షన్, ఫొటోగ్రఫీ, వీఎఫ్ఎక్స్, మ్యూజిక్, నటీనటులు , ఇలా అందరూ ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మ్ చేశారన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేశారన్నారు. హను-మాన్ టీంకు అభినందనలుచెబుతూ, హను-మాన్ సెకండ్ పార్ట్ కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు.ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుని, బాక్సాఫీసు వద్ద రికార్డు బ్రేకింగ్ కలెక్షన్స్‌తో ప్రపంచ వ్యాప్తగా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.

# 'ఆపరేషన్ వాలెంటైన్'

వరుణ్‌తేజ్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడోన్స్, రినైసన్స్ పిక్చర్స్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ అడ్వెంచర్ ఆపరేషన్ వాలెంటైన్.. ఫస్ట్‌సింగిల్ వందేమాతరం అమృతసర్‌లోని ఐకానిక్ వాఘా సరిహద్దులో లాంచ్ చేసిన తొలి పాటగా చరిత్ర కెక్కింది... ఈ వీడియో అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత, ఈ పాటను రిపబ్లిక్ డే వారంలో వరుణ్‌తేజ్, మానుషి చిల్లార్‌తో సహా మొత్తం టీం సమక్షంలో లాంచ్ చేశారు.



టైటిల్ సూచించినట్టుగా వందే మాతరం దేశ స్ఫూర్తిని చాటే దేశభక్తి గీతం..వైమానిక దళ సైన్యం పెద్ద యుద్ధానికి సన్నద్ధమవుతున్నటుట చూపే ఈపాట తమ దేశ రక్షణకు పోరాడే ధైర్యవంతులందరికీ నివాళి.. ఈపాట గొప్పతనాన్ని ఉత్తేజాన్ని కల్గిస్తూ, గర్వంగా నిలబడేలా స్ఫూర్తిని కల్గిస్తోంది... ఈచిత్రంతో హిందీలో అరంగేట్రం చేస్తున్న వరుణ్‌తేజ్ ఈ పాటలో యూనిఫాంలో ఫిట్‌గా, అద్భుతంగా కన్పించారు. తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లార్ యుద్ధంలో ఉన్న తన బాయ్‌ఫ్రెండ్ గురించి ఆందోళన చెందే రాడార్ ఆఫీసర్‌గా కన్పించిది.. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం శక్తివంతమైన పదాలతో గొప్ప ఉత్తేజం, ఉత్సాహం నింపిది. మిక్కీ జె.మేయర్ సంగీతం అందించారు. ఈపాటను తెలుగులో అనురాగ్ కులకర్ణి, హిందీలో సుఖ్వీందర్ సింగ్ ఆలపించారు.. అద్భుతమై కంపోజిషన్, దేశభక్తి ఫంక్షులు, మంత్రముగ్దులను చేసే వోకల్స్, కట్టిపడేసే విజువల్స్‌తో వందేమాతరం పాట బ్లాక్‌బస్టర్ నెంబర్ అవుతుంది. ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు.. నందకుమార్ అబ్బినేని, గాడ్‌బ్లైన ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలు.. శక్తిప్రతాప్‌సింగ్ హడా దర్శకతవం వహించారు. ఈచిత్రం తెలుగు, హిందీలో ఫిబ్రవరి 16న విడుదల కానుంది.

# 'శతమానం భవతి' నెక్స్ట్ ఫేజ్

వచ్చే ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి నెక్స్ట్ ఫేజ్ చిత్రాన్ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేయనున్నారు. స్టార్ హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తూనే డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాతో మినిమం బడ్జెట్‌తో రూపొందిస్తూ ఘన విజయాలను సాధిస్తున్న నిర్మాత దిల్‌రాజు .. ఈయన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 2017లో రూపొందిన చిత్రం శతమానం భవతి.. సతీష్ వేగేశ్న ఈసినిమాను తెరకెక్కించారు.. శతమానం భవతి చిత్రంలో





శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా నటించారు.. ప్రకాష్‌రాజ, జయసుధ ఇతర పాత్రల్లో నటించారు.. 2017లో భారీ చిత్రాల మధ్య గట్టిపోటీతో విడుదలైన ఈచిత్రం తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంది..అందరి దృష్టిని ఆకర్షించింది.. కుటుంబ కథా చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌కు శతమానం భవతి చిత్రం ప్రత్యేక గుర్తింపు తీసుకురావటమే కాకుండా ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును దక్కించు కుంది.తెలుగు ఇండస్ట్రీ గొప్పతనాన్ని చాటింది.. ఈక్రమంలో 2024 సంక్రాంతికి నిర్మాత దిల్‌రాజు శతమానం భవతి కు సీక్వెల్‌గా శతమానం భవంతి నెక్ట్స్ ఫేజ్‌ను రూపొందిస్తున్నట్టు ప్రకటించారు.. బ్యానర్ వాల్యూకు తగ్గట్టు గ్రాండ్ స్కేల్‌లో ఈ సీక్వెన్స్‌ను రూపొందించను న్నారు.. త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసి శతమానం భవతి నెక్స్ట్ ఫేజ్ చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్టు దిల్ రాజు తెలిపారు.

# తెలుగులో శివకార్తికేయన్ 'అయలాన్'

శివకార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్‌ఫిక్షన్ ఫిల్మ్ అయలాన్..రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె.రాజేష్ నిర్మిచంగా, ఆస్కార్ గ్రహీత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈనెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది.. అయలాన్ అంటే



ఏలియన్..ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావటం ఇదే తొలిసారి.. రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26న తెలుగులో విడుదల చేయనున్నట్టు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్న గంగ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తెలియజేసింది.. తెలుగులోనూసూపర్ డూపర్ హిట్ అందుకున్న వరుణ్ డాక్టర్ సినిమా తర్వాత శివకార్తికేయన్ , కేజెఆర్ తమిళనాడులో అయలాన్ సినిమా బ్లాక్ బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. కేవలం 4 రోజుల్లో రూ.50కోట్లు కలెక్ట్‌చేసింది.. ఈవారంలో వంద కోట్ల మార్క్‌కు చేరువకానుంది.. శివకార్తికేయన్ నటనతో పాటుకామెడీ, సినిమా కాన్సెప్ట్ తమిళప్రేక్షకులన ఆకట్టుకున్నాయి. సైన్స్‌ఫిక్షన్‌యూనివర్స్ కాన్సెప్ట్ కావటంతో తెలుగు ప్రేక్షకులకు నచ్చే అంశాలు కూడ సినిమాలో పుష్కలంగా ఉన్నాయి.. కార్యక్రమంలో కోటపాడి జె.రాజేష్ మాట్లాడుతూ, హాలీవుడ్ స్థాయి ఏమాత్రం తీసిపోని సినిమా భారతీయ ప్రేక్షకులకు అందించాలని క్వాలిటీ విషయంలో మా టీం ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు.



## పరిశ్రమలో 'పెద్దాయన' ఎవరైనా ఉండేవారు అంటే

# అది ఒక్క ఎన్టీఆరే..!

రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిదే నెలల కాలంలో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కాగలిగిన ఖ్యాతిని ఎన్‌టిరామారావుకు కట్టబెట్టింది ప్రజల ప్రేమా, ఇంకా నమ్మకమే అని చెప్పాలి.. జనాల ఆశాలను ఆంధ్రప్రదేశ్‌కు ఒకటి కాదు రెండు కాదు మూడు సారులు ముఖ్యమంత్రిగా సేవలను అందించిన ఎన్టీఆర్ సీనియర్ చాలా వరకు నెరవేర్చారు. పాలన సంస్కరణలను అనేకంగా తెచ్చారు. తెలుగువాళ్ల ఆప్యాయంగా 'అన్నగారు' అని పిలచుకున ఎన్‌టిరామారావు పేదల సంక్షేమానికి, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి పెద్దపీటను వేయటానికి ప్రాముఖ్యాన్ని ఇచ్చారు.. సమాజం దేవాలయం, పేదలు నా దేవుళ్లు.. వారికి కూడు-గూడు-గుడ్డలను సమకూర్చటమే నా కార్యాచరణ ప్రణాళిక అని పదే పదే చెప్పటమే కాకుండా ఆ మాటలను చేతల్లో కూడ చూపెట్టారాయన. క్రమశిక్షణ,అంకిత భావం, నమ్మిన దాన్ని చివరికంటా ఆచరించటం ఎన్‌టిరామారావు గుణగణాలు.. ఆ మహానుభావుడు 1996 సంవత్సరలో అస్తమించారు. ఎన్‌టిరామారావు కంచు విగ్రహాన్ని భారతదేశం పార్లమెంట్ (పాతభవనం) ఎంట్రన్స్‌గేటు వద్ద ఏర్పాటు చేయగా, 2017 మే 8వ తేదీ నాడు అప్పటి లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఆ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఈ విగ్రహావిష్కణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'ఫియర్' ప్రారంభం

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న 'ఫియర్'.. మూవీ తాజాగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయ్యిది. ఈసినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.. సుజాతరెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. సస్పెన్స్‌థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఫియర్‌మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లోకన్పించ నున్నారు. ఈసినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమలో నటుడు మురళీమోహన్ పాల్గొని స్క్రిప్టును అందించారు.. డైరెక్టర్ కరుణాకరన్ క్లాప్ ఇచ్చారు.. ఈకార్యక్రమలో డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులుఅతిథులుగా పాల్గొన్నారు..హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, ఫియర్ మూవీ షూటింగ్ కోసం ఎగ్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని అన్నారు.. ఈసినిమాలో సస్పెన్స్, థ్రిల్లర్‌ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. నా క్యారెక్టర్ మల్టీ డైమన్షన్‌తో



ఉంటుందన్నారు.. నేను తెలుగులో కాంచన, రూలర్ సినిమాల్లో నటించానని అన్నారు.. ఓ వెబ్‌సిరీస్ చేశానుకానీ, సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదన్నారు.. డైరెక్టర్ హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్టు రెడీ చేశారని అన్నారు.. ఈ కథ నాకు చెప్పినపుడు బాగా ఇంప్రెస్ అయ్యానని, స్టోరీ, క్యారెక్టర్ డిజైన్‌లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారని తెలిపారు. కొత్త డైరెక్టర్ అని నాకు అన్పించలేదన్నారు. దత్తాత్రేయ మీడియా సంస్థలో పనిచేయటం హ్యాపీగా ఉందన్నారు. అవార్డు విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్‌తో ఫియర్ మూవీ చేస్తున్నామని అన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. దర్శకుడు హరిత గోగినేని మాట్లాడుతూ, డైరెక్షన్ చేయటం అనేది నా డ్రీమ్ కాదని, డెస్టినీ అనుకుంటున్నానని అన్నారు. దత్తాత్రేయ మీడియా నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిదన్నారు. ఇవాళ మా ఫియర్ సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. ప్రేక్షకులు ఎలాంటి సినిమా నచ్చుతుంది అనేది ఆలోచిస్తూ ఏడాదిపాటు ఈసినిమాకు స్క్రిప్టును రెడీ చేశానని తెలిపారు. ఈస్క్రిప్టుకు వేదికలాంటి హీరోయిన్ దొరకటం సంతోషంగా ఉందన్నారు. మంచి టీం దొరికిందన్నారు. నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ, హరిత నా వైఫ్ అని,, మా సంస్థలో లక్కీ లక్ష్మణ్ సినిమాకు వర్క్‌చేసిందన్నారు. ఆమూవీకి చాలా క్రాఫ్ట్స్ సూపర్ విజన్ చేసేదన్నారు. ప్రతిపనిలో డెడికేటెడ్‌గా ఉంటుందని తెలిపారు. స్క్రిప్టును చాలా బాగా రాసుకుందని అన్నారు. ఆ స్క్రిప్టును యాక్సెప్ట్ చేసి హరితకు సపోర్ట్ చేస్తున్న వేదికగారిఇ థాంక్స్ అన్నారు. ఆమె ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో కన్పించబోతోందన్నారు. అలాగే అరవింద్‌కృష్ణ స్పెషల్ రోల్‌చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, సినిమాటోగ్రాఫర్ ఐ ఆండ్రూ తదితరులు మాట్లాడారు.

# వెండి'తెర' దైవం

## నేడు ఎన్టీఆర్ వర్థంతి

పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు .. నటుడిగా, ప్రజానాయకుడిగా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించు కున్నారు. తన నటన, రాజకీయ సామర్థ్యలో తెలుగోడి గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపజేసిన మహనీయుడు...



ఎన్టీరామారావు కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించారు.. బాల్యంలోనే సంస్కృత శ్లోకాలు, పద్యాలు, పెద్ద బాలశిక్ష అవపోసన పట్టి సాంప్రదాయక అలవాట్లను నేర్చుకున్నారు. విజయవాడ, గుంటూరులో విద్యాభ్యాసం చేశారు. చదువుకునే రోజుల్లోనే నాటకాలు వేస్తూ నటనలో ప్రాథమిక శిక్షణపొందారు.. అప్పటి దర్శక,నిర్మాతలు పుల్లయ్య, గూడవల్లి రామబ్రహ్మం దృష్టిని ఆకర్షించిన ఎన్టీఆర్ 'మనదేశం' సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు.. అప్పటి నుంచి రాముడు, కృష్ణుడు మొదలైన పౌరాణిక జానపద, సాంఘిక చిత్రాల్లో పలు పాత్రల్లో నటించి జీవించి 320 సినిమా ల్లో నటించి తెలుగు సినిమాకు వన్నె తగ్గని కీర్తిని సంపా దించి పెట్టారాయన. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగులేని కథానాయకుడిగా నిలిచిపోయారు. ఇదిలా ఉండగా 1982లో తెలుగు వారి కోరిక మీదట సినీరంగ నుంచి రాజకీయ రంగప్రవేశం చేసి పార్టీని స్థాపించారు. 9నెలలకే సిఎంగా ఎన్ని కై చరిత్ర సృష్టించారు. నటుడిగా, రాజకీయనాయకుడిగా ఎత్తుపల్లాను చవిచూసిన ఎన్టీఆర్ 1996 జనవరి 18న కన్నుమూశారు.

**మరపు రాని...**

'సీతారామ కళ్యాణం' సినిమాలో దశకంధరుడు పౌలస్త్యుడు 'కానరాన కైలాస నివాసా' పాట ఆఖరున రుద్రవీణా గానంతో నాద శరీరుడు శంకర భగవానుడిని ఆనంద పరచటం, గుడిగంటలు (1964)లో కథానాయకుడు శ్రీనివాసరావు తన అంతరాత్మతో సంభాషించిన సన్నివేశం సహా పలు సన్నివేశాలు. 'లవకుశ' (1963)లో శ్రీరామ చంద్ర ప్రభువు సీతాదేవిని త్యజించాలనే నిర్ణయాని తీసుకోవలసి వచ్చినప్పటి, ఆ నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత వచ్చినటు వంటి సన్ని వేశాలు. ' కథానాయకుడు' (1969)లో హీరో సారధి పాల్గొనగా 'ఇంతే నయా.. తెలుసు కోవయా.. ఈలోకం ఇతేనయా.. నీతి లేదు. నిజాయతీ లేదు.. ధనమే జగమయ్యా..' అనే పల్లవితో సాగి క్లబ్ డేన్సు... 'భలేతమ్ముడు) (1969) సినిమాలో ' బంగారు గువ్వను నేను రంగేళి రవ్వవు నీవు..' అంటూ సాగే కవ్వాలి తన నర్తనం.. 'చిట్టిచెల్లెలు' (1970)లో అనేక సన్నివేశాలు. దాన వీర శూరకర్ణ సినిమాలో 'ఏమంటివి.. ఏమంటివి..అనే సంభాషణ ధనుర్బాణాలు, మయసభా భవనమున తనను పాంచాలి పరిహసించిందని కౌరవాగ్రజుడు 'పాంచాలీ పంచ భర్తృక.. పగులబడి నవ్వుటయా..' అని మిగుల వేదన పడిన సన్నివేశ రాజము.. సర్దార్ పాపారాయుడు (1980) లో చట్టానికి లొంగిపొమ్మంటూ పాపారాయుడుతో అతడి కుమారుడు , పోలీసాఫీసర్ రామ్‌మోహన్ వాదులాడినప్పటి సన్నివేశం.. అగ్గిరవ్వ (1981)లో పోలీసు ఇన్‌స్పెక్టర్ రాము వాళ్ల డాడీ కి యాక్సిడెంట్ అయ్యి హాస్పిటల్‌లో చేరిన వేళ రాము రియాక్షన్, జబ్బుల జాలయ్యగా మారువేషం వేసు కుని రాము నాగరాజపురానికి డ్యూటీపై వెళ్లిన్పటి ఎపి పోడ్.. కొండవీటి సింహం (1981)లో మిస్టర్ రంజిత్ కుమా ర్, ఎ బ్యాడ్ న్యూస్ ఫర్‌యు..నీ భార్య చనిపోయిం దట.. అనే కబురును రంజిత్‌కుమార్‌కు అతడి ఉన్న తాధికారి చెప్పినపుడు కెన్నై..కెన్నై... కెన్నై గో సర్..' అంటూ రంజిత్ కుమార్ సెల్యూట్ చేశాక అడుగు తడబడిన అప్పటి ప్రతిస్పందన.. బొబ్బిలిపులి (1982)లో అనేక సన్నివేశాలు, మరీ ముఖ్యంగా ఆఖరలో పోలీసులు బొబ్బిలిపులి ఉరఫ్ మేజర్ చక్రధర్‌ను అరెస్టు చేసిన అనంతరం న్యాయ స్థానంలో వచ్చే విచారణ దృశ్యం... మేజర్ చంద్రకాంత్ (1993)లో పుణ్యభూమి నాదేశం నమో.నమామి.. ధన్యభూమి నా దేశం సదా స్మరామి.. పాటలో ఉరికొయ్య ఉగ్గ పాలు తాగాడూ... అనే పంక్తిలో వీరపాండ్య కట్టబొమ్మనగా ఉరిత్రాడును ముద్దాడి మెడలో తనంతట తాను వేసుకున్నప్పటి దృశ్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్‌టి రామారావు యొక్క మరచిపోలేని అటువంటి నట వైభవాలు ఎన్నో ఎన్నెన్నో మనం మది పదిల పరచుకోలేదూ అంటాను..



**సీనియర్ ఎన్టీఆర్ గురించి మరిన్ని విశేషాలు**

పాతాళ భైరవి (1951)లో విడుదలైంది.. ఈసినిమాతో ఎన్టీఆర్ రాత్రికి రాత్రి వర్ధిష్ణు తారగా మారారు. కొద్దికాలానికే సొంత అభిరుచితోపాటు పలు సందేశాత్మక సినిమాలను తీసి నష్టపోయారు.. ఈ క్రమంలోనే ప్రభుత్వం అవార్డులను ఇచ్చిన సత్కరించింది.. ఆనక తన దారిని ఆయన మార్చుకుని వ్యాపారాత్మమైన చలన చిత్రాలను అందించి, ఘన విజయాలను అందుకునానరు. పదుల సంక్యలో సినిమా మీద సినిమాలను చేస్తూ ఇటు డబ్బును, అటు ప్రేక్షక లోకం యొక్క అభిమానాన్ని కూడ సంపాదించుకున్నారు. పాండురంగ మహత్యం (అను భక్త పుండరీకుని కథ), (1957లో వచ్చింది)... భీష , (1962), సినిమాలతో విమర్శకుల నోళ్ల వెంటంట వేనోళ్ల ప్రశంసలను నోచుకున్నారు. సీతారామ కళ్యాణ: (1961), శ్రీక్రిష్ణపాండవీయం (1966), దానవీర శూర కర్ణ (1977), శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర చలన చిత్రాలు ఆయన కీర్తికిరీటంలో మణిపూసలు.. వాటిని ఆయన స్వీయ దర్శకత్వంలో గుదిగుచ్చారు. ఎన్టీ రామారావు వృత్తి జీవనంలో మిట్లతోపాటు పల్లాలను అనుభవంలోకి తెచ్చుకున్నారు. అయినప్పటికీ సినిమాల్లో వేయటం మాని వేరే వ్యాపకాన్ని వెతుక్కోలేదాయన.. అలాగే పదుల సంఖ్యలోకుటుంబాలకు బ్రతుకుతెరువును చూపెట్టారు. మూడు వందల రెండు సినిమాల్లో ఎన్టీఆర్ వేస్తే, వాటిలో రెండు వందల డెబ్బై అయిదు సినిమాలు విజయం సాధించాయి. అంటే జనం ఆయన్నిఎంతగా మెచ్చారో, ఆయన తనవైపు నుంచి చిత్ర పరిశ్రమకు ఎంతగా తోడ్పడ్డారో గ్రహించవచ్చు. అరవై సంవత్సరాల వయస్సులో ఇండస్ట్రీ హిట్‌లను, బ్లాక్‌బస్టర్‌లను ఇచ్చిన ఖ్యాతిని సాధించుకున్నారు. ఎన్‌టి రామారావు సీనియర్ జ్ఞాపకార్థం ఎన్‌టిఆర్ జిల్లా పేరిట ఒక కొత్త జిల్లాను 2022 ఏప్రిల్ 4వ తేదీన ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫై చేసింది.. ఈజిల్లా కేంద్రంగా విజయవాడను స్థిరపరచటం జరిగింది.

— దిలీప్

# కెప్టెన్‌మిల్లర్.. ట్రైలర్ రిలీజ్

సూపర్‌స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఫిల్మ్ కెప్టెన్‌మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం జనవరి 26న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. , సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. సంక్రాంతికి జనవరి 12న థియేటర్లలోకి వచ్చిన ఈసినిమా బ్లాక్‌బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది..కాగా ఇపుడు తెలుగు ట్రైలర్ విడుదలైంది... కింగ్



నాగార్జున, విక్టరీ వెంకటేష్ తమ సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ధనుష్‌ను టైటిల్ రోల్‌లో కెప్టెన్ మిల్లర్‌గా పరిచయంచేస్తూ బ్రిటీషు పాలనలో భారతదేశంలోని స్వాతంత్ర్యానికి ముందు కాలంలోకి మనల్ని తీసుకెళ్తుంది ట్రైలర్.. ధనుష్ తన గ్రామాన్ని దోచుకోవటానికి ప్రయత్నించే వలసవాదులను ఎదుర్కొంటూ స్థానిక తిరుగుబాటు నాయకుడిగా కన్పించారు. అతన్ని బ్రిటీషువారు డెకాయిట్ అని, స్థానికులు దేశద్రోహి అని పిలుస్తారు. ధనుష యాక్షన్స్ ఇతరుల ప్రవర్తనపై ఆధారపడి ఉందని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది..ధనుష్ డిఫరెంట్ అవతార్స్‌లోకన్పించారు. అద్భుతమైన నటనను కనబర్చి సినిమాను తన భుజాలపై నడిపారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది.. సందీప్ కిషన, డాక్టర్ శివరాజ్‌కుమార్ కూడ ట్రైలర్‌లో ఆకట్టుకున్నారు. అరుణ్ మాథేశ్వరన్ కథను ఆసక్తికరంగా మలిచారు.. ధనుష్‌ను మునుపెన్నడూ లేని విధంగా ఇంటెన్స్, యాక్షన్ అవతార్‌లో చూపించారు.. సిద్ధార్థ నువి కెమెరా పనితనం అద్భుతంగా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ తన అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అరుజన్ త్యాగరాజన్ నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. ఈచిత్రాన్ని జి.శరవణన్, సాయిసిద్ధార్థ్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మొత్తానికి ఈట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

## అపూర్వ కలయిక
### పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంతబొమ్మాళి, జనవరి17, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003వ సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే ఇదే బ్యాచ్‌లో చదివి అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఉద్యోగాలు రీత్యా వేరు వేరు ప్రదేశాలలో ఉంటున్న ఈ బ్యాచ్ మీట్స్ అంతా సంక్రాంతికి స్వంత ఊరు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంబరానికి ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆహ్వానం మేరకు హాజరై పూర్వ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అందర్నీ గుర్తు పెట్టుకొని, ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు డా.అంగూరు రామారావు, ఎంఈఓ జలుమూరు చిన్నవాడు, రవి, శ్రీనివాస్, నడుపూరి చిన్నబాబు, పి.మోహనరావు, ధర్మారావు, సాంబ మూర్తి, వరలక్ష్మి, ఈశ్వరావు అప్పటి విద్యా కమిటీ చైర్మన్ కొండాల సోమేశ్వరావు ఈ అపూర్వ కలియకలో తంగి భాస్కరరావు, పంగ రమేష్, బొమ్మాళి ప్రసాద్, అల్లు సోమేశ్వరావుతో పాటు సుమారుగా 70 మంది విద్యార్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణలో అధికారులు డుమ్మా

సంతబొమ్మాళి, జనవరి 27, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై బుధవారం జరిగిన శిక్షణా తరగతులు సమావేశంలో మండల స్థాయి అధికారులు గైర్హాజరయ్యారు. రోజుకు రెండు విడతలు గా గ్రామ పంచాయితీల అభివృద్ధిపై ఎంపీడీఓ ఉమసుందరి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు శిక్షణా తరగతులు జరగనున్నాయి. మొదటి రోజు ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా తరగతులకు పంచాయితీ సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు సచివాలయం సిబ్బంది, అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది హాజరు కాగా మండల స్థాయి అధికారులు ఎవరు హాజరు కాలేదు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధిలు నక్క భీమరావు, పొందల రామకృష్ణ, ఎంపీడీఓ ఉమసుందరి, పంచాయితీ విస్తరణాధికారి గోపాలరావు, పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షారూఖ్ ఖాన్ టైడ్‌ను అప్లీ, రియల్ ఎస్ఆర్ కే- స్టెయిన్ రిమూవల్ కింగ్‌గా సిఫార్సు

గార, జనవరి 17, ప్రభాతవార్త

ప్రపంచంలో నెంబర్ వన్ డిటర్జెంట్ బ్రాండ్ టైడ్.. టైడ్ మాటిక్ లిక్విడ్, టైడ్ పాడ్స్ వంటి కొత్త వాష్ కేర్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బాలీవుడ్ నటుడు షారూఖ్ ఖాన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో సూపర్ స్టార్ టైడ్‌ను అప్లీ, రియల్ ఎస్ఆర్‌కే- స్టెయిన్ రిమూవల్ కింగ్'గా సిఫార్సు చేశారు. టైడ్‌తో ఈ సహకారం కేవలం బ్రాండ్‌ను ఆమోదించడం మాత్రమే కాదని, ఇది పరిపూర్ణ భాగస్వామ్యం అన్నారు. టైడ్ మెరుగైన పనితీరు, మరకలను తొలగించే సామర్థ్యం వినియోగదారుల లాండ్రీ అవసరాలను తీరుస్తుందన్నారు. పీ అండ్ జీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, వైస్ ప్రెసిడెంట్ ముక్తా మహేశ్వరి మాట్లాడుతూ ప్రపంచంలో నెంబర్ వన్ డిటర్జెంట్ బ్రాండ్‌కు నిలయమైన పీ అండ్ జీ ప్రాధాన్యతను పెంచే క్రమంలో రోజువారీ వినియోగ దారుల అవసరాలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందన్నారు. షారూఖ్ ఖాన్‌తో భాగస్వామ్యం, స్టెయిన్ రిమూవల్ కింగ్‌గా న్యూ అండ్ ఇంప్రూవ్డ్ టైడ్‌ని ఆమోదించడం పట్ల సంతోషిస్తున్నామని తెలిపారు. టైడ్ వినియోగ దారులకు అత్యంత ముఖ్యమైన చోట ప్రతిరోజూ ఆహ్లాదపరిచే లాండ్రీ సొల్యూషన్‌లను అందించడంపై దృష్టి సారించిందన్నారు. లోతుగా ఉన్న మరకలను తొలగించడానికి, కష్టతరమైన మరకలపై అత్యుత్తమ శుభ్రతను అందించడానికి టైడ్ అప్‌గ్రేడ్ చేయబడిందన్నారు. టైడ్‌ని అప్లీ, రియల్ ఎస్ఆర్‌కే- స్టెయిన్ రిమూవల్ కింగ్‌గా సిఫార్సు చేసినందుకు హ్యాపీగా ఉందని పేర్కొన్నారు.

## శ్రీకాకుళంలో తమ శాఖను ప్రారంభించిన ఐసిఐసిఐ బ్యాంక్

శ్రీకాకుళం, జనవరి 17, ప్రభాతవార్త

టెక్కలిలో ఐసిఐసిఐ బ్యాంక్ తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. నగరంలో బ్యాంక్‌కి ఇది మొదటి శాఖ కాగా జిల్లాలో ఆరవ శాఖ. ఈ శాఖలో ఏటీఎం-కమ్-క్యాష్ రీసైక్లర్ మెషిన్ (సిఆర్ఎం) ఉంది, ఇది వినియోగదారులకు 24 గంటలూ నగదు డిపాజిట్, ఉపసంహరణ సేవలను అందిస్తుంది. జిల్లా సబ్ కలెక్టర్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నూరుల్ క్వమేర్ ఐ.ఎ.ఎస్ ఈ శాఖను ప్రారంభించారు. సేవింగ్స్ కరెంట్ ఖాతాలు సహా విస్తృత శ్రేణి ఖాతాలు, ట్రేడ్, ఫారెక్స్ సేవలు, ఫిక్స్డ్, రికరింగ్ డిపాజిట్లు, రుణాలు- వ్యాపార రుణం, గృహ రుణం, వ్యక్తిగత రుణం, ఆటో లోన్, గోల్డ్ లోన్‌తో పాటుగా చెల్లింపులు కార్డ్ సేవలతో సహా సమగ్రమైన సేవలను ఐసిఐసిఐ ఈ శాఖ అందిస్తుంది. ఎన్నారై కస్టమర్లకు సైతం బ్యాంకింగ్ సేవలను కూడా ఈ శాఖ అందిస్తుంది. ఇది తమ ప్రాంగణంలో లాకర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు వ్యూహరచన

ఇచ్ఛాపురం, జనవరి 17,ప్రభాతవార్త



రానున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా సర్కిల్ పరిధిలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సీఐ టి.ఇమ్మానియేల్ రాజు చెప్పారు. ఆయన బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా విలేకరులతో మాట్లాడారు. తాను గతంలో రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్లో పనిచేశానని చెప్పారు. జిల్లాలో చాలా పోలీస్ స్టేషన్లో పనిచేసిన అనుభవం ఉందని చెప్పారు. విశాఖపట్నం క్రైమ్ వాతావరణం వేరేగా ఉంటుందని అన్నారు. ద్విచక్ర వాహనాల చోరీలపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. వికేపేట్ రోడ్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. వ్యక్తుల ప్రవర్తనపై, త్రిబుల్ రైడింగ్, స్పీడ్ రాస్ డ్రైవింగ్ చేసే యువకులు పైకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రైమ్ టీమ్‌లను నియమిస్తామని అన్నారు. గతంలో బాలకృష్ణాపురంలో శాంతియుత వాతావరణం కోసం తీసుకున్నచర్యలు, మైత్రి పోలీసు వ్యవస్థ, పోలీస్ సేవా సంఘం ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక పోటీలు తదితర అంశాల పట్ల నెమరు వేసుకున్నారు. సమావేశంలో టౌన్ ఎస్ఐ కూన గోవిందరావు కవిటి ఎస్సై కే.రాము పాల్గొన్నారు.

## 24న రైతుబంధు సమావేశం విజయవంతం చేయాలి

ఇచ్ఛాపురం, జనవరి 17, ప్రభాతవార్త



ఈనెల 24న మఖరాం పురంలో నిర్వహిస్తున్న రైతుబంధు సమావేశాన్ని విజయవంతం చేయాలని రైతు కుల సంఘం కోరింది. నియోజకవర్గ స్థాయిలో రైతు సమస్యలపై చర్చించేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు జామి ఎల్లమ్మ ఆలయం వద్ద కన్వీనర్ జన్నేల సూర్య వరప్రసాదరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. వంశధార సాగునీటి సమస్యపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.ఎస్.పి సనపల ప్రసాద్ రావు, పిఏసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, కాళ్ల ధర్మారావు, ఇప్పిలి కృష్ణారావు, తడక జోగారావు గిన్ని బాలరాజు, తిప్పన కూర్మారెడ్డి, చాట్ల లోహిదాస్ రెడ్డి, పంది దేవేంద్ర మూర్తి, బుడెపు కామేశ్వర్ రెడ్డి, దక్కత విశ్వనాథరెడ్డి, పరపతి కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల వద్ద మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి

ఇచ్ఛాపురం, జనవరి 17, ప్రభాతవార్త



సాధారణ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలో ఉన్న 299 పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పలాస ఆర్డీవో ఎస్.భరత్ నాయక్ ఆదేశించారు. నియోజకవర్గంలో అందరూ తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈవోలతో సమావేశం అయ్యారు. ముఖ్యంగా నియోజకవర్గంలో 299 పోలింగ్ స్టేషన్లు క్షుణ్ణంగా తనిఖీ చేసి దివ్యాంగులు, వృద్ధుల కోసం రాంపుల సౌకర్యం, టాయిలెట్లు ఏర్పాటు, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్ ఏర్పాటు మొదలగనవి పూర్తి స్థాయిలో పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఆటంకం లేకుండా ఉండాలని, మైనర్ మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. పోలింగ్ నాడు సిబ్బంది గాని, ఓటర్ల గాని ఇబ్బంది కలుగకుండా ఉండాలని, అన్ని పోలింగ్ స్టేషన్లు అన్ని సదుపాయాలతో ఈనెల 31వ తేదీ కల్లా సిద్ధం చేయాలనీ ఆదేశించారు. ఇంతవరకు సెక్టర్ ఆఫీసర్లు పరిశీలించి ఇచ్చిన రిపోర్టులు మేరకు రిపేర్లు చేయమని ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయిలో ఆటలు టౌన్ పరిధిలో చేపట్టాలని ఈ నెల 24 నుండి మొదలు అవుతాయని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆదేశించారు. నాలుగు మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి క్రీడలు ఆడుతున్న సమయంలో భోజనం, వసతి సదుపాయాలు అలాగే మెడికల్, పోలీస్ సహకారంతో అన్ని క్రీడలు దిగ్విజయంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గురుప్రసాద్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 18 నుంచి కమ్మసిగడం జాతర

రణస్థలం, జనవరి 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలావేల్పు కమ్మసిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర ఫిబ్రవరి 18 నుంచి 20వరకు మూడురోజులు జరగనుందని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నడు కుదిటి ఈశ్వర రావు అన్నారు. బుధవారం మండలంలోని కమ్మసిగడాంలోని శ్రీ మహాలక్ష్మి తల్లి కమ్మవారి కళ్యాణ మండపంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర సక్రమంగా జరిపించేందుకు జాతర మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి ఎవరు ఏ పనులు చెయ్యాలి, కల్చరల్ ప్రోగ్రాం, జాతర అభివృద్ధి తదితర పలు అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెలిచేటి రామకృష్ణ, వి.రాజరవిచంద్ర, వి.తేజ, వి.రాజశేఖర్, రాయుడు, మన్నె లక్ష్మి ప్రసాద్, వెలిచేటి మురళీ, సిహెచ్.వి.రాజేష్, మన్నె కృష్ణానందం, తాతీయులు, వి.జె.ఎస్.ఎల్.పి.మౌళి, మన్నె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా కొట్టకొట్ల లక్ష్మీ

రణస్థలం, జనవరి 17, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మహిళ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా నియమితులైన కొత్తకోట్ల లక్ష్మీకి ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చి పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నేను మరింత కష్ట పడి పనిచేస్తానని నాపై నమ్మకంతో నాకు ఈ పదవీ బాధ్యతలు అప్పజెప్పిన పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుకి, రాష్ట్ర మహిళ అద్యక్షురాలు లాం తాంతియా కుమారికి, వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి పి.రాకేష్ రెడ్డికి, శ్రీకాకుళం డీసీసీ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావుకి కృతజ్ఞతలు తెల్పుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కె.జోగినాయుడు, ఆబోతుల జగదీష్ నాయుడు, మీసాల గణేష్, మహంతి భాస్కరరావు, ఎం.రమణ, చింతం నాయుడు, సంతు, శాంతి, పవన్, గణేష్, మధు, మోహన్, వై.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి క్యూ కడుతున్న వైకాపా నాయకులు
### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో కండువ వేసుకుంటున్న వైకాపా నాయకులు

కోటబొమ్మాళి, జనవరి 17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పలువురు టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయుడు, వార్డు మెంబర్లు, గ్రామవాలంటీర్లు టిడిపిలోకి చేరి పార్టీ కండువా వేసుకొని అచ్చె న్నాయుడు నాయకత్వంలో పనిచేయటానికి సిద్ధమవుతున్నారు. నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలం లఖందిడ్డి పంచాయితీ మూలపేట గ్రామం నుండి వైసీపీ వార్డు మెంబరు మూల సింహాచలం, బమ్మిడి ఉత్తరరావు, బమ్మిడి కృష్ణ, మూల చలపతి, మూల త్రినాధరావు, మూల మోహన్ రావు, ధవళ బాలకృష్ణ, మూల సింహాచలం, మూల వెంకన్న, పైల లక్ష్మణరావు, మూల గోవిందరావు, బమ్మిడి అమ్మన్నాయుడు, గురువెల్లి మధుసూదన, మట్ట రమేష్, మూల రమణమూర్తి, మట్ట శ్రీరాములు, కర్రి బాలకృష్ణ, మూల మురళి, మూల తిరుపతి, యండ కృష్ణ, కర్రి హరి, రామకృష్ణ లతో పాటు సుమారు 50 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. అలాగే కొత్తపల్లి పంచాయితీ నుండి వైసీపీ వార్డు మెంబెర్ వెలమల వెంకటరావు, కొత్తపల్లి గ్రామ వాలంటీర్ వాన ప్రవీణ్‌లు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. నియోజకవర్గంలో అచ్చెన్నాయుడు అభివృద్ధి తప్ప వైకాపా చేసిందేం లేదని అందుకే అచ్చెన్న చెంత చేరుతున్నామని తెలిపారు. నందిగాం మండలం కాపుతెంబూరు పంచాయతీ నుండి మాలపల్లి సింహాచలం, మాలపల్లి గంగాధర్‌రావు, మాలపల్లి అప్పలరాజు, పోలాకి తిరుపతిరావు, కుమ్మరి కాళిదాసు, కుమ్మరి పోలయ్య, కుమ్మరి పెంటయ్య, మాలపల్లి నారాయణరావు, మలగాం లక్ష్మీ నారాయణ, మాలపల్లి లక్ష్మణరావు, మాలపల్లి తేజస్వరరావు, కుమ్మరి తిమ్మయ్య, మాలపల్లి దాసు, మాల పల్లి వెంకట్రావు మాలపల్లి రామన్న, సత్రాపు ఎండువాడు, కుమ్మరి కాంతయ్య, దుంకార కృష్ణారావు, కుమ్మరి అప్పన్న, కుమ్మరి వెంకట్రావు సుమారు 40 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువ వేసి పార్టీలోకి సాధారణంగా అచ్చెన్నాయుడు ఆహ్వానించారు.

## ప్రజా భాగాస్వామ్యంతోనే పల్లెలు అభివృద్ధి
### అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా

కోటబొమ్మాళి, జనవరి 17, ప్రభాతవార్త




ప్రజాభాగాస్వామ్యంతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని అసిస్టెంట్ కలెక్టర్ రఘువేంద్ర మీనా అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో రెండురోజులు పాటు జరిగిన జీపీడీపీ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయితే రెండువారాలు పాటు ఈ ఎంపీడీవో విధులను తెలుసుకొనేందుకు ఇక్కడకు రావటం జరిగిందని ఆయన తెలిపారు. పంచాయితీ అభివృద్ధికి ప్రణాళిక బడ్జెట్లును తయారు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఉపాధి కల్పన, ఆర్థిక ప్రణాళిక, తదితర కమిటీల ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేసి పల్లెలను అభివృద్ధి పర్చుకోవాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి గ్రామ స్థాయిలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రామ సభలు అయిపోయినప్పటికీ ఈనెల 31వ తేదీ వరకు మిగిలిన అంశాలన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. శిక్షణ పొందుతున్న సచివాలయ సిబ్బందిని పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ముఖ్యంగా జీపీడీపీ విషయమై సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. అంతకుముందు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే ఎంపీడీవో ఎఫ్ఏసీ బి.రామారావు, కార్యాలయ ఏవో సంపతిరావు రాజేశ్వరమ్మ, కార్యదర్శులు ఎన్.ఎన్. చైతన్య, బి.నరేష్‌లకు మండల ప్రొఫైల్, సచివాలయ సంఖ్య తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విప్ బొడ్డు అప్పన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, చిట్టివలస సర్పంచ్ సంపతిరావు వెంకటరమణ, పేడాడ వెంకటరావు ఉన్నారు.

## రెండు పుష్కరాల అనంతరం ఆత్మీయ కలయిక
### ఎస్ఎస్‌సి విద్యార్థులు 1999-2000

పాతపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం కొరసవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు (2000 మిలీనియం బ్యాచ్) రెండు పుష్కరాల తర్వాత అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు విలువను, ఆ విలువైన విద్యను అందించిన ఉపాధాయ్యులను అపూర్వంగా సత్కరించి మరొక సారి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వర్గస్తులైన ఉపాధ్యాయులను, తోటి విద్యార్థులలో కొంత మంది కొన్ని అనారోగ్య కారణాలతో కైవల్యం చెందిన వారికి సంతాపం తెలియచేశారు. ఇదే సందర్భంలో కొద్ది మొత్తం ఆర్థిక సహాయం కూడా అందించారు. ఈ కార్యక్రమానికి పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రావు, ఇతర ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు.

## మహిళలకు గాజుల వితరణ

కొత్తూరు, జనవరి 17, ప్రభాతవార్త



పోగోడు పంచాయితీ కొత్తూరు గ్రామంలో లాలిశెట్టి ప్రభాకర్ రావు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని సుమారు 50 మంది మహిళలకు సంక్రాంతి సందర్భంగా మహిళలకు గాజులతో పాటుగా కొంత నగదు ఇవ్వడం గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజు కొత్తూరు గ్రామంలో ఉన్న ఆడపడుచులు అందరికీ ప్రతి ఒక్కరికి గాజులు గాజులతో పాటు కొంత నగదు ఇవ్వడం సంతోషంగా ఉందని మహిళలను సోదరీలుగా భావించి ప్రతి ఏటా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## నేడు రోల్ అబ్జర్వర్ శ్యామలరావు రాక

శ్రీకాకుళం, జనవరి 17, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా జిల్లా ప్రత్యేక పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ జె.శ్యామలరావు నేడు జిల్లాకు రానున్నారని ఇన్చార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆయన జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం కానున్నారని అన్నారు. ఈనెల 22న వెలువడనున్న తుది ఓటర్ల జాబితాకి సంబంధించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడతారని పేర్కొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## అగ్ని మాపక కేంద్రం ఏర్పాటుకు సీఎం చర్యలు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జనవరి 17, ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులు టెక్కలి, పలాస, పక్కనే ఉన్న ఒడిస్సా రాష్ట్రంలోని పర్లాకిమిడి ప్రాంతాల్లో ఉన్న అగ్నిమాపక శకటాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను సీఎం జగనన్నకు వివరంగా చెప్పడం జరిగిందని ఈ సమస్యపై స్పందించిన జగనన్న అధికారులకు ఆదేశిస్తూ సాధ్య మైనంత తొందర్లో ఏర్పాటు చెయ్యాలని అన్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు.

## ఘనంగా ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

జలుమూరు, జనవరి 17, ప్రభాతవార్త



మండలంలోని పాగోడు గ్రామంలో ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా జరిగిందని ఆలయ కమిటీ వారు, సర్పంచ్ దానం మన్మథరావు బుధవారం తెలిపారు. జాతర మహోత్సవము మూడు రోజులలో చివరి రోజైన బుధవారం వెయిట్ లిఫ్టింగు, తీత సంగిడి, విసురుడు గుండు విభాగాలలో జిల్లా స్థాయిలో నిర్వహించినట్లు ఇప్పిలి వేణుగోపాలరావు తెలిపారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున అశేష జన సమూహము కల్లులో పండుగ వీక్షించడం జరిగినది. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగములో ప్రథమ, ద్వితీయ స్థానాలను ఆవల గోవిందరావు (నిమ్మాడ,) 155కేజీలు, ముద్దాడ తరుణ్ కుమార్ (తంగివానిపేట) 135కేజీలు, ఎస్.రజాక్ (రాపాక) 135కేజీలు, మహిళా విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాలను బి.రాజ్యలక్ష్మి (కొర్లకోట) 90కేజీలు, హారిక రాజ్ (కొర్లకోట) 40కేజీలు గెలుపొందారు. ఈడుపురాయి 200 కేజీలను ప్రథమ స్థానం ఆవల గోవిందరావు (నిమ్మాడ), తీత సంగిడి విభాగంలో ప్రథమ ద్వితీయ విభాగాలలో గేదెల సత్యనారాయణ (ఒప్పంగి), ఆవల గోవిందరావు (నిమ్మాడ) వీరు కైవాసము చేసుకున్నారు. కమిటీ వారు సర్పంచ్ బహుమతి ప్రధానం చేశారు.

## ఈనెల 25 నాటికి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలి : ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.నవీన్

శ్రీకాకుళం, జనవరి 17, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలకు గాను జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు, సదుపాయాల కల్పనలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించరాదని, ఈనెల 25వ తేదీ నాటికి పెండింగ్లో ఉన్న పనులను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో పూర్తి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జిల్లా అధికారులతో జరిపిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2357 పోలింగ్ కేంద్రాలకు గాను 711 కేంద్రాలలో ఇంకా సంతృప్తకర స్థాయిలో ఏర్పాట్లు లేవని గుర్తించామని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలలో ఫర్నిచర్, మంచినీరు, మరుగుదొడ్లు, వికలాంగులకు వీలుగా రాంపులు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా తదితర అంశాలలో లోటుపాట్లను సరిదిద్దాల్సి ఉందన్నారు. ఈనెల 25వ తేదీలోగా వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా కేంద్రాల వారిగా చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఎలాంటి కష్టం లేకుండా ఓటు వేసేందుకు కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను సక్రమంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల నిర్వహణను అధికారులు క్రమ శిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే క్రమ శిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులకు విధులను కేటాయించడం జరుగుతుందని, ఈ విధులను నిబంధనల ప్రకారం చేపట్టవలసివుంటుందని అన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతి రావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతిశ్రీ, సర్వ శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి జయప్రకాష్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ: డిఆర్ఓ ఎం.గణపతిరావు

శ్రీకాకుళం, జనవరి 17, ప్రభాతవార్త



ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన నుంచి గత డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమల పరిశీలన పూర్తయిందని, ఈనెల 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతి రావు తెలిపారు. రానున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. బుధవారం డిఆర్ఓ ఛాంబర్ వద్ద గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో 28వ వారపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేశామన్నారు. వాటితో సంబంధం లేకుండా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు దరఖాస్తు చేసుకునే వారి మార్పులు చేర్పుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అతి ప్రాముఖ్యమైనదని ఓటు విలువ తెలియజేసి పోలింగ్ శాతం పెంచేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నుంచి పి.సురేష్ బాబు, వైఎస్సార్సీపి నుంచి ఎస్.సత్యనారాయణ, టిడిపి నుంచి కెవి రామరాజు, బీఎస్పీ నుంచి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ విజేతలు కవిటి ఉషోదయ

కవిటి, జనవరి 17, ప్రభాతవార్త



జిల్లాస్థాయి బాట్మెంట్‌ను విజేతలుగా కవిటి మండలకేంద్రానికి చెందిన ఉషోదయ యువజన సంఘం కైవసం చేసుకుంది.సోంపేట మండలం జింకిబద్ర గ్రామములో జిల్లాస్థాయినాన్ మెడలిస్ట్ బాట్మెంటెన్ పోటీలను జనవరి 14నుంచి 16వరకు జింకిబద్ర గ్రామము, యువజనసంఘం సభ్యులు సంయుక్త నిర్వహించారు.ఈ పోటీల్లో కవిటి ఉషోదయ యువజనసంఘానికి చెందిన క్రీడాకారులు బెందాళం మణికంఠ,తెలుకల అజయ్ ప్రధమస్థానాన్ని అలానే మెగులిపురి దినేష్,బెనర్జీలు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ బహుమతులును స్థానిక జెడ్‌పిటిసి నిమ్మాన దాసు అలానే పలువురు పెద్దలు సమక్షంలో మంగళవారంనాడు రాత్రి అందించే కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భముగా విజేతలు నిలిచిన మణికంఠ,అజయ్,అలానే దినేష్,బెనర్జీలకు జిల్లాస్థాయి బాట్మెంటెన్ ఉపాధ్యక్షులు తమరాల జైరామ్,ఉషోదయ గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు,ఉషోదయ బాట్మెంట్‌ను అభిమాన హీరో లోళ్ళ రాజేష్,మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్‌లు పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధు, ఉషోదయ మాజీ అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరంగి రాజు, జాతీయ, రాష్ట్రస్థాయి అంప్లైర్లు తుంగాన శరత్,జన్ని భరత్‌లుతోపాటు పలువురు సీనియర్ క్రీడకారులు అభినందనలు తెలిపారు.

## గురుశిష్యుల బంధం ఎనలేనిది

కవిటి, జనవరి 17, ప్రభాతవార్త



గురు శిష్యుల బంధం ఎనలేనిది, మరువలేనిదంటూ పలువురు వక్తలు కొనియాడారు. ఈమేరకు బుధవారం నాడు మండలం ముత్యాలపేట గ్రామములో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరాలకు సంబందించి పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భముగా ఆయా పూర్వ విద్యార్థులు అప్పటి గురువులు పిరియా వేణుగోపాల్, మెర్రి గోపి, బెందాళం నీలాచలం, తులసి, హేమారావు, జ్యోతిలను ఆత్మీయంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసారు.ఈ సందర్భముగా పూర్వ విద్యార్థులు కలుసుకుంటూ ఆత్మీయంగా పలకరింపు చేసుకుంటూ ఆనందోత్సాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు ఆనింగి నాగేశ్వరరావు,పాఠశాల అభివృద్ధికమిటీ సభ్యులు రంగారావు, పాతిన వెంకటరావులతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు. అలానే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందోత్సవాల మధ్య కాలం గడిపారు.



# కోహ్లీ గోల్డెన్ డకౌట్!

**బెంగళూరు:** ఆఫ్ఘనిస్తాన్‌తో మూడో టి20లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ పూర్తిగా నిరాశపరిచాడు. తొలిబంతికే ఔట్ అయి పెవిలియన్ చేరాడు. కాగా టి20 ప్రపంచకప్ 2024కు ముందు టీమిండియా చివరిగా ఆడుతున్న ఈసిరీస్‌తోనే కోహ్లీ అంతర్జాతీయ టి20లత్లో పునరాగమనంచేసాడు. తొలిమ్యాచ్‌కు దూరం అయిన కోహ్లీ ఇండోర్‌లోజరిగిన రెండో మ్యాచ్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. మొత్తంగా 16 బంతుల్లో 29 పరుగులతో రాణించాడు. బెంగళూరులో జరిగే మూడో టి20లో మాత్రం పూర్తిగా విఫలం అయ్యాడు. ఓపెనర్ యశస్విజైస్వాల్ నాలుగు పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ స్థానంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆఫ్ఘన్ పేసర్ ఫరీద్ అహనమద్ బౌలింగ్‌లో ఇన్నింగ్స్ మూడో ఓవర్ నాలుగో బంతికి పుల్‌షాట్ ఆడేందుకు ప్రయత్నించిన కోహ్లీ విఫలం అయ్యాడు. ఈక్రమంలో మిడాఫ్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న ఇబ్రహీం జద్రాన్‌కు క్యాచ్ ఇచ్చి పరుగులు లేకుండానే డకౌట్ అయ్యాడు. తద్వారా అంతర్జాతీయ టి20 కెరీర్‌లో తొలిసారిగా కోహ్లీ గోల్డెన్‌డకౌట్ నమోదుచేసాడు. అదికూడా ఐపిఎల్‌లో తన సొంతమైదానం అయిన చిన్నస్వామి స్టేడియంలో ఈచెత్తరికార్డుమూటగట్టుకున్నాడు.

## ధోనీపై మాజీ బిజినెస్ పార్టనర్స్ పరువునష్టం దావా



**న్యూఢిల్లీ:** టీమిండియామాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీపై ఆయన మాజీ వ్యాపార భాగస్వాములు పరువునష్టం కేసు దాఖలుచేసారు. ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణచేపట్టనున్నది. మాజీ వ్యాపార భాగస్వాములు తనను రూ.15 కోట్ల మేర మోసం చేసారంటూ ధోనీ ఇటీవల కోర్టును ఆశ్రయించారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్కా స్పోర్ట్స్ డైరెక్టర్లు మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లు ఇపుడు దోనీపై పరువునష్టం దావావేసారు. తమపై తప్పుడు ఆరోపణలుచేసి తమ పరువుకు భంగం కలిగించారని, ఆయన నష్టపరిహారంచెల్లించాలని వారు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తమపై అవాస్తవాలనుప్రచారంచేయకుండా సామాజిక మాధ్యమాలు మీడియా సంస్థలను కట్టడిచేయాలనికోరారు. వీరి అభ్యర్థనపై హైకోర్టు శుక్రవారం విచారణ జరపనున్నది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేసేందుకు ఆర్కా స్పోర్ట్స్‌మేనేజ్‌మెంట్ సంస్థ 2017లో ధోనీతో ఒప్పందంచేసుకుంది. ఫ్రాంచైజీ ఫీజులు లాభాల్లో వాటానుక్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఒప్పందంలోని షరతులను పాటించలేదని, ధోనీ వైదొలిగారు. తనకు రావాల్సిన చెల్లింపులపై ఆయన కోర్టును ఆశ్రయించారు. కంపెనీకి చెందిన మిహిర్‌దివాకర్, ఆయనభార్య సౌమ్యదాస్‌పై ఆయన క్రిమినల్‌కేసు దాఖలుచేసారు. ఈ ఆరోపణలన్నీ అవాస్తవమని దివాకర్‌కొట్టిపారేసారు. కోర్టులో ఉండగానే దోనీ న్యాయవాది ప్రెస్‌మీట్‌పెట్టడాన్ని అభ్యంతరం వ్యక్తంచేసారు. తమ ప్రతిష్ట దెబ్బతీసారంటూ తాజాగా దావావేసారు.



బుధవారం న్యూఢిల్లీలో షూటర్ ఇషా సింగ్‌కు అర్జున అవార్డును అందజేస్తున్న కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

ఆట



## భారత్ టాప్ ర్యాంకర్‌గా ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** చెస్ యువ సంచలనం గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. తన కెరీర్‌లోనే తొలిసారి చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను దాటి భారత టాప్ ర్యాంకర్‌గా అవతరించాడు. బుధవారం జరిగిన టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్ నాలుగోరౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరెన్(చైనా)ను ఓడించడంతో ఈ రికార్డుసాధించాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్‌ప్రకారం ప్రజ్ఞానంద 2748.3 పాయింట్లతో11వ స్థానంలో ఉన్నాడు. విశ్వనాథన్ ఆనంద్ 2748 పాయింట్లతో 12వ స్థానంలోకొనసాగుతున్నాడు.

దీనితో భారత్ తరపున టాప్ ప్లేయర్‌గా ఈ యువ గ్రాండ్ మాస్టర్ అగ్రస్థానంలోకి ఎగబాకాడు. అంతే కాదు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత క్లాసికల్‌చెస్ విబాగంలో ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించిన రెండో భారతీయుడిగా నిలిచాడు. భారత నంబర్ వన్ ప్లేయర్‌గా ప్రజ్ఞానంద అవతరించడంపై ఆదానిగ్రూప్‌ఛైర్మన్ గౌతమ్ ఆదాని ప్రశంసలు కురిపించారు. అద్భుతమైన క్షణాలు,ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించి ఈ ఘనత అందుకున్నావు. నిన్నుచూసి ఈ దేశం గర్వపడుతోందని అభినందించారు. ప్రజ్ఞానందకు ఆర్థికంగా అండగా ఉంటామని ఇటీవల ఆదాని గ్రూప్ ప్రకటించింది. గత ఏడాదిజరిగిన చెస్ ప్రపంచకప్‌లో ప్రజ్ఞానంద కొద్దిలో టైటిల్ కోల్పోయాడు. అయినా ఫైనల్‌లో దిగ్గజ ఆటగాడు కార్ల్‌సన్‌కు గట్టిపోటీనిచ్చి అందరినీ ఆకట్టుకున్నాడు.

## ప్రేమించి పెళ్లాడిన శివమ్‌దూబే!



**ముంబయి:** టీమిండియా స్టార్‌ఆల్‌రౌండర్ శివమ్‌దూబె టాక్ ఆఫ్‌ది ఇండియా క్రికెట్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్‌లో మూడు టి20ల సిరీస్‌లో తొలి రెండుమ్యాచ్‌ల్లో అర్ధశతకాలతో సత్తాచూపించాడు. బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శనచేసి భారత విజయాల్లో కీలకపాత్రపోషించాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ప్లేస్ భర్తీచేస్తున్నాడు. కాలుకదపకుండా స్పిన్నర్లను చీల్చి చెండాడతాడు. సిక్స్‌లు బాదేస్తాడు. అందుకేటీమిండియా మేనేజ్‌మెంట్ ఆతడిని ఎంపికచేసింది. ఇక ఆతని వ్యక్తిగత జీవితం ఇపుడు చర్చకు వస్తోంది. ఆతని ప్రేమ కథ ఇపుడు ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తన ప్రియురాలు అంజుమ్‌ఖాన్‌తో సుదీర్ఘకాలం ప్రేమాయణం నడిపిన శివమ్‌దూబే 2021లో పెళ్లిచేసుకున్నాడు. ఇరుకుటుంబాలు అభ్యంతరాలు తెలిపినా వారిని ఒప్పించి పెళ్లిచేసుకున్నాడు. యుపికి చెందిన అంజుమ్‌ఖాన్ ఆలిఘర్ ముస్లిం వర్సిటీలో డిగ్రీపూరినతచేసింది. మోడల్ అయిన ఆమె అనేక హిందీ సీరియల్స్‌తోపాటు పలు ముస్లిం ఆల్బుమ్స్‌లో నటించింది. ఇక దూబే అంజుమ్‌ఖాన్‌లకు 2022లో ఒక బాబు పుట్టాడు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ జంట ఎప్పటికప్పుడు తమ ఫోటోలు షేర్‌చేసానతరు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడుతున్న శివమ్‌దూబె ధోనీ సారథ్యంలో రాటుదేలిపోయాడు.

## స్టీవ్‌స్మిత్‌కు షాకిచ్చిన యువ ప్లేయర్!





**అడిలైడ్:** ఆస్ట్రేలియాలో ఇపుడు టెస్టు సందడి కొనసాగుతోంది. పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌ను 3–0తో క్లీన్‌స్వీప్‌చేసిన ఆసీస్ ఇపుడు వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడుతోంది. మొదటి టెస్టులో తొలిరోజు ఆటముగిసేసరికి ఆసీస్ 59 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది.క్రీజులో ఖవాజా30 పరుగులతోను కామెరూన్‌గ్రీన్ ఆరుపరుగులతో ఉన్నారు.సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే తొలి వికెట్ నష్టపోయింది. ఓపెనర్‌గా వచ్చిన స్టీవ్‌స్మిత్ 12 పరుగులకే ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌తో అరంగేట్రంచేసిన షామర్ తన తొలిబంతికే స్మిత్‌ను ఔట్‌చేసి షాక్ ఇచ్చాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన లబుషేన్ 10ని కూడా షామర్ పెవిలియన్‌కు పంపించాడు. స్మిత్ తన టెస్టు కెరీర్‌లో తొలిస్థానంనుంచి తొమ్మిది స్థానాలవరకూ బ్యాటింగ్‌కు రావడం గమనార్హం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన వెస్టిండీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది. ఆదిలోనే ఓపెనర్లు చంద్రపాల్ ఆరు, బ్రాత్‌వైట్ 13ను కమ్మిన్స్ ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన అథనాజ్ 13కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవకపోవడంతో విండీస్ 52 పరుగులకే వికెట్లుకోల్పోయింది. ఈదశలో బ్యాటింగ్‌కు వచ్చిన హోడ్జ్ 12తో కలిసి మెకంజీ 50 పరుగులతో ఇన్నింగ్స్ చక్కదిద్దాలనిచూసాడు. నాలుగో వికెట్‌కు 46 పరుగులుజోడించారు. ఈక్రమంలోనే మకంజీ అర్ధసెంచరీ చేసాడు. హేజిల్‌వుడ్ చెలరేగడంతో వెస్టిండీస్ బ్యాటర్లు వరుసగా క్యూకట్టారు. 133 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయింది. చివరి వికెట్‌కు 17 పరుగులుచేసిన రోచ్‌తో కలిసి షామర్‌జోసెఫ్ 36 పరుగులుచేసి 55 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో ఇదే మంచి భాగస్వామ్యం. ఆసీస్ బౌలర్లలో కమిన్స్, హేజిల్‌వుడ్ చెరోనాలుగు వికెట్లు స్టార్క్, నాథన్ లయన్ తలో వికెట్‌తీసారు.

## కివీస్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్‌కు అవమానం



ఆక్లాండ్: న్యూజిలాండ్ పాకిస్థాన్ మధ్య డునెడిన్‌వేదికగా జరిగిన మూడో టి20 మ్యాచ్‌లో పాక్ బ్యాటర్‌ఫకర్‌ఝమాన్ ఔట్ కాగానే ఆజంఖాన్‌క్రీజులోకి వచ్చాడు. ఈక్రమంలో స్టేడియంలో పాటలను డీజే ప్లేచేయడాన్ని తీవ్రంగా అవమానించినట్లు ఫీలయ్యాడు. డబ్లుడబ్ల్యుఈ రెజ్లర్లు వచ్చేటపుడు ప్లేచేసే ది బిగ్‌షో థీమ్‌సాంగ్‌ను ప్లేచేసాడు. దీనితో పాక్ ఫ్యాన్స్ డీజెతోపాటు కివీస్ జట్టు తీరుపైనా తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. ఒక క్రికెటర్‌ను ఇలా అవమానించడం తగదని ధ్వజమెత్తారు.న్యూజిలాండ్ పాకిస్థాన్‌మధ్య డునెడిన్ వేదికగా జరిగిన మూడో టి20 మ్యాచ్‌లోభాగంగా ఫకర్‌జమాన్ ఔట్ కాగానే ఆజంఖాన్‌క్రీజులోకి వచ్చాడు. ఈ క్రమంలో స్టేడియంలో పాటలను ప్లేచేస్తున్న డీజే దిబిగ్‌షో థీమ్‌సాంగ్‌ప్లేచేసాడు. దీనిపై పాకిస్థాన్ ఫ్యాన్స్ ఎక్స్ వేదికగా మండిపడుతున్నారు.





Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL (VARUN MOTORS PH: 09885294466).

Scan to book

Consumer offers applicable for 2023 model while stocks last. For more details regarding offers please contact your nearest NEXA dealership. T&C apply. Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.